8-12Pg1exHMNWJQE.qxd:8-12Pg1exHMNWJQE.qxd 01/01/01 9:23 AM Page 1





ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

8-12-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 310 పేజీలు: 12 వెల: 8.00


డిసెంబరు 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం

బంగ్లాలో మరో ఇస్కాన్ మందిరంపై దాడులు 9లో

## ప్రైవేటుకు ధీటుగా

# ప్రభుత్వ స్కూళ్లు

### విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలి

### కొంతమంది డ్రగ్స్‌ను కూరగాయల్లా సాగు చేస్తున్నారు

### రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు: సిఎం చంద్రబాబు

**బాపట్ల,నవంబరు7,ప్రభాతవార్త:** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని సిఎం నారా చంద్రబాబు అన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని అన్నారు.బాపట్ల మున్సిపల్ స్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి ఒకేరోజు రాష్ట్రంలోని 45వేల పాఠశాలల్లో ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ సమావేశాల్లో దాదాపు 1కోటి 20 లక్షల మంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెను మార్పులకు నాంది పలకడం శుభపరిణామం, అందరం కలిసి పనిచేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించవచ్చు.ఇకపై ప్రతి ఏడాది డిసెంబరు 7వ తేదిన ఈ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తామన్నారు. మనిషి పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు కొత్తవిషయాలు తెలుసుకుంటూనే ఉండాలి. చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదు.నేను ఇప్పటికీ చిన్న ప్పుడు విద్యనేర్పించిన గురువులను గుర్తుచేసుకుంటూ ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యా యులపైనే ఉంది.ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020లక్ష్యంతో హైదరాబాదును అభివృద్ధి చేసి చూపించాను. ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నానన్నారు.

**విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి:**

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవలి,బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు,టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రంలో రాబోయేరోజుల్లో అన్ని పాఠశా >>2



శనివారం బాపట్లలో జరిగిన తల్లిదండ్రులు, పిల్లలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సిఎం చంద్రబాబు, విద్యాశాఖమంత్రి లోకేష్

## మెగా డిఎస్సీతో ఆరునెలల్లో

# టీచర్ పోస్టుల భర్తీ

### రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం

### విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు: మంత్రి లోకేష్

**బాపట్ల, నవంబరు 7, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించామన్నారు.ఆరునెలల్లో ఉపాధ్యా పోస్టుల భర్తీ ప్రకియ పూర్తిచేస్తామన్నారు.ఈ క్రమంలో మెగా డిఎస్సీని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని రాష్ట్ర విద్య, ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందని మంత్రి లోకేష్ అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో బాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర విద్య,ఐటి ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చూసిన తరువాత తనకు తన స్కూల్‌డేస్ గుర్తుకు వచ్చాయన్నారు. చిన్నప్పుడే తన స్కూల్‌లో పేరెంట్స్ టీచర్స్ జరిగితే తన అమ్మ వచ్చేవారిని అన్నారు. అప్పటికే తన తండ్రి రాష్ట్రానికే టీచర్ కాబట్టి తన స్కూల్‌కి రావడానికి ఆయనకి టైం ఉండేది కాదన్నారు. పిల్లలో తనకి దేవుడు కనిపిస్తాడన్నారు. జాతిపిత మహాత్మగాంధీజి చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాద్యమవుతుందన్నారు.

**మెగా పిటిఎం ద్వారా బలమైన బంధం:**

మెగా పిటిఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు టీచర్లు,విద్యార్థులు,తల్లిదండ్రులు మద్య బంధం బలపడుతుందని ఒక వ్యవస్థ బాగుపడాలంటే అందులో అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సిఎం చేప్పారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు సూచనలతో బడి భవిష్యత్తు కొసం చదివే పిల్లలు వారి తల్లిదండ్రులు చదువు చెప్పే ఉపాధ్యాయులు గైడ్ చేసే హెడ్మాస్టార్లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, దాతలు, పూర్వవిద్యర్థులు స్వచంద సంస్థలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకే రోజున పండుగ వాతావ >>2

## విద్యార్థుల భవితకు

# సమష్టి బాధ్యత

### కడపలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**కడప కార్పొరేషన్ డిసెంబరు 7 ప్రభాతవార్త:** రాయలేలిన సీమ రతనాల సీమ రాయలసీమ చదువుల తల్లి సరస్వతీ దేవికి నిలయమని, అందుకే రాయలసీమ ప్రాంతంలో గ్రంధాలయాలు ఎక్కువగా ఉన్నాయని, కవులు కళాకారులకు ఈ సీమలో ఉన్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. కవయిత్రి మొల్ల, సహజ కవి వేమన, పద కవితా పితామహులు అన్నమాచార్యులు, కాలజ్ఞానం రచించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వంటి వారు ఎందరో మహానుభావులు వెలిశారన్నారు. వీరందరితో పాటుగా ఉపాధ్యాయులునూ, తల్లిదండ్రులునూ, దేశానికి రక్షణగా ఉన్న సైనికులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించి దేశ ఖ్యాతిని పెంపొందించే విధంగా ప్రతి విద్యార్థి, విద్యార్థిని తయారు కావాలని ఆకాంక్షించారు. కడప జిల్లాలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా కడప నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్)లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి శనివారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి కడప విమానాశ్రయానికి ఉదయం 11.00 గం.లకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. కడప ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆర్.మాధవి రెడ్డి, కమలాపురం, ప్రొద్దుటూరు ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, నంద్యాల వరదరాజుల రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర పీఆర్ ఆర్డీ కమీషనర్ కృష్ణ తేజ, జిల్లా ఇంచార్జి ఎస్పీ వి.విద్యా సాగర్ నాయుడు, జెసి అదితిసింగ్‌లు మంత్రి పవన్ కల్యాణ్‌కు స్వాగతం పలుకారు. రోడ్డు మార్గాన మున్సిపల్ మెయిన్ స్కూల్‌కు చేరుకున్నారు. క్లాస్ రూమ్‌లో పిల్లలతో ముచ్చటించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ సభలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ... రాయల సీమ అంటేనే చదువుల నేల అని.. ఇలాంటి ప్రాంతానికి రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. రాయలసీమకు నేను వచ్చా రాయలసీమ జిల్లాలు అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతాలని...ఈ జిల్లాలో పుస్తక నిధి అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజల్లో విజ్ఞాన సంపద కూడా అధికంగానే వుంటుందనే భావనను వ్యక్తం చేశారు. ఎందరో విద్యావేత్తలు, కవులు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు కడప అని కొనియాడారు. రాయలసీమ అంటే అభివృద్ధికి వెనకబాటు కాదని.. అవకాశాలను అందించే వనరుల నిధి అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.. విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలాఅవసరం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మోలిక వసతులే కాకుండా.. విద్యార్థులకు విలువలతోకూడిన విద్యను, సత్ప్రవర్తననునేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో >>2



శనివారం కడపలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

## అమరావతి నిర్మాణాలకు

# బడా సంస్థల పోటీ

**విజయవాడ డిసెంబరు 7ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రభుత్వం ముందుకు సంసిద్ధమవుతుంది,. ఈనెల 15 నుంచి పనులు ప్రారంభమయ్యేలాప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. సిఆర్డీఏ (క్రడా) సమావేశంలోను కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వహయాంలో నిలిచిపోయిన పనులకు సంబంధించిన ఒప్పందాలను రద్దు చేసికొత్తగా టెండర్లు పిలిపి పనులు ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేసింది. అమరావతి ప్రాంతంలో మధ్యతరగతి ఎగువ మధ్యతరగతి ప్రజల నివాసానికి అనుగుణంగా చేపట్టిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టును నాగార్జున కనస్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. సీనియర్ ఐఎస్ అధికారుల బంగ్లాలను పూర్తి చేసే బాధ్యతను కెఎంవి సంస్థకు, ఇతర అఖిల భారత సర్వీసు అధికారుల అపార్ట్‌మెంట్లు, గెజిటెడ్ అధికారుల నివాసాలను పూర్తి చేసే >>2






## తమిళనాడు, ఎపిలో

# భారీ వర్షాలు!

### వాతావరణశాఖ హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంపై మరోసారి తీవ్రస్థాయిలో వర్షాలు ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈనెల 11, 12 తేదీల్లో తమిళనాడులో, 12న దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అల్పపీడనం వాయుగుండంగా మరే అవకాశం ఉందని, అల్పపీడనం ఏర్పడిన తరువాత దానిపై స్పష్టత వస్తుందని, ఒకవేళ అలప్పీడనం వాయుగుండంగా మారితే ఏపీలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న వాయుగుండాల కారణంగా గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ఎపిలోని లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత నెలలోనూ భారీవర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి.భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలతోపాటు.. రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయంలో కురిసిన వర్షాలతో రైతులకు భారీగా నష్టం వాటిల్లుతుంది. తాజాగా మరోసారి బంగాళా ఖాతంలో వాయుగుండం ఏర్పడే అవకాశం ఉండటం, ఎపిలో భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో ప్రజలు హడలిపోతున్నారు. ఎపి, తమిళనాడు రాష్ట్రాల్లో గత వారంరోజుల క్రితం >>2

## టిటిడి 'కల్తీ' నెయ్యి కేసులో

# సిబిఐ నివేదిక సిద్ధం!

### ఈ వారంలో కీలక వ్యక్తుల విచారణ?

**తిరుమల,డిసెంబరు 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు చర్యలకు సిద్ధమవుతోంది. గత వారంలో సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేశారు. ఈ నివేదికలను సిబిఐ చీఫ్‌కు అందజేసినట్లు సమాచారం. ఇప్పుడు చీఫ్ తీసుకునే నిర్ణయం బట్టి తదుపరి సిట్ ముందుకు అడుగు లేయనుందనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి పాపంలో దోషులెవరనేది తేల్చేపనిలో రెండు వారాల క్రిందట ఢిల్లీనుండి, విశాఖపట్నం నుండి వచ్చిన నలుగురు డిఎస్పీ స్థాయి అధికారులు, తిరుపతిలో జిల్లా అదనపు ఎస్పీతో కలసి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లోని కార్యాలయం కేంద్రంగా సిట్ బృందం నిమగ్నమై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించిన విషయం విదితమే. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతో బాటు శాఖాహార పదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేసి పంపిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి అధికారులు, ల్యాబ్, మార్కెటింగ్, విజిలెన్స్ ఉద్యోగులు పాత్రపై నివేదికలు తయారుచేశారు.

పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరిని విచారణ చేయనున్నారనేది ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ఈ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎవరికి పడనుందనేది త్వరలోనే తేలిపోనుంది. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు డైరీ నిపుణులతో గత మూడునెలల క్రిందటే టిటిడి అధికారులు ఓ కమిటీ ఏర్పాటుచేసిన టిటిడి, ఎన్‌డిఆర్ఎ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ సురేంద్రనాథ్, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఆచార్య స్వర్ణలత, బెంగుళూరుకు చెందిన >>2

## ఛాన్స్ వస్తే చేసి చూపిస్తా..

### ఇండియా కూటమికి నేతృత్వంపై మమత 9లో

8-12pg2exHMNWJQE.qxd:8-12pg2exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1





శనివారం బాపట్లలో విద్యార్థులు, తల్లిదండ్రులతో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల సహపంక్తి భోజనం

# టీచర్ పోస్టుల భర్తీ

>> రణంలో నిర్వహించుకుంటున్నామన్నారు.

**కూటమి ప్రభుత్వానికి రంగుల పిచ్చిలేదు:**

చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వానికి రంగులు, ఫోటోల పిచ్చిలేదన్నారు.తను మంత్రి అయిన వెంటనే ఫోటోలు,రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేశానన్నారు.స్కూల్స్ లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదు అని నిర్ణయం తీసుకున్నారు.రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసుకొని వెళ్లకూడదు అని స్ట్రిక్ట్‌గా చెప్పానన్నారు.విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను సంస్కృతిని గుర్తుచేసేలావిద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వపథకాలకు పెట్టి వాటిన సమర్ధవంతంగా ముందుకు తీసుకెళుతుందన్నారు.1నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ.944కోట్లతో ఉచితంగా సర్వేపల్లి రాధకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశామన్నారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం క్రింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.

**బోధనేతర పనిభారాన్ని తొలగించాం:**

ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెపాలని,మరుగుదొడ్లు,భోజనం ఫోటోలు తీయడం వారి బాధ్యత కాదని దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామన్నారు.రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలన్నారు.ఇతర పనులు పనికి మాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.ఆంధ్రమోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నామన్నారు.పిల్లలను పిడుగులను తయారు చేసే బాధ్యత నాది,కేజి టూ పిజీ కరికులం మారుస్తున్నామన్నారు.చదువుతోపాటు నైతిక విలువలు చాలా ముఖ్యమన్నారు.

# ఎపి జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టం రద్దు

## నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో జ్యుడీషియల్ ప్రివ్యూ చట్టంను ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. టెండర్ల విధానంలో పారదర్శకత ఉండాలంటూ వైఎస్ జగన్ ప్రభుత్వం 2019లో ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జ్యుడీషియల్ ప్రివ్యూ పారదర్శకత) చట్టాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తిని జ్యుడీషియల్ ప్రివ్యూ జడ్జిగా నాడు ప్రభుత్వం నియమించింది.

వంద కోట్లు, అంతకంటే ఎక్కువ వ్యయం ఉన్న పనుల టెండర్ ముసాయిదా షెడ్యూల్‌ను ముందుగా జ్యుడీషియల్ ప్రివ్యూ న్యాయమూర్తి పరిశీలించాలని నాడు జగన్ సర్కార్ నిర్ణయించింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జ్యుడీషియల్ ప్రివ్యూతో ఎలాంటి ప్రయోజనం లేదని రాష్ట్ర కేబినెట్ అభిప్రాయపడింది. టెండర్ల జారీలో కేంద్ర మార్గదర్శకాలు, విజిలెన్స్ కమిషన్ నిబంధనలు పాటిస్తున్నందున ఈ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు చేసిన ప్రతిపాదనలకు గవర్నర్ ఆమోదముద్ర వేయడంతో నోటిఫికేషన్ జారీ అయింది.

# ప్రభుత్వ స్కూళ్లు

>> లల్లో విద్యార్థులకు హెల్త్‌కార్డులు, ప్రోగ్రెస్ కార్డులతో పాటు విద్యార్థుల అటెండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి,తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి. మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు,పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలి.అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.తెలియని వ్యక్తులకు సెల్ ఫోన్స్‌లో ద్వారా సందేశాలు పంపడం ఫోన్లలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు.

**డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల నుంచే ప్రారంభం కావాలి:**

గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేస్తున్నారు.పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా ఎదుర్కొవడానికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు.గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

**దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ:**

కుటుంబ వ్యవస్థ మన దేశానికి లభించిన అద్భుతమైన సంపద,జపాన్,అమెరికాలాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకోనే చదువుకోవాలి, పిల్లలు బాగా చదువుకుని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకోవాలి.మాతృదేవోభవ పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని పెద్దలను మనం గౌరవిస్తామన్నారు.విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.విద్యార్థులు ఆటపాటలతో పాటు ఆనందంగా చదువుకోవాలన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు.గతంలో డిఎస్సీ నిర్వహించి 1.50లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.ఏటా డిఎస్సీ నిర్వహిస్తామని వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తి చేస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలు,డిజిటల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.వచ్చే ఏడాది జూనల్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికే అన్ని పనులు పూర్తిచేస్తామన్నారు.

**విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి:**

బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు.క్లాస్ రూమ్‌లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారు.

# బడా సంస్థల పోటీ

>> టెండర్‌ను ఎన్‌సిసి దక్కించుకుంది. నాన్‌గెజిటెడ్ అధికారుల ఆవాసాలను పూర్తి చేసే పనుల టెండర్ ఎల్‌అండ్‌టీకి వచ్చింది. మరోవైపు జడ్జిలు, మంత్రులు బంగ్లాల నిర్మాణాల ప్రాజెక్టు టెండర్ బిఎస్‌ఆర్ ఇన్ ఫ్రాకు వచ్చింది. ఈ భవనాల నిర్మాణానికి అయ్యే వ్యయం రూ.1872 కోట్లుగా సిఆర్డీఏ తేల్చింది. దశలవారీగా భవన నిర్మాణాల పనుల్ని ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారు. డిసెంబర్ 15 నుంచి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల, అఖిల భారత సర్వీసు అధికారులు, ఎన్జీవో హౌసింగ్, మంత్రులు జడ్జిల నివాస బంగ్లాల నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయి. శాసనసభ్యులు, ఐఎఎస్‌ల కార్వర్టర్లను పూర్తిచేసేందుకు 6 నెలలు గడువు విధించారు. గెజిటెడ్ అధికారులు, న్యాయమూర్తులు, మంత్రులు బంగ్లాల నిర్మాణాలను 9 నెలల్లో పూర్తి చేయనున్నారు. వచ్చే ఏడాది జూన్- జూలై మధ్యలో కొన్ని భవనాలను పూర్తి చేసి,ఆయా కేటగిరిల వారిగా అప్పగించాలన్నది ప్రభుత్వ నిర్ణయం.

# తమిళనాడు, ఎపిలో భారీ వర్షాలు!

>> వరకు ఫెంగాల్ తుపాను కారణంగా భారీ వర్షాలు కురిశాయి. తుపాను కారణంగా దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాల నుంచి తేరుకోక ముందే మళ్లీ బంగాళాఖాతంలో వాయుగండం కారణంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు హడలిపోతున్నారు.వాతావరణ శాఖ పేర్కొన్న వివరాల ప్రకారం.. హిందూ మహాసముద్రం, దానికి ఆనుకుని ఉన్న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. దీని ప్రభావంతో శనివారం నాటికి దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 12 నాటికి శ్రీలంక, తమిళనాడు తీరాలకు చేరువవుతుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



శనివారం కడపలో నిర్వహించిన విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో బాలికలతో కలిసి భోజనం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# భవితకు సమష్టి బాధ్యత

>> రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతోందని.ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ పాఠశాలల ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రధానంగా ఉపాధ్యాయుల మీదే ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రంగా ఉంచి అక్కడ విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాల్లో ఆయా పాఠశాలను ఆధునిక దేవాలయాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉందన్నారు. కడప మున్సిపల్ కార్పొరేషన్ స్కూలు కిచెన్‌కు సంబంధించి అభివృద్ధి పనుల కోసం నిధులను తన సొంత ట్రస్ట్ నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. మున్సిపల్ హైస్కూలులో ఎలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు జరిగినా అందుకు బహుమతులు, జ్ఞాపికలు తదితర ఖర్చును కూడా తానే స్వయంగా భరిస్తానన్నారు. దూరంగా ఉండే పాఠశాలలకు ప్రత్యేకంగా విద్యార్థుల కోసం బస్సు సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కొంతమంది ప్రభుత్వ కార్యాలయాలను తమ సొంత ఆఫీసులుగా వాడుతున్నారని సమాచారం అందిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు, భవనాలు, ఆస్తులను ప్రయివేటు అవసరాల కోసం దుర్వినియోగం చేస్తే సహించేది లేదని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆడ బిడ్డలకు అన్యాయం జరుగుతున్నా, అమాయకులను మోసం చేస్తున్నా..నిర్భయంగా జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తామన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని ఉపముఖ్యమంత్రి తిన్నారు.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిఈఓ మీనాక్షి, ఎంఇఒ నారాయణ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శైలజ, ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మార్చి 1వ తేది నుంచి ఇంటర్ పరీక్షలు !

**విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షను మార్చిలో నిర్వహించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.ఇందుకు అవసరమైన కార్యచరణను రూపొందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ తేదీల్లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని తమ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు.మార్చి 10 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఇక మానవ విలువలు, నైతికత పరీక్ష ఫిబ్రవరి 1, 3వ తేదీల్లో నిర్వహించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే ఇంటర్ ఎగ్జామ్ షెడ్యూల్ విడుదల కానుంది.

# సిబిఐ నివేదిక సిద్ధం!

>> డాక్టర్ మహదేవన్ అభిప్రాయాలు తీసుకున్నారు. నెయ్యిరుచిని పొందడానికి వెన్నను 120డిగ్రీల సెంటిగ్రేడ్‌లో 2-5నిమిషాలు వేడిచేస్తే నాణ్యత తెలిసిపోతుందని చెబుతున్నా అందుకు తగ్గట్లు టిటిడిలో ఎందుకు చర్యలు తీసుకోలేదనేది సిట్ ఆరా తీశారు. అన్ని ఆధారాలు , వివరాలు సేకరించిన సిట్ సిబిఐ చీఫ్‌కు సమర్పించారు. మరి రానున్న రోజుల్లో ఇంకా ఎవరివైపు ఈ దర్యాప్తు సాగనుందనేది ఉత్కంఠగా మారింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 750594
2nd Prize Rs.7000/- 66443
3rd Prize Rs.3500/-
19266 33054 46108 56347 61168
61270 62330 69299 85017 99666
4th Prize Rs.200/-
0014 0621 0664 0962 2201
3154 7059 7503 8031 9774
5th Prize Rs.100/-
0631 0799 1838 2529 3546
3716 5315 6434 7299 8830
6th Prize Rs.50/-
0136 2153 3505 5742 7125 8414
0362 2214 3714 5839 7202 8470
0547 2271 3722 5848 7206 8648
0578 2303 3771 5885 7430 8658
0676 2379 3822 5926 7690 8794
0722 2397 3843 6215 7821 8804
0950 2406 4077 6295 7837 9043
1208 2488 4187 6341 7925 9151
1211 2569 4332 6418 7960 9370
1243 2753 4465 6654 7994 9374
1376 2789 4804 6715 8024 9411
1688 2851 4864 6731 8097 9543
1699 2885 5096 6751 8141 9773
1709 3005 5305 6837 8207 9862
1779 3090 5502 6928 8254 9933
1785 3305 5712 6954 8327
1911 3452 5713 7103 8350

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 014596
2nd Prize Rs.7000/- 35323
3rd Prize Rs.3500/-
06838 32691 34478 55205 55280
73051 76211 77810 85949 95340
4th Prize Rs.200/-
0377 1068 5214 5640 5930
6923 7136 7488 7618 8252
5th Prize Rs.100/-
2199 2343 2515 3285 4421
6644 7293 8779 9236 9858
6th Prize Rs.50/-
0047 1709 3086 4484 6307 8438
0083 1745 3136 4521 6514 8589
0118 1780 3148 4528 6664 8598
0253 1803 3173 4735 6665 8722
0490 1837 3197 4786 6728 8915
0540 1873 3518 4794 6800 9029
0593 1931 3580 4803 6984 9086
0646 1935 3647 5433 7097 9091
0768 1950 3873 5434 7124 9312
0836 1962 3919 5448 7311 9343
1067 1996 3925 5455 7638 9660
1276 2238 3987 5547 7651 9801
1413 2276 3988 5631 7704 9875
1474 2315 4175 5707 7830 9889
1571 2656 4343 5957 7919 9948
1666 2833 4405 6066 8173
1675 2913 4479 6071 8222

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 196596
2nd Prize Rs.7000/- 01848
3rd Prize Rs.3500/-
00481 09477 18195 19464 28956
38243 41191 55396 77113 85039
4th Prize Rs.200/-
0159 0691 3561 3592 4555
5068 6620 6973 9231 9762
5th Prize Rs.100/-
1521 1905 2381 2985 3770
6862 7059 7079 7710 9427
6th Prize Rs.50/-
0050 1968 3802 5508 6996 8313
0093 1980 3847 5539 7032 8728
0250 2014 3874 5580 7104 8950
0271 2016 4100 5597 7110 9091
0325 2391 4329 5791 7153 9118
0438 2497 4340 5811 7283 9128
0454 2721 4365 5847 7315 9142
0717 2739 4392 5872 7439 9278
0753 2879 4423 6043 7490 9287
0793 3258 4484 6058 7652 9329
0842 3492 4970 6363 7657 9407
1009 3509 5012 6387 7777 9463
1336 3600 5051 6458 7791 9574
1367 3609 5092 6759 7800 9668
1408 3663 5192 6853 7893 9689
1547 3718 5289 6934 7978
1631 3721 5367 6995 8116

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 757338
2nd Prize Rs.7000/- 10303
3rd Prize Rs.3500/-
03062 18224 25151 36618 42553
48882 60954 84854 91119 95542
4th Prize Rs.200/-
1619 3415 4288 4985 5236
6160 6564 7077 7489 8561
5th Prize Rs.100/-
0019 0727 1905 2560 5070
5649 5721 6398 8493 8707
6th Prize Rs.50/-
0191 2312 4213 5634 6664 8294
0294 2343 4227 5676 6710 8372
0346 2763 4285 5752 6716 8439
0513 2893 4477 5785 6845 8712
0554 2899 4495 5824 6928 8754
0807 2923 4509 5943 6954 8779
0829 3128 4781 6082 6990 8935
0932 3521 4896 6100 7167 8995
0996 3541 5004 6114 7168 9111
1129 3827 5056 6123 7262 9192
1144 3925 5071 6129 7327 9304
1382 3946 5084 6152 7337 9552
1385 3949 5107 6202 7575 9730
1475 3982 5161 6466 7645 9763
1779 3999 5378 6495 7769 9998
1802 4072 5505 6501 8059
2270 4207 5516 6553 8236

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 575024
2nd Prize Rs.7000/- 71728
3rd Prize Rs.3500/-
06579 10266 25923 29587 51189
54262 60912 61624 83680 92570
4th Prize Rs.200/-
2506 3475 3603 4009 5878
6138 6766 7669 8375 8878
5th Prize Rs.100/-
1320 2171 3208 3747 4104
4712 4831 6170 7528 8065
6th Prize Rs.50/-
0243 1691 2860 4485 5912 7964
0245 1736 2877 4590 5955 7989
0389 1745 2888 4679 6006 8025
0412 1910 2915 4816 6074 8051
0421 1927 3134 4986 6202 8199
0457 1976 3158 4996 6271 8217
0692 2017 3454 5036 6353 8534
0784 2091 3482 5070 6986 8724
0827 2112 3860 5205 7221 8766
0921 2123 3903 5304 7260 8791
0948 2141 3965 5451 7299 8857
0972 2146 3985 5466 7499 8937
1011 2308 4150 5611 7502 9112
1329 2493 4183 5670 7525 9458
1441 2619 4203 5743 7653 9653
1585 2840 4347 5758 7887
1651 2855 4367 5896 7949

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 543424
2nd Prize Rs.7000/- 56189
3rd Prize Rs.3500/-
06009 20768 28246 36604 40557
50938 51307 51871 71358 94306
4th Prize Rs.200/-
0261 1756 3653 6048 6338
6464 7255 7726 8043 8772
5th Prize Rs.100/-
0690 0796 3150 3414 3896
4032 4105 7797 8967 9005
6th Prize Rs.50/-
0066 2522 4083 5567 7292 8919
0367 2567 4193 5789 7460 8977
0462 2595 4270 5827 7479 8994
0612 2621 4292 5972 7594 9090
0735 2760 4650 6027 7755 9098
0760 2835 4654 6109 7855 9322
0915 2935 4661 6270 8011 9390
1211 3023 4818 6610 8141 9406
1215 3098 4832 6612 8365 9447
1244 3113 4851 6622 8375 9581
1319 3229 4874 6645 8405 9595
1479 3312 4902 6658 8468 9689
1582 3389 5108 6785 8571 9759
1731 3547 5190 6885 8594 9885
1915 3853 5279 7036 8624 9895
2200 3869 5367 7056 8797
2371 4037 5389 7120 8874

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 637320
2nd Prize Rs.7000/- 91339
3rd Prize Rs.3500/-
19809 30214 31876 40112 52733
66363 71786 82156 90729 92820
4th Prize Rs.200/-
0400 0503 0820 1426 2370
6627 7486 7641 8535 9681
5th Prize Rs.100/-
0614 1679 1999 3160 3454
4267 4685 5206 7144 8719
6th Prize Rs.50/-
0003 1050 3034 5026 6647 7994
0039 1170 3066 5032 6735 8403
0059 1228 3406 5054 6808 8902
0182 1368 3512 5120 6853 8948
0203 1456 3535 5234 6881 8971
0213 1707 3873 5278 6900 8996
0234 1846 3884 5470 6957 9046
0370 2199 3898 5498 7159 9305
0422 2242 4102 5537 7237 9336
0529 2460 4219 5558 7238 9348
0577 2596 4325 5712 7248 9470
0662 2605 4336 5764 7519 9491
0679 2715 4368 5935 7616 9628
0687 2719 4502 6133 7691 9824
0739 2789 4606 6260 7746 9859
0799 2804 4692 6261 7841
0900 2929 4883 6588 7865

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 483314
2nd Prize Rs.7000/- 76169
3rd Prize Rs.3500/-
04509 19325 24516 28212 43326
53174 53936 66340 77511 79751
4th Prize Rs.200/-
0922 2406 4630 5522 5608
6399 6429 8140 8160 9473
5th Prize Rs.100/-
0272 0532 5367 6393 7717
8248 8684 9037 9360 9787
6th Prize Rs.50/-
0068 1621 3948 5429 6971 8545
0097 1768 3949 5527 7003 8639
0324 1880 3957 5589 7019 8744
0365 1954 4135 5636 7185 8848
0458 2003 4144 5829 7345 8902
0740 2182 4357 5831 7508 9040
0897 2264 4529 6042 7523 9145
0941 2289 4607 6082 7561 9193
0978 2295 4651 6108 7662 9322
1033 2335 4866 6200 7730 9357
1185 2419 4973 6347 7955 9435
1264 2786 5137 6420 7995 9555
1443 2789 5229 6464 8133 9708
1445 2955 5258 6474 8201 9826
1490 3004 5262 6824 8314 9969
1526 3525 5321 6830 8317
1603 3598 5350 6901 8450

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 924422
2nd Prize Rs.7000/- 84740
3rd Prize Rs.3500/-
07417 12182 41332 50462 52821
64011 71488 77903 81034 84725
4th Prize Rs.200/-
0941 1443 1856 2442 5004
5823 6429 7771 8842 9548
5th Prize Rs.100/-
1383 2371 2451 5095 5199
7030 7047 7849 8626 9700
6th Prize Rs.50/-
0124 1787 3612 4706 5910 7774
0147 2032 3620 5119 5964 7899
0242 2147 3632 5164 6179 7967
0454 2159 3639 5167 6509 8123
0568 2326 3756 5339 6515 8453
0678 2376 3772 5356 6567 8931
0787 2450 3946 5389 6892 8969
0893 2510 4041 5526 6897 9268
1027 2629 4209 5542 6916 9284
1049 2703 4396 5572 7031 9498
1061 2749 4454 5582 7091 9559
1322 2758 4460 5603 7111 9652
1338 2903 4462 5634 7166 9657
1345 3220 4544 5652 7368 9849
1356 3229 4560 5784 7378 9947
1403 3252 4660 5791 7397
1600 3361 4671 5804 7420

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 235169
2nd Prize Rs.7000/- 47317
3rd Prize Rs.3500/-
01816 32912 63242 66006 67748
68132 80893 95113 96933 97435
4th Prize Rs.200/-
1767 2177 3440 3801 4534
4738 5199 5360 5506 5593
5th Prize Rs.100/-
1212 3667 3790 4940 6009
6016 6083 6612 9075 9359
6th Prize Rs.50/-
0044 2025 3952 5227 6910 8907
0065 2066 4010 5291 7175 8929
0151 2295 4027 5374 7274 8956
0189 2345 4376 5400 7323 9171
0260 2392 4377 5408 7338 9243
0294 2622 4418 5422 7501 9298
0418 2636 4523 5459 7543 9347
0456 2691 4688 5766 7647 9371
0655 2764 4689 5801 7665 9401
0947 2834 4758 5871 7876 9427
1055 2948 4771 5880 7973 9798
1257 3143 4778 6353 8089 9799
1321 3420 4817 6497 8102 9809
1441 3517 4909 6541 8516 9986
1612 3644 5041 6645 8597 9998
1834 3660 5128 6680 8624
1933 3877 5146 6816 8774

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 396208
2nd Prize Rs.7000/- 96837
3rd Prize Rs.3500/-
17532 28447 39748 41540 52277
52954 63276 63788 74396 85383
4th Prize Rs.200/-
0651 1914 1935 4130 4774
5200 5364 5719 8072 8449
5th Prize Rs.100/-
0031 1419 2330 2968 3055
7047 7676 7854 8971 9489
6th Prize Rs.50/-
0051 1672 4040 5441 7312 8813
0478 1891 4092 5690 7342 8948
0701 1943 4268 5791 7568 8951
0794 1976 4288 5796 7704 8994
0857 1977 4421 5842 7726 9042
0862 2057 4426 5927 7792 9119
0863 2085 4577 5973 7800 9197
0916 2090 4608 5987 7851 9274
0991 2413 4623 6001 7869 9475
1047 2480 4645 6004 7890 9655
1098 2918 4647 6267 8064 9730
1101 2925 4650 6439 8103 9785
1182 3223 5262 6615 8129 9904
1211 3473 5297 6765 8266 9990
1353 3516 5312 6915 8321 9995
1548 3856 5315 6931 8465
1645 3868 5341 7203 8740

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 795179
2nd Prize Rs.7000/- 73176
3rd Prize Rs.3500/-
16667 27352 38246 38758 49758
51630 72371 73926 84302 95568
4th Prize Rs.200/-
1532 3684 4731 5760 6885
7170 7762 8331 9002 9523
5th Prize Rs.100/-
0182 1048 1295 1668 5024
5059 6103 6286 6311 8089
6th Prize Rs.50/-
0003 1580 3269 4667 6575 8680
0084 1765 3339 4792 6769 8776
0322 1920 3384 4831 6926 8779
0505 1935 3560 4871 7140 8943
0544 1956 3569 4883 7312 8956
0600 1993 3793 4977 7401 9355
0633 2038 3798 5185 7417 9434
0707 2062 3917 5193 7483 9482
0758 2335 3919 5331 7596 9546
0781 2436 3956 5348 7955 9585
1060 2553 4016 5377 8010 9649
1208 2559 4133 5690 8130 9746
1257 2593 4184 5746 8241 9805
1319 2641 4309 6070 8399 9930
1356 2665 4612 6342 8474 9947
1427 2671 4635 6439 8497
1552 2778 4655 6485 8501

## మూడోవిడత 'నామినేటెడ్'

# కసరత్తు షురూ

## ప్రజలనుంచి ఫీడ్‌బ్యాక్‌తోనే నియామకాలు

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో టిడిపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దలు మరోసారి నామినేటెడ్ పోస్టుల భర్తీపై కసరత్తు మొదలు పెట్టారు. సిఎం చంద్రబాబు ఈ పోస్టుల భర్తీపై ఎన్డీఏ కూటమిలోని జనసేన,భారతీయ జనతాపార్టీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. మరో 15 రోజులో ఈ పోస్టులు భర్తీ చేయాలనే సంకల్పంతో సిఎం చంద్రబాబు ఎన్డీఏ పక్షనాయకులతో సంప్రదింపులు సాగిస్తున్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు ప్రభుత్వం పూర్తిచేసింది. ఈ రెండుసందర్భాల్లోను నామినేటెడ్‌పోస్టుల ఎంపిక సందర్భంలో చంద్రబాబు టిడిపి ప్రజాప్రతినిధులు,కీలకనాయకులతో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు.అదే సమయంలో జనసేన పార్టీ, భారతీయ జనతాపార్టీల నేతలు తమ ప్రజాప్రతినిధులతో సమావేశమై ఎవ్వరికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలనే అంశంపై నిర్ణయానికి వచ్చారు.తరువాత ఎన్డీఏ కూటమి సమావేశంలో నామినేటెడ్ పోస్టులు ఎవ్వరికి ఇవ్వాలనే అంశంపై అంతా ఏకగ్రీవ అభిప్రాయానికి వచ్చారు. తొలి జాబితాలో 21 మంది, సెకండ్ లిస్ట్‌లో 59 మందితో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. అయితే ఆ రెండుసార్లుకూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు.మూడో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాపై సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్..చర్చించినట్టు టిడిపి వర్గాలు చెబుతున్నాయి.

గత రెండు జాబితాల్లో జనసేన, బిజెపిల కంటే..టిడిపి నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి. అయితే టిడిపి నుంచి ఇంకా న్యాయం జరగలేదంటూ..మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు అసంతృప్తిలో ఉన్నారట. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..నామినేటెడ్ పోస్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగ భూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారు.గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..నామినేటెడ్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు. ఎమ్మెల్యేలు, మంత్రులకు ఫస్ట్ సెమిస్టర్ ఎగ్జామ్స్ పెడుతున్నారట. మంత్రులు సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారట. దాని ఆధారంగా ఆరు నెలల పాలనపై ఎమ్మెల్యేలు, మంత్రులకు సీఎం ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వనున్నారు.

**పాలనపై ప్రజలు హ్యాపీగా ఉన్నారా? లేదా?**

పవర్ దక్కింది ఎంజాయ్ చేసేందుకు కాదు..పబ్లిక్ సేవ చేసేందుకు. ప్రతీ విషయంలో అలర్ట్‌గా ఉండాలి. తప్పులు ఉంటే మనల్ని మనం సరి చేసుకోవాలని సూచిస్తున్నారట చంద్రబాబు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఆరు నెలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిందేంటి? ప్రభుత్వ పథకాలు, పాలసీలు ప్రజలకు ఎంతవరకు ఉపయోగకరంగా ఉన్నాయనే దానిపై ఫీడ్‌బ్యాక్ తీసుకోబోతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ నెల 12వ తేదీతో 6 నెలలు పూర్తి చేసుకుంటోంది. మరి ఈ పాలనపై ప్రజలు హ్యాపీగా ఉన్నారా? జనాల్లో ఎలాంటి అభిప్రాయం ఉంది? ప్రభుత్వ పథకాలపై ఎలాంటి చర్చ జరుగుతోంది? ఎమ్మెల్యేలు, మంత్రుల పని తీరు బాగుందా? లేదా? అనే అంశాలపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. ఇందుకోసం నేరుగా లబ్ధిదారులకే కాల్స్ చేసి ఫీడ్ బ్యాక్..ఈ ఆరు నెలల్లో ఎవరు ఏం చేశారు? ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారో.. సెల్ఫ్ అసెస్మెంట్ ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారట. ప్రజా ప్రతినిధులు ఇచ్చే వర్క్ షీటే కాకుండా గ్రౌండ్ రియాల్టీపై ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్నారు. ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా మార్పులు చేర్పులు చేస్తామంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 08-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి ఉ.9.44
శతభిష సా.4.02
వర్జ్యం : రా.10.08-11.40
దు.సా.4.08-4.53
శుభసమయం : ఉ.6.00-7.00
సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** తరచూ చికాకులు కలిగించే పనులను సానుకూల పరచుకోవడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**వృషభం :** క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యత నిస్తారు. నూతన పరిచయాలు మరింత బలపడతాయి.

**మిథునం:** శత్రువర్గంపై విరుచుకు పడతారు. కాలంతో సమానంగా పరుగు పెట్టవలసి వస్తుంది.

**కర్కాటకం:** జీవితాన్ని ఒక కొత్తకోణంలో చూస్తారు. ముక్కు మీద కోపం తంటాలు తెచ్చిపెడుతుంది.

**సింహం:** స్వయం ఉపాధి పథకాలు కామధేనువు వలె ఉపకరిస్తాయి. పిల్లలకు నూతన అవకాశాలుంటాయి.

**కన్య :** అవగాహనా రాహిత్యం వలన కొన్ని సందర్భాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు.

**తుల :** సంతానం కళాసాహిత్యా రంగాలలో రాణించే సూచనలు గోచరిస్తున్నాయి. ఆర్ధిక లాభాలు కలుగుతాయి.

**వృశ్చికం:** కొత్త మిత్రుల ద్వారా సహాయ సహకారాలు అందుకుంటారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** ఆస్తి వ్యవహారాలలో ఏర్పడిన వివాదాలు తొలగి ఊరట చెందుతారు. వాహన యోగం కలుగుతుంది.

**కుంభం:** అప్రయత్న కార్యసిద్ధి. దూర ప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మీనం :** కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. విదేశీ వర్యటనా అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-12Pg3exHMNWJQE.qxd:8-12Pg3exHMNWJQE.qxd 01/01/01 7:58 AM Page 1



## రాష్ట్రంలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం

**విజయవాడ డిసెంబర్ 07 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలను తీసుకుంది. దేశంలో నూతనంగా 85 కేంద్రీయ విద్యాలయాలు, 28 నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.5872 కోట్లతో 8 ఏళ్ల కాలంలో పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తెలంగాణలో కొత్తగా 7 నవోదయ విద్యాలయాలు. ఏపీలో కొత్తగా 8 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణలోని జగిత్యాల, నిజామాబాద్, భద్రాద్రి, మేడ్చల్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏపీలోని చిత్తూరు, అనకాపల్లి, శ్రీసత్యసాయి, గుంటూరు, కృష్ణ, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. దేశంలో ప్రస్తుతం 1256 కేంద్రీయ విద్యాలయాలు ఉండగా ఏపీలో కొత్త మరో ఎనిమిది కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాడు కానున్నాయి.

## విక్రాంత్‌రెడ్డి ముందస్తు బెయిలుపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడు సీపోర్ట్స్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లో కేవీరావుకు చెందిన రూ.36096 కోట్ల వాటాను బలవంతంగా లాక్కున్నారంటూ సీఐడీ నమోదుచేసిన కేసులో ముందస్తు బెయిలు కోసం వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరించింది. సాధారణ విక్రాంత్‌రెడ్డి దాకలు చేసిన వ్యాజ్యంపై అత్యవసర విచారణకు హైకోర్టు నిరాకరించింది. సాధారణ పద్ధతిలో వచ్చినరోజే పిటిషన్‌ను విచారిస్తామని చెప్పింది. వివరాలు సమర్పించాలని సీఐడీని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 13 కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. కేసులో మొదటి నిందితుడైన విక్రాంత్‌రెడ్డి వేసిన ముందస్తు బెయిలు పిటిషన్ కోర్టు విచారణ చేపట్టగాఅత్యవసర విచారణ జరపాలని పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది టి.నిరంజన్ రెడ్డి కోరారు. లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారని, అరెస్ట్ చేసే అవకాశం ఉందన్నారు. అత్యవసర విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు. కనీసం సోమ, మంగళ వారాల్లోనైనా విచారించాలని న్యాయవాది మరోసారి అభ్యర్థించారు. ఆ అభ్యర్థననూ న్యాయమూర్తి తోసిపుచ్చారు.

## రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు ఎపి ప్రభుత్వం స్పెషల్ సిట్ వేయడం సంతోషకరం -ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్త ప్రతినిధి:** రేషన్ బియ్యం అక్రమాలపై విచారణకు ఏపీ ప్రభుత్వం స్పెషల్ సిట్ వేయడం సంతోషకరమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మరి సోలార్ విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన రూ.1750 కోట్ల ముడుపులపై విచారణ ఎక్కడ అని ప్రశ్నించారు. బియ్యం మాఫియాపై పెట్టిన శ్రద్ధ.. అదానీ అక్రమ డీల్‌పై ఎందుకు పెట్టలేక పోతున్నారని నిలదీశారు. అమెరికా దర్యాప్తు సంస్థలు ఇచ్చిన నివేదికలకు విలువ లేదా అని వైఎస్ షర్మిల అడిగారు. గుజరాత్‌లో రూ 1.99 పైసలు దొరికే సోలార్ విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ.2.49 పైసలకు ఎలా కొన్నారని ఉద్యమాలు చేశారు. 25 ఏళ్ల పాటు డీల్ అంటే రాష్ట్ర ప్రజల నెత్తిన లక్ష కోట్ల అదనపు భారం పడిందని చెప్పారు. ఇది ప్రజలను అదానీ కోసం నిలువునా దోచి పెట్టడం అని చెప్పారు. ఈ డీల్ రద్దు చేయాలని ఇప్పటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ద్వారా హైకోర్టులో కేసు కూడా వేయించారు. జగన్ అదానీకి అమ్ముడు పోయారని.. దీనిపై విచారణ చేయించాలని చంద్రబాబుని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. వెంటనే ఏసీబీతో విచారణ చేయించాలని కోరారు. రూ.1750 కోట్ల ముడుపుల వ్యవహారంపై ఫాస్ట్రాక్ విచారణ జరిపించండి. తక్షణం అదానీతో చేసుకున్న సోలార్ పవర్ డీల్‌ను రద్దు చేయండ్డి అని షర్మిల డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా లంచాలు తీసుకున్నారని నివేదిక ఇస్తే , నిజాలు నిగ్గు తేల్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. తీగ లాగితే మాజీ ముఖ్యమంత్రితో పాటు, అదానీని సైతం అరెస్టు చేయాల్సి వస్తోంది కదా అని అన్నారు. నోరు విప్పకుండా, విచారణ చేయకుండా మౌనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉండగా.. శీనిది.తో చేసుకున్న ఒప్పందంలో భారీ అవినీతి ఉందని అనలేదా అని నిలదీశారు. టెండర్లు లేకుండా అదానీకి కట్టబెట్టడం అంటే పెద్ద ఎత్తున లంచాలు తీసుకున్నారని గతంలో ఆరోపణలు చేయలేదా అంటూ ప్రశ్నించారు.



# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## విద్యాప్రమాణాలకే ప్రాధాన్యత

**- పండగ వాతావరణంలో పేరెంట్స్ డే**
**- కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుటకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యాప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మెగా పేరెంట్స్ సమావేశాలను తిరుపతిజిల్లాలో శ్రీకాళహస్తి మండలంలోని తొండమనాడు గ్రామంలో ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి కలెక్టర్ అతిధిగా హాజరై కార్యక్రమాలలో మమేకమయ్యారు.అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాలు నిర్వహణకు విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ప్రణాళిక రూపొందించటం విద్యావ్యవస్థ పట్ల ప్రభుత్వ బడుల పట్ల ఆయనకు గల గుర్తింపుకు నిదర్శనం అని కలెక్టర్ అన్నారు.పిల్లల పురోగతికి బంగారు బాటలు వేయటానికి రూపొందించిన కార్యక్రమం ఇది అని అభివర్ణించారు.శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీక్ ఖాన్ పర్యవేక్షణలో కార్యక్రమాలను విద్యాకమిటి చైర్మెన్ అచ్చుత రావు పర్యవేక్షించారు.శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్‌రెడ్డిలు హాజరయ్యారు. అంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటి సారి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్,ఉపాధ్యాయుల సమావేశాలను నిర్వహించటం చరిత్ర అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ అన్నారు. శనివారం శ్రీకాళహస్తి నియోజక వర్గం లోని ప్రతి గ్రామ పాఠశాలలో సమావేశాలు పండగ వాతావరణంలో నిర్వహించటం అభినందనీయం అన్నారు. విద్యార్థులకు చదువు పట్ల, ఆరోగ్యం, అసక్తుల పట్ల అవగాహన కల్పించుటకు ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.పాఠశాలల్లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు.విద్యార్థుల విద్యా పురోగతిని వారి చర్యలు, వివరాలు తల్లిదండ్రులతో గురువులు విద్యార్థుల యాక్టివిటి ముఖ్యమన్నారు. గతంలో మనం ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలు జరిపే వారని ఆ వాతావరణం ప్రభుత్వ పాఠశాలలో కల్పించి ప్రభుత్వ బడులపట్ల తల్లిదండ్రుల్లో ఆసక్తి కల్పించుటకు యున మంత్రి నారాలోకేష్ ప్రణాళికలు అభినందనీయం అని కలెక్టర్ ప్రశంసించారు.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణతో విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని వారి అభిరుచి మేరకు తీర్చి దిద్దుటకు అవ కాశం ఉం టుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు వారి పిల్లలో ఉన్న ఆసక్తి మేరకు చదివించాలన్నారు. చదువుల్లోనే కాకుండా క్రీడల్లో వారి పురోగతిని బాటలు వేయాలని కోరారు.

తల్లిదండ్రులతో ముఖాముఖిలో కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశాలు నిర్వహించటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారు?వారి ఆసక్తి ఏమిటి? ఆటపాటల పట్ల ఆసక్తిని తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు.

శ్రీకాళహస్తి మండలం తొండమనాడులో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశాల్లో కలెక్టర్ ఓ సామాన్యునిలా ప్రజలతోమమేకమయ్యారు. ఓ మంచి స్నేహితులా వ్యవహారించారు.కలెక్టర్ విద్యార్థులతో కలసి డొక్కాసీమ్మ భోజనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు భోజనం చేసారు.

# అమలుకు నోచుకోని 'రోప్‌వే' ప్రతిపాదనలు

## - తిరుపతి ఎంపి మాటకు స్పందన కరువు!



**తిరుపతి,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న యాత్రికుల సంఖ్య...నగర జనాభాను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు అవసరాల కోసం ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో "రోప్ వే"ఏర్పాటు చేయడానికి గత ఏడాది డిసెంబర్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు కేంద్రప్రభుత్వం కార్యాచరణతో కూడిన సహకారం అందిస్తుందని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి ఆర్భాటంగా వెల్లడించారు. అయితే ఇప్పటివరకు ఈ రోప్‌వే అతీగతీలేదు. కాగితాలపైనే ఆగిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తిరుపతి నగరంలో నాలుగుకిలోమీటర్లు వరకు ఈరోప్‌వే తీసుకురావాలనే ఉద్దేశ్యంతో తిరుపతి ఎంపి గత ఏడాది డిసెంబర్‌నెలలో జాతీయ రహదారుల లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ముఖ్య నిర్వహణాధికారి ప్రకాష్‌గౌర్‌తో చర్చించారు. ఈ ప్రాజెక్ట తీసుకువచ్చేశామని ఆదిలోనే ఆర్భాటం చేశారు.పర్వతమాల పరియోజన కార్యక్రమం క్రింద తిరుపతి నగరంలో 'రోప్ వే' ఏర్పాటు చేసే విషయం ఎంతవరకు సాధ్యమనే అంశంపై కూడా రానున్న రోజుల్లో కేంద్ర బృందం పరిశీలించే అవకాశం లేకపోలేదనేది అప్పట్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. తిరుపతి యాత్రాస్థలంగానేగాక పుణ్యక్షేత్రంగా భాసిల్లుతుండటం, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిచెందడంతో పలు ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు తమతమ కంపెనీలను ఏర్పాటుచేశాయి. ఐఐటి, ఐఐఎస్ఇఆర్, ఐదు ప్రధాన విశ్వవిద్యాలయాలు, ముఖ్యంగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రెట్టింపవుతుండం వంటివి ఇక్కడ రోప్‌వే అవసరాన్ని గుర్తించారు. నగరజనాభా దాదాపు 5లక్షలపైగా చేరింది. రోజుకు సరాసరి లక్షమందికిపైగా యాత్రికులు దేశ విదేశాల నుంచి తిరుపతికి వస్తున్నారు. తిరుపతికి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయం అంతర్జాతీయంగా రూపుదిద్దుకోవడంతో విమానాల సంఖ్య, ప్రయాణీకుల రాకపోకలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుపతి నగరం మీదుగా తిరుమలకు వెళ్ళే భక్తులు కూడా రెట్టింపవుతున్నారు. అటు యాత్రికులు ఇటు నగరవాసులు సాఫీగా ప్రయాణానికి నూతన మార్గాలను అన్వేషించాల్సిన అవసరం కూడా ఏర్పడుతోంది. విస్తరిస్తున్న తిరుపతి నగరంతోబాటు పెరిగిపోతున్న నగరజనాభా,యాత్రికుల సంఖ్యకు తగ్గట్లు రానున్న రోజుల్లో తిరుపతిలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఇప్పటికే 600కోట్ల రూపాయల అంచనాతో తిరుచానూరు మార్గం నుంచి కపిలతీర్థం కూడలి సమీపం వరకు శ్రీనివాససేతు వారధి వినియోగంలో ఉంది. ఇప్పుడు తిరుపతికి రోప్‌వే తీసుకువచ్చే దిశగా ఎంపి డాక్టర్ గురుమూర్తి కృషి ఎంతవరకు ఫలిస్తుందనేది ఆశ్చర్యమే.

# అక్రమ కేసులతో వైఎస్సార్సీ నేతలకు వేధింపులు

## - పార్టీ లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

విజయవాడ,డిసెంబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:వైఫల్యాలు ప్రశ్నించడం నేరం అన్నట్లుగా చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఆ దిశలోనే కేసులు నమోదు చేయడంతో పాటు, అక్రమ అరెస్టులు చేస్తూ, వేధింపుల పర్వం కొనసాగిస్తోందని వైయస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి వెల్లడించారు. ఈ ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని, తప్పు చేయని వారిని దోషులుగా చిత్రీకరిస్తూ.. తప్పు చేసిన వారిని దొరలుగా.. తన అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తోందని ఆయన ఆక్షేపించారు. అధికార పార్టీ చేసే తప్పులను ఒప్పులుగానూ,ప్రతిపక్షాలు చేసే మంచిని కూడా చెడుగా ఎల్లో మీడియా చిత్రీకరించి ప్రజలను వంచన చేస్తోందని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మనోహర్‌రెడ్డి చెప్పారు.




ఈ దుష్ట సాంప్రదాయాన్ని రూపుమాపకపోతే నిజాయితీగా బతికే వారికి సమాజంలో స్థానం ఉండదు.అందుకే నిజాయితీగా ఉండే వారికి సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీతో పాటు, సమాజంలో ఉన్న మేథావులు, న్యాయవాద సంఘాలు, పార్టీల్లో ఉన్న ఉన్నతమైన వ్యక్తులు, పౌర హక్కులు, మానవ హక్కులు, ప్రజా సంఘాలు అండగా ఉండాలి.ఇంటూరి రవికిరణ్ పోస్టుల్లో వ్యంగ్యమే తప్ప అశ్లీలత లేదు. ఆయన తన పోస్ట్‌ల్లో వ్యంగ్యమైన భాష, చిత్రాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారు. అలా ప్రశ్నించినందుకు ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా 20 కేసులు పెట్టి వేధిస్తున్నారు.తను హృద్రోగి అని తెలిసినా, కాలికి ఆపరేషన్ జరిగి ఉన్నా, వైద్యులు విశ్రాంతి అవసరం అని చెబుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు.కౌంటింగ్ రోజున ఈవీఎం బ్యాటరీ 99 శాతం ఎలా ఉందని ప్రశ్నిస్తూ ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఎలన్ మస్క్ చేసిన పోస్టింగ్‌కు ముడిపెడుతూ ఇంటూరి చేసిన వ్యంగ్య పోస్టులో ఏం తప్పు ఉందో మేథావులు ఆలోచించాలి. రాజకీయ అక్రమ సంబంధాలు అంటూ చంద్రబాబు పొత్తులపై విమర్శించిన పోస్టు, డైవర్షన్ పాలిటిక్స్‌పై మరో పోస్టు.. ఇలా ప్రభుత్వాన్ని వ్యంగ్యమైన భాషతో చంద్రబాబు ఫొటోలతోనే ప్రశ్నించడమే రవికిరణ్ చేసిన తప్పా? తిరుమల ప్రసాదంపై, సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడంపై, కల్తీ మద్యం సరఫరాపై, చంద్ర మండలాన్ని దాటిన చంద్రబాబు దోపిడీ అంటూ విజయవాడ వరద బాధితులకు పరిహారం పంపిణీలో జరిగిన అవినీతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా?. ఇంటూరి రవికిరణ్ పోస్టులను సమావేశంలో మనోహర్‌రెడ్డి చూపించారు.నిజానికి టీడీపీ అధికారిక ఎక్స్ అకౌంట్ లో, బుడమేరు బుడ్డోడు, శివుడు, మిస్టర్ యష్, అనే అకౌంట్ల నుంచి టీడీపీ, జనసేన కార్యకర్తలు అత్యంత అసభ్యకరంగా వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌పై, పార్టీ మహిళా నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై పెట్టిన మార్ఫింగ్ పోస్టులు ప్రదర్శించారు. సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్ జగన్‌పై దాడి జరిగితే దానిని కూడా వదలకుండా ఏకంగా టీడీపీ ఎక్స్ ఖాతా నుంచి అసభ్యకరమైన మార్ఫింగ్ పోస్టులు పెట్టారు. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి గుండాలు దాడులు చేసి హతమారిస్తే వారిని పరామర్శించడానికి ప్రతిపక్ష నాయకుడు వెల్లకూడదా.

# పెరిగిన కోడిగుడ్డు ధరలు.. తెలుగు రాష్ట్రాల్లోనే టాప్!

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కోడి గుడ్లల ధరలు భారీగా పెరిగాయి.కోడి మాంసం ధరలు స్థిరంగా ఉంటే గుడ్ల ధరలు అధికంగా ఉన్నాయి. ఒక్క గుడ్డ చిల్లర ధర ఏకంగా రూ.7.20 నుంచి రూ.8 వరకు పలుకుతుంది.. సాధారణంగా కార్తీకమాసంలో కోడి గుడ్ల ధరలు తక్కువగా ఉంటాయి.అయితే ఈ పర్యాయం అందుకు భిన్నంగా గుడ్ల ధరలు అధికంగానే పలికాయి.కార్తీక మాసం దాటిన తరువాత తగ్గుతాయనుకున్న కోడి గుడ్డ ధరలు భారీగా పెంచేసారు, నేషనల్ ఎగ్ కో - ఆర్డినేషన్ కమిటీ ఒక గుడ్డు ధరను రూ.6.20 గా నిర్ణయించగా 30 గుడ్ల ట్రే ధర 186 రూపాయలుగా ఉంది. ఇక , వెన్‌కాబ్ లాంటి కొన్ని చికెన్ విక్రయ సంస్థలు 12 గుడ్లను 38 రూపాయలకు అమ్ముతున్నాయి. అంటే ఒక్కో గుడ్డు ధర 7.08 రూపాయలుగా ఉంది. ఇక , హైపర్ మార్కెట్లు ఆన్‌లైన్‌లో ప్రోటీన్ గుడ్లు నౌరిష్ గుడ్లు, విటమిన్-డి, విట్రిచ్, హై ప్రోటీన్, బ్రౌన్ ఎగ్స్‌గా ప్యాక్ చేసి అమ్మకాలు చేసి ఒక్కో గుడ్డు ధర 10 నుంచి 20 రూపాయల వరకు సేల్ చేస్తున్నారు. హెర్బల్ గుడ్ల పేరిట ఓ కంపెనీ ఆన్‌లైన్ మార్కెట్లో కేవలం 6 గుడ్లను ఏకంగా 112 రూపాయలకు విక్రయిస్తోంది. ఇవి ఎమ్మార్పీలుగా ప్రకటించినా గుడ్ల ధరలు అధికంగానే ఉంటున్నాయి,స్పాట్ మార్కెట్ రేటు అంటూ వ్యాపారులు వీటిని అమ్ముతున్నారు.సాధారణ పచారీ దుకాణాలలో రిటైల్‌గా కొనుగోలు చేసే గుడ్లను ఏడు రూపాయలకే అమ్ముతున్నారు. దేశవ్యాప్తంగా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. దీంతో గుడ్డు ధరలు భారీగా పెరిగాయని తెలంగాణ పౌల్ట్రీ పరిశ్రమ పేర్కొనింది. కోళ్లకు ప్రధాన దానా అయిన మొక్కజొన్న ధర పెరగటంతోనే గుడ్డు ధర పెంచాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు. ఇక , దేశంలో సౌత్ ఇండియా రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోనే పౌల్ట్రీ పరిశ్రమ ప్రధానంగా కేంద్రీకృతమై ఉంది. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు ప్రతి రోజు 32 కోట్ల వరకు గుడ్లు ఉత్పత్తి జరుగుతుంది. అయితే, ఈ మూడు రాష్ట్రాల్లోనే 15 కోట్ల వరకు గడ్లు ఉత్పత్తి అవుతుందన్నారు. రోజూ 5 కోట్లకు పైగా గుడ్ల ఉత్పత్తితో ఏపీ, తెలంగాణ తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

# అరెస్టులు సరే,ఆధారాలేవీ : హైకోర్టు

## మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదయిన కేసులపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం అసహనం

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మాదక ద్రవ్యాల నిరోధక చట్టం కింద నమోదయిన కేసుల దర్యాప్తులో పురోగతి ఉండటం లేదని పోలీసుల తీరుపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సహ నిందితుల వాంగ్మూలం ఆధారంగా అరెస్టులు చేస్తున్నారని, నెలలు గడుస్తున్నా వారికి వ్యతిరేకంగా ఆధారాలు సేకరించడం లేదని ఆక్షేపించింది. దర్యాప్తులో పురోగతి లేకుండా నిందితులను జైళ్లలో రోజుల తరబడి ఉంచుతూ వారి బెయిలు పిటిషన్లను తోసిపుచ్చాలని పోలీసులు కోరడం సబబు కాదని పేర్కొంది. పోలీసుల తీరుతో బెయిలు పిటిషన్లు కుప్పలుగా పెరిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులు వందల కి.మీ నుంచి వచ్చి సరదా కోసం బెయిలు పిటిషన్లు వేయరు కదా అని ప్రశ్నించింది. ఎన్‌డీపీఎస్ కేసులో ఓ నిందితుడికి షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది.

# తిరుమల సమాచారం

## శ్రావ్యమైన సంగీతంతో వేంకటేశ్వరస్తోత్రం ఆడియో అద్భుతం

### - ఆవిష్కరించిన టిటిడి ఛైర్మన్ నాయుడు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** చిన్న వయసులోనే భక్తిభావం, ఆధ్యాత్మికత అందిపుచ్చుకుని శ్రీవేంకటేశ్వర స్వామి స్తోత్రం అద్భుతంగా ఆలపించిన బాల గాయని నియాగ నాగసుంకరనేని భవిష్యత్తులో మంచి గాయని కావాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆశీర్వదించారు. చిన్నారి ఆలపించిన వేంకటేశ్వరస్తోత్రం ఆడియోను శనివారం సాయంత్రం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. నియార నాగసుంకరనేని ఆలపించిన శ్రీవేంకటేశ్వరస్వామి స్తోత్రంకు నిటార నాగసుంకరనేని వాద్య సహకారం అందించింది. ఈ ఆల్బమ్‌కు డాక్టర్ కె.స్వరూప సంగీత సమర్పకులుగా వ్యవహరించారు. శ్రావ్యమైన సంగీతంతో పాటను మధురంగా గానంచేశారని చిన్నారులను బిఆర్‌నాయుడు అభినందించారు. మరిన్ని పాటలతో గానామృతాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని రవీంద్రనాథ్, గాయని తల్లిదండ్రులు డాక్టర్ నిష్మాసుంకరనేని, డాక్టర్ నిఖిల్ సుంకరనేని పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి - కన్నడ సినీనటులు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని కన్నడ సినీనటులు వేడుకున్నారు. శనివారం వేకువజామున సుప్రభాతసేవలో కన్నడ సినీ నటుడు, నిర్మాత శివరాజ్ కుమార్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని సుప్రభాతసేవలో దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో సందడిగా సినీనటి చాందినీతో దర్శకుడు సందీప్ వివాహం

### - దేవుని పాదాలచెంత నూతన దంపతులు



**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలర్‌ఫోటో చిత్రం దర్శకుడు సందీప్‌రాజ్ సినీనటి చాందినీని వివాహం చేసుకుని ఓ ఇంటివాడయ్యారు. తిరుమలలోని వ్యాసరాజమఠంలో వేడుకగా సినీప్రముఖుల సందడితో వివాహం శనివారం ఉదయం జరిగింది. ఇద్దరూ మూడుముళ్ళ బంధంలోకి అడుగుపెట్టారు. దేవదేవుని చెంత నూతన దంపతులు కావాలని మొక్కుకున్న మేరకు తిరుమల వేదికగా మారింది. సినీనటుడు సుహాస్, వైవాహర్ష, శ్రీపాద, ప్రియ, హర్షచాముండు, రోషన్ పలువురు ప్రముఖులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. శుభముహూర్తసమయానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు.

## ఆనందనిలయం అనంతస్వర్ణమయం దాతలకు విఐపి బ్రేక్ దర్శనం

### - ఏడాదిలో 3రోజులు జనరల్ బ్రేక్, 20 చిన్నలడ్డూలు

**తిరుమల,డిసెంబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనంద నిలయం అనంతస్వర్ణమయం చేసే పనులకు గతంలో విరివిగా విరాళాలిచ్చిన దాతలకు ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం సౌకర్యాలు సవరించింది. దీంతో గతంలో ఆనందనిలయం అనంతస్వర్ణ మయంకు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఐదుమందికి మూడుసార్లు విఐపి బ్రేక్ జనరల్ దర్శనం ఇవ్వాలని ఇటీవల నూతన ధర్మకర్తలమండలి నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. 2008వ సంవత్సరంలో టిటిడి సంకల్పించిన ఈ పథకాన్ని కొన్ని అనివార్యకారణాల వల్ల నిలిపివేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పథకానికి విరాళం ఇచ్చిన దాతలకు అర్చనానంతరం దర్శనం కల్పించాలని నిర్ణయించారు. అయితే ఇప్పుడు గత కొంతకాలంగా అర్చనానంతరం దర్శన సేవ లేకపోవడంతో ప్రస్తుతం తాజాగా టిటిడి ధర్మకర్తలమండలి ఈ పథకం దాతలకు ప్రత్యామ్నాయంగా విఐపి బ్రేక్ జనరల్ కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దాతలకు సవరించిన సౌకర్యాలను వెల్లడించింది. అర్చనానంతరం దర్శనానికి బదులుగా ఏడాదిలో గరిష్టంగా 5మంది కుటుంబసభ్యులకు విఐపి బ్రేక్ జనరల్ దర్శనాలకు అనుమతిచ్చారు. 2,500 రూపాయలు టారిఫ్‌లో అద్దెగది సంవత్సరానికి మూడురోజులు వసతి కల్పిస్తారు. సంవత్సరానికి 20 చిన్నలడ్డూలు ప్రసాదంగా అందిస్తారు. దాతల దర్శన సమయంలో 5గ్రాముల బంగారుడాలర్, 50గ్రాముల వెండి నాణెం బహుమానంగా ఇవ్వనున్నారు. సంవత్సరానికి ఒకసారి 10మహాప్రసాదం ప్యాకెట్లు అందిస్తారు. విరాళం పాస్‌బుక్ జారీచేసిన తేదీనుండి 25సంవత్సరాలు చెల్లుబాటులో ఉంటుంది.

# ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్ 2025 కోసం విజయవాడలో రోడ్‌షో




మీడియాతో మాట్లాడుతున్న ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కేశవ్‌ప్రసాద్ మౌర్య


**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** దైవిక, అద్భుత, డిజిటల్ మహాకుంబ్ నిర్వహించడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కట్టుబడి వుందని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య వెల్లడించారు. ఆయన నేతృత్వంలో ప్రయాగ్‌రాజ్ మహాకుంబ్ 2025 కోసం విజయవాడలో శనివారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాద్ దాస్ నేతృత్వంలో జరిగే ఈ మహాకుంబ్ ఉత్సవాల్లో పాల్గొనే యాత్రికులకు స్వచ్ఛమైన తాగునీరు, ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్‌ఏర్పాటు, రివర్ ఫ్రంట్ సహా 44 ఘాట్లలో ఫ్లవర్‌షవర్‌లతో పాటు అధునాతన సాంకేతికతతో కూడిన సౌకర్యాలందిస్తున్నామన్నారు. ఈ మహాకుంబ్ భారతదేశ సాంస్కృతిక ఆధ్యాత్మిక స్ఫూర్తిని కలిగివుందని, ఏక్‌భారత్ శ్రేష్ఠభారత్ సంవేశి భారత్ ను సృశించే దైవిక శక్తివంత రూపమన్నారు.

ప్రధానంగా కార్పొరేట్ కాలేజీలు నీట్, జేఈఈలలో ర్యాంకులే ప్రధానంగా విద్యను కొనసాగిస్తున్నాయి. అందులో భాగంగా విద్యార్థులను వారు చదివే సామర్థ్యాలనుబట్టి వారిని గ్రూపులుగా విభజించి పాఠాలు బోధిస్తున్నారు.ఇలాంటి బోధనల మూలంగావిద్యార్థులు ఒత్తిడికిగురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దాంతోపాటు కార్పొరేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకి ఆయాకాలేజీల యాజమాన్యాలు సరిగా సౌకర్యాలను కల్పించకపోవడంతో వారిని ప్రశ్నించే విద్యార్థులను టార్గెట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. దీంతో వేధింపులను తట్టుకోలేక చివరికి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతున్నాయి. ప్రధానంగా విద్యార్థుల ఆత్మహత్యలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే జరుగుతున్నాయి.ఇంటర్ వార్షిక పరీక్షలు రాసేవారు, రాసినవారు, ఆ తరువాత తాముచేరబోయే కోర్సుల మూలంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. ప్రధానంగా ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండేందుకు విద్యార్థులకి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు కౌన్సిలర్లను ఏర్పాటుచేస్తోంది.ఎవరైనా విద్యార్థులు పరీక్షలపై ఒత్తిడికి గురైతే వారు కౌన్సిలింగ్ కోసం ఫోన్ చేస్తే వారికి తగిన సూచనలు, సలహాలను కౌన్సిలర్లు ఇస్తున్నారు. ఇదే విధానం ప్రైవేటు,కార్పొరేట్ కాలేజీలు కూడా అమలు చేయాల్సి ఉండగా రాష్ట్రంలోని ఏ ఒక్కకాలేజీలో కూడా ఇటువంటి కౌన్సిలర్లు కార్పొరేట్ కాలేజీల్లో కనిపించరు. పోటీపరీక్షల్లో విజయం సాధించలేక కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మరికొందరు విద్యార్థులు పోటీపరీక్షలురాయక ముందే భయపడి, పరీక్షల్లో ఫెయిలవుతామనే భయంతో కూడావిద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యల రేటు రెండింతలు

**నాగమణీంద్ర పల్లాపు**

దేశంలో ఈ మధ్య కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతూ వస్తున్నాయి. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో చదువుపై పెట్టే ఒత్తిడితోపాటు.. పోటీ పరీక్షల్లో విజయం సాధించలేమనే భయంతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా గత కొద్ది సంవత్సరాలుగా నీట్, జేఈఈ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల మూలంగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నట్లు జాతీయస్థాయి అధికారిక గణాంకాలు చూస్తే అర్థం అవుతోంది. అయితే జాతీయస్థాయి పోటీ పరీక్షలే కాకుండా రెగ్యులర్ వార్షిక పరీక్షలను తట్టుకోలేక కూడా కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వాటితోపాటు తమకు ఇష్టంలేని కోర్సుల్లో చేర్పించడంతో వాటిని అధిగమించలేక కూడా విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారు. గత 20ఏళ్లలో మొత్తం ఆత్మహత్యల కంటే విద్యార్థుల ఆత్మహత్యల రేటు రెండింతలు పెరగడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల ఆత్మహత్యల్లో మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్ అగ్రస్థానంలో ఉన్నాయి. విద్యార్థుల ఆత్మహత్యల్లో బాలుర కంటే బాలికలే ఎక్కువగా ఉంటున్నట్లు గణాంకాలు బట్టి తెలుస్తోంది. రాజస్థాన్‌లోని కోటాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా 2020లో ఆత్మహత్యలు జరిగాయి.అందుకు కారణం కోవిడ్ మహమ్మారి కారణంగా ఇన్‌స్టిట్యూట్‌లు మూసివేయబడి ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించబడిన నేపథ్యంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కావడం గాని, నేరుగా చదువుకోవడానికి రాకపోవడంతో ఆత్మహత్యలు జరిగాయి. విద్యార్థుల ఆత్మహత్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ జరుగుతూనే ఉన్నాయి.విద్యాసంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచే ఆత్మహత్యలు కూడా మొదలవుతున్నాయి. ప్రధానంగా విద్యార్థులు 10వ తరగతి వరకు ఇంటి నుంచి స్కూల్ వెళ్లి వస్తుండటం, ఆ తరువాత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ పద్ధతిలో ఉన్న కాలేజీల్లో చేరడంతో, దానిని తట్టుకోలేక విద్యార్థులు చనిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. వీటికి తోడు కార్పొరేట్ కాలేజీల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు చదువుతప్ప మరోధ్యాస లేకుండా చేస్తున్నారు. దీంతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇవే కాకుండా వృత్తి విద్యా కోర్సులైన మెడిసిన్, ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు కోర్సు మధ్యలో ఫెయిలైన కారణంగా సీనియర్లు, ఇతరుల ర్యాగింగ్, వేధింపుల మూలంగా కూడా కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు సంఘటనలు వెలుగుచూస్తున్నాయి. ఐఐటీ వంటి ఉన్నతస్థాయి సంస్థల్లో చేరిన విద్యార్థులు కూడా ఒత్తిడి



ని, ర్యాగింగ్‌ను తట్టుకోలేక సూసైడ్‌చేసుకుంటున్న సందర్భాలు అక్కడక్కడ జరుగుతున్నాయి. ఇక మెడిసిన్‌లో అయితే ఉత్తీర్ణత సాధించకపోతే ఆ ఒత్తిడితో విద్యార్థులు సూసైడ్ బాట పడుతున్నారు.విద్యార్థుల ఆత్మహత్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ జరుగుతున్నాయి. పోటీ పరీక్షలైన నీట్, జేఈఈలలో రెండు రాష్ట్రాల నుంచి గణనీయ సంఖ్యలోనే పోటీ పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆత్మహత్యలలోనూ అదేస్థాయిలో జరుగుతున్న ఘటనలు ఇటు తెలంగాణతోపాటు, అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతున్నాయి. పోటీ పరీక్షలతోపాటు సాధారణంగా జరిగే వార్షిక పరీక్షల్లోనూ విజయం సాధించలేమని పరీక్షలకు ముందుగానే ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారు కొందరైతే పరీక్షలు ముగిసిన తరువాత తాము పరీక్షల్లో ఫెయిలవుతామని ఫెయిలైతే ఇంట్లో తల్లిదండ్రులు తిడతారని భయంతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది ఇటువంటివే కొన్ని ఘటనలు జరిగాయి. తీరా పరీక్ష ఫలితాలువెలువడిన తరువాత చూస్తే ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులు పాసయ్యారు. రెండు రాష్ట్రాల్లో కూడా ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలు భారీగానే ఉన్నాయి. వాటిలో చదివే విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివేకంటే 4రెట్లు అధికంగా ఉంటున్నారు. ప్రధానంగా కార్పొరేట్ కాలేజీలు నీట్, జేఈఈలలో ర్యాంకులే ప్రధానంగా విద్యను కొనసాగిస్తున్నాయి.అందులో భాగంగా విద్యార్థులను వారు చదివే సామర్థ్యాలను బట్టి వారిని గ్రూపులుగా విభజించి పాఠాలు బోధిస్తున్నారు.ఇలాంటి బోధనల మూలంగా విద్యార్థులు ఒత్తిడికిగురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దాంతోపాటు కార్పొరేట్ కాలేజీల్లో చదివే విద్యార్థులకి ఆయా కాలేజీల యాజమాన్యాలు సరిగా సౌకర్యాలను కల్పించకపోవడంతో వారిని ప్రశ్నించే విద్యార్థులను టార్గెట్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారు. దీంతో వేధింపులను తట్టుకోలేక చివరికి విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇటువంటి ఘటనలు కూడా ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ జరుగుతున్నాయి. ప్రధానంగావిద్యార్థుల ఆత్మహత్యలు ఇంటర్మీడియట్ స్థాయిలోనే జరుగుతున్నాయి. ఇంటర్ వార్షిక పరీక్షలు రాసేవారు, రాసినవారు, ఆ తరువాత తాము చేరబోయే కోర్సుల మూలంగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. ప్రధానంగా ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ఉండేందుకు విద్యార్థులకి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు కౌన్సిలర్లను ఏర్పాటుచేస్తోంది. ఎవరైనా విద్యార్థులు పరీక్షలపై ఒత్తిడికి గురైతే వారు కౌన్సిలింగ్ కోసం ఫోన్ చేస్తే వారికి తగిన సూచనలు, సలహాలను కౌన్సిలర్లు ఇస్తున్నారు. ఇదే విధానం ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు కూడా అమలు చేయాల్సి ఉండగా రాష్ట్రంలోని ఏ ఒక్కకాలేజీలో కూడా ఇటువంటి కౌన్సిలర్లు కార్పొరేట్ కాలేజీల్లో కనిపించరు. పోటీపరీక్షల్లో విజయం సాధించలేక కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మరికొందరు విద్యార్థులు పోటీ పరీక్షలు రాయక ముందే భయపడి సూసైడ్ చేసుకుంటున్నారు. సాధారణ పరీక్షల్లో ఫెయిలైన వారు,పరీక్షల్లో ఫెయిలవుతామనే భయంతో కూడావిద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లలు తమలాగా కాకుండాఉండాలనే ఉద్దేశంతో వారిని ఉన్నతంగా చూడాలని ఆశ, ఆత్రుతతో వారిని నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌కి సిద్ధం కావాలని ప్రత్యేకంగా కోచింగ్‌లు ఇప్పిస్తున్నారు. అయితే పిల్లలు వారి తల్లిదండ్రుల మాటలు కాదనలేక కొందరు, కాదన్నప్పటికీ తల్లిదండ్రులు తప్పకుండా చదవాలని పంపించడంతో కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఈ ఏడాది ఇప్పటివరకు రాజస్థాన్‌లోని ఆదిత్యకాలేజీలో ముగ్గురు విద్యార్థులతో పాటు మరోముగ్గురు విద్యార్థులు ఆత్మహత్యలకి పాల్పడ్డారు.వైద్యవిద్యలో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ఎంట్రన్స్ టెస్ట్(నీట్)ను నిర్వహిస్తారు. నీట్ కోచింగ్‌కి దేశంలోనే రాజస్థాన్‌లోని కోటా పేరుగాంచింది. ప్రతి ఏడాది నీట్‌లో ర్యాంకులు సాధించే వారిలో కోటాలో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు తప్పకుండా ఉంటారు. దీంతో రాజస్థాన్ చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి విద్యార్థులను ఎక్కువ మందిని కోచింగ్ కోసం అక్కడికి పంపిస్తుంటారు. ఇలా కోచింగ్ కోసం వచ్చిన వారిలో ఒత్తిడికి గురవ్వడమే కాకుండా భయపడి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కేంద్ర ప్రభుత్వంతోపాటు.. రాష్ట్ర ప్రభుత్వాన్ని కలవరపెడుతున్నాయి.2024 సంవత్సరంలో ఇప్పటివరకు 19 మంది బలవన్మరణాలకు పాల్పడినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వివిధ పోటీపరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధిచెందిన కోటాలో విద్యార్థులు ఒత్తిడి కారణంగానే బలవన్మరణాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆత్మహత్యలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాజస్థాన్ ప్రభుత్వం పలుమార్లు పేర్కొంది. విద్యార్థుల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు అందుబాటులో ఉంచినప్పటికీ ఆత్మహత్యలు తగ్గకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశంలో అత్యధికంగా విద్యార్థుల ఆత్మహత్యలు మహారాష్ట్రలో జరుగుతున్నట్లు ఒక నివేదిక ప్రకటించింది. 2022లో దేశంలో 13,044 మంది విద్యార్థుల ఆత్మహత్యలు నమోదు కాగా 2021లో 13,089 మంది బలవన్మరణాలు జరిగాయి. ●

# 'ఆట' మారింది..

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నో అసంతృప్తులు, మరెన్నో అభిప్రాయభేదాల మధ్యఎట్టకేలకు కొత్త 'మహాయుతి' ప్రభుత్వం కొలువుదీరింది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత ప్రభుత్వం ఏర్పడడానికి 11 రోజులు పట్టిందంటే అది సాధారణమైన 'పరిణామం' కాదనే చెప్పాలి.గత గురువారం (5, డిసెంబరు) మళ్లీ ప్రమాణం చేసింది ఆ 'ముగ్గురే' కానీ వారి సీట్లు మారాయి. ఆ సీట్ల మార్పుకే ఇన్ని రోజుల వ్యవధి అవసరమైంది.నిజానికి మహాయుతికూటమికి పూర్తి మెజారిటీ వచ్చింది.అసెంబ్లీలో 288 సీట్లు ఉండగా, బిజెపి నాయకత్వంలోని ఫ్రంట్‌కు అనూహ్యంగా 234సీట్లు లభించాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ మహాయుతి పార్టీలు సీట్లు సాధించాయి. 149 సీట్లకు పోటీ చేసిన బిజెపికి అత్యధికంగా 132 సీట్లు లభించగా మిత్రపక్షాలైన షిండే శివసేనకు 57 సీట్లు, అజిత్ ఎన్‌సిపికి 41 సీట్లు లభించాయి. అదేసమయంలో 100సీట్లకు పోటీచేసినకాంగ్రెస్‌కు 16సీట్లు మాత్రమే లభిస్తే, ఉద్ధవ్ శివసేనకు 20, శరద్‌పవార్ ఎన్‌సిపికి 10 మాత్రమే సీట్లు లభించాయి. ఆరునెలల క్రితం లోక్‌సభ ఎన్నికలలో వచ్చిన ఫలితాలకు చాలా భిన్నంగా అసెంబ్లీ ఫలితాలు రావడంతో అంతా సాగిపోయి సునాయాసంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందనే అనుకొన్నారు. కానీ ఒక వంక ఫలితాలు వెలువడుతుండగానే అపస్వరాలు వినిపించడం కూడా మొదలయ్యాయి. నవంబరు 23న ఫలితాలు బిజెపికి అనుకూలంగా రావడం చూసి అప్పుడే చాలా మంది ఫడ్నవిస్ ముఖ్యమంత్రి అవుతారని ఊహించారు. అదే సమయంలో ఏక్‌నాథ్‌షిండే ఒక వ్యాఖ చేస్తూ 'ముఖ్యమంత్రి ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీ నుండే ఉండాలనే నిబంధన ఏదీ లేదు' అనడం చాలా మందిని విస్మయపరిచింది. షిండే వ్యాఖ్యలో ఏదో అపస్వరం వినిపించింది. ఫలితాలు పూర్తిగా వెల్లడైన తరువాత కూడా భిన్నమైన ప్రకటనలే వినిపించడం ఆరంభించాయి. రెండున్నర సంవత్సరాలు అప్పటికే ముఖ్యమంత్రిగా ఉన్న షిండే తన సీటు కాపాడుకోవాలనుకోవడంలో తప్పులేకపోయినా, 'మిత్ర ధర్మం' పాటించాల్సిన సమయం వచ్చేసరికి ఏదో 'అసంతృప్తి' ఆయనలో మొదలైంది. తనవల్లే 'మహాయుతి' ఎన్నికల్లో ఘన విజయం సాధించిందనే అభిప్రాయం కూడా పరోక్షంగా ఆయన అన్నట్లు పదేపదే వినిపించింది. అటు అజిత్‌పవార్ కూడా అదే ధోరణితో కనిపించారు. పైకి అందరూ ప్రధాని మోడీ అమిత్ షాలు ఏంచెప్తే అదే చేస్తామని ప్రకటించినా ఎవరి 'శిబిరాల'లోకి వారు వెళ్లిపోయి 'మంత్రాంగం' ప్రారంభించారు. లెక్కప్రకారం ఫడ్నవిస్ ముఖ్యమంత్రి కావలసి ఉన్నా, షిండే 'అసంతృప్తి' వల్ల తర్వాత వారం రోజులు వృధా గా గడిచిపోయాయి.ఎవరి దారిన వారుచర్చలు జరుపుతూనే ఉన్నారు. ఎవరి గొంతెమ్మకోర్కెలు వారు వెలిబుచ్చుతూనే ఉన్నారు. అసలు 'మహాయుతి' ప్రభుత్వంఏర్పడుతుందా? ఏర్పడదా? అనే అనుమానాలు చాలా మందిలో కలిగాయి కూడా. తనకు డిప్యూటీ సిఎం పోస్టు



ఫడ్నవిస్

వద్దనీ,సిఎం పదవే కావా లనీ, కనీసం తొలి రెండున్నరేళ్లయినా ఇవ్వాలనీ షిండే డిమాండ్ చేసినట్లుగా వార్తలు వినిపించాయి.తాను మాత్రం ఏం తక్కువ తిన్నానని అనుకొంటూ సిఎం పదవి ముగ్గురికి రొటేషన్‌అయినా తప్పులేదనే అభిప్రాయం అజిత్ పవార్ వ్యక్తం చేసినట్లుగా ప్రచారంలోకి వచ్చింది. చాలా మృదువుగా వ్యవహారం సాగుతుందనుకొన్న సమయంలో చాలా జటిలంగా మారేసరికి తొమ్మిదో రోజు కూడా వచ్చేసింది. ఈలోగా అమిత్‌షా ముంబాయిలోని మూడు 'అధికార పక్షా'లను ఢిల్లీకి పిలిపించి బుజ్జగించారో, బెదరించారో తెలియదు గాని, డిసెంబర్ 5న కొత్తప్రభుత్వ ప్రమాణస్వీకారమంటూ ప్రకటించేశారు.అప్పటికి కూడా బిజెపి ఫడ్నవిస్ పేరును అధికారికంగా ప్రకటించలేకపోయింది. అలిగిన షిండే స్వగ్రామానికి వెళ్లిపోయి, ఎవరికీ దొరక కూడా రెండు రోజులు గడిపేసరికి రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.అమిత్ షా మళ్లీ షిండేను ఢిల్లీ పిలిచి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈసారి ఆ ప్రయత్నం ఫలించి తనకు డిప్యూటీ సిఎం ఇచ్చినా అంగీకారమే అంటూ షిండే ప్రకటించి బేషరతుగా ఫడ్నవీస్‌కు మద్దతునిచ్చారు. షిండేవైఖరి గమనించినఅజిత్ తానుకూడా అదే బాట పట్టినట్లు ప్రకటించారు. దానితో నాలుగవ తేదీన బిజెపి ఎమ్మెల్యేలు ఫడ్నవిస్‌ను లేజిస్టేచర్ పార్టీ నేతగా ఎన్నుకొన్నారు. తర్వాత వారు ముగ్గురూ కలిసి గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతిని కోరారు.అక్కడితో 'అసంతృప్తి' కథ ముగిసింది కానీ అది రంగు మార్చుకొని మరో మలుపు తిరిగింది. ఇప్పుడు ఎవరికి ఏయే పదవులు ఇవ్వాలి, ఎన్నెన్ని ఇవ్వాలన్నది పెద్దసమస్యగామారింది. మూడు పార్టీలకు ఉన్న సీట్లప్రకారం న్యాయంగా చూస్తే ముఖ్యమైన పదవులు,మెజారిటీ పదవులు బిజెపికే వెళ్తాయి. కానీ తనకు తన అనుచరులకు కీలకమైన పదవులను షిండే డిమాండ్ చేస్తుండడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. గత బుధవారం గవర్నర్‌ను కలిసివచ్చిన తర్వాత ఫడ్నవిస్,షిండే, అజిత్‌లు మీడియాతో మాట్లాడారు కానీ ముగ్గురి మాటల మధ్యన పొంతనే కనిపించలేదని విశ్లేషకులు అంటున్నారు. మూడు పార్టీలమధ్య పైకి పొత్తుకనిపించినా,అంతర్గతంగా ఎవరిదారి వారిదే అన్నట్లుగానే కనిపిస్తున్నాయి.ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని విపక్ష కూటమి ప్రయత్నాలు ఆరంభించింది. ఆ కూటమిలోను ప్రధానంగా ఉన్నవి మూడుపార్టీలే.కాంగ్రెస్‌కు జోడీగా ఉద్ధవ్ శివసేన, పవార్ ఎన్సీపి ఉన్నాచాలా తక్కువ సీట్లు రావడంతో నిశ్శబ్దంగానే ఉన్నాయి. అయితే 'మహాయుతి'లో లుకలుకలు చూసి పవార్ మళ్లీ పాచికలు కదుపుతున్నట్లుగా కనిపిస్తోంది. ఒక దశలో ప్రభుత్వానికి బయటినుంచి మద్దతు ఇస్తామన్న షిండే నిజంగా బయటకువస్తే అజిత్ గ్రూపు కూడా బిజెపితో ఉండక పోవచ్చు.బిజెపికి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల అవకాశం లేకపోవడంతో షిండే, అజిత్‌ల డిమాండ్లకు తలొగ్గవలసిన పరిస్థితే కనిపిస్తుంది. ●

# తిరుగుబాటు కూటముల్లో పశ్చిమాఫ్రికా

బుర్కినాఫాసో

**గన్ని మోహన్**


ప్రపంచదేశాల్లో అశాంతి, అస్థిరత, హింస ప్రజ్వరిల్లిపోతున్నాయి. మధ్యప్రాచ్యంలో ఇరాన్, లెబనాన్, సిరియా, ఇజ్రాయెల్, ఉక్రెయిన్, మైన్మార్, బంగ్లాదేశ్ ఇలా చెప్పుకుంటూపోతుంటే ఎన్నో దేశాల్లో అస్థిరత, అశాంతి పెరిగిపోతున్నాయి. కారణాలు ఏవైనా, అందుకు మూలాలు మాత్రం అధికార దాహం, పదవీకాంక్షలేనని చెప్పకతప్పదు. మరో పక్క సామ్రాజ్య విస్తరణ కాంక్షకూడా రానురాను విస్తరిస్తోంది. సరిహద్దు వివాదాలు పరిష్కారం కాని దేశాలు ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి. ఇక ఆఫ్రికా ఖండంలోని దేశాలైతే ప్రత్యేకంగా మనం చెప్పుకోనవసరంలేదు. బుల్లెట్ ద్వారానే ఏదైనా సాధిస్తాం అనే సిద్ధాంతంలో పోతుంటాయి. తాజాగా ఆఫ్రికా ఖండంలోని పశ్చిమాసియా దేశం బుర్కినాఫాసోలో పరిస్థితి ఇదే విధంగా ఉంది. సైనిక పాలనలో ఉన్న బుర్కినాఫాసోలో మిలిటరీ అధినేత ప్రధానిని తొలగించి ఆదేశ ప్రభుత్వాన్ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. రాజధాని ఔగాడౌగులో మిలిటరీ అధినేత కార్యాలయం నుంచే ఈప్రకటన వెలువడింది. ప్రధాని అప్పోలినేర్ జోవ్‌చిమ్ క్యేలేమ్‌డే తంబేలాను ఉన్నట్లుండి డిస్మిస్‌చేసారు. మిలిటరీ అధినేత ఇబ్రహీమ్ ట్రావోర్ మాట్లాడుతూ రద్దుచేసిన ప్రభుత్వంలోని అధికారులు ప్రభుత్వశాఖల అధిపతులు కొత్తప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకూ అవే బాధ్యతలు కొనసాగిస్తారని ప్రకటించారు. ప్రభుత్వంరద్దు, ప్రధానిని డిస్మిస్‌చేయడానికి కల కారణాలను మాత్రం స్పష్టం చేయలేదు.దేశంలో ఏర్పడిన జుంటా పాలన 2022 సెప్టెంబరులో అధికారం హస్తగతంచేసుకుంది. అప్పటి మిలిటరీ అధినేత లెఫ్టినెంట్ కల్నల్‌పాల్ హెన్రీ డామిబా నుంచి పాలనాపగ్గాలు లాగేసుకుంది. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన అధ్యక్షుడు రోచ్‌మేరే కబోర్‌ను గద్దెదించి తిరుగుబాటుతో సాధించిన సైనిక పాలన ప్రస్తుతం నడుస్తోంది. మిలిటరీ కన్నుసన్నల్లోనే ప్రస్తుతప్రధాని నడిచినప్పటికీ హఠాత్తుగా ఆయన్ను తొలగించడం వెనుక కారణాలు మాత్రం అంతుబట్టకుండా ఉన్నాయి. ఇప్పటికే దేశం కడుపేదరికంలో ఉంది. 90 శాతం మంది వ్యవసాయంపైనే ఆధారపడి బతుకుతున్నారు. ప్రధాన పంటలుగా పత్తి ఇతరత్రా వాణిజ్యపంటలు మాత్రమే సాగవుతాయి. ఇతర చిన్నచిన్న దేశాలకు ఎగుమతి చేస్తున్నప్పటికీ ఆశాంతి ఆర్థిక బలహీనతలతో మహిళల జనాభా ఎక్కువ పెడత్రోవ పడుతున్నట్లు ఆదేశ గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. భద్రతా పరమైన అంశాల్లో గత ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అనుసరించిన తీరుపై అసంతృప్తి ఉన్నమిలిటరీ అధిపతులు ఈ ప్రభుత్వాలను కూల్చివేసి పాలన తమచేతుల్లోకి తీసుకుంటున్నారు. అలాంటి దేశాల్లో ఇప్పుడు ఈ బుర్కినాఫాసో కూడా చేరింది.అయితే భద్రతా పరమైన సవాళ్లను అధిగమించే లక్ష్యంతో పాలన చేపట్టిందో ఆ లక్ష్యాల సాధనలో మిలిటరీ ప్రభుత్వం విఫలం అవుతోంది. అల్‌ఖైదా అనుబంధ సంస్థలు, ఇస్లామిక్‌స్టేట్



ఇబ్రహీం ట్రావోర్

గ్రూప్ ఉగ్రవాదులు దాడులతో బుర్కినాఫాసోను రక్తసముద్రంగా మార్చేసారు. వేలాదిమంది ఇటీవలి కాలంలో ఉగ్రదాడులకే బలయిపోయారు. సుమారుగా 20 లక్షలమంది వరకూ నిరాశ్రయులై పొరుగుననే ఉన్న చిన్నచిన్న దేశాలకు వలసలు పోయారు. వీరిలో కౌమారదశలో ఉన్న యువతులే అత్యధికంగా ఉన్నారు. వాస్తవానికి బుర్కినా ఫాసోలో ఆదేశ పార్లమెంటు ఆమోదించిన రాజ్యాంగం అమలులో ఉంది. నేషనల్ అసెంబ్లీ, ఆర్మీ అధికారులు, పౌరసంఘాల గ్రూపులు, సాంప్రదాయంగా ఉన్న మతపరమైన నాయకులు ఆమో దంతోనే ఇక్కడ రాజ్యాంగం అమలవుతోంది. ఎన్నికలు నిర్వహించాలని పశ్చిమాసియా ప్రాం తీయ కూటమి ఆఫ్రికా దేశాల ఆర్థికకూటమి (ఎకోవాస్) ఒత్తిడిచేస్తుండటంతో దేశంలోని మిలిటరీ జుంటా జులైలో ఎన్నికలు నిర్వహించాలని భావించింది. తద్వారా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వంతీసుకురావాలన్న లక్ష్యంకూడా ఉంది. అయితే మే నెలలోనే ఈ జుంటా పాలకులు తమ పాలనను మరో ఐదేళ్లపాటు పొడిగించుకున్నారు. దీన్నిబట్టి చూస్తే ఒకఅధ్యక్షుడి పదవీకాలంఐదేళ్లపాటు కొనసాగుతుంది. అవసరమనిపిస్తే మిలిటరీ తన సొంతరాజ్యాంగంతో మరో ఐదేళ్లుఅయినాకొనసాగేందుకు హక్కులు కలిగిఉంది. పొరుగుననేఉన్న నైగర్, మాలి దేశాల్లో కూడా ఇలాగే మిలిటరీ తిరుగుబాటుతోనే సైనికపాలనలు కొనసాగుతున్నాయి. సైనికపాలన పొడిగించుకుంటూపోతున్నాయి.అయితే బుర్కినాఫాసో మాత్రం అభివృద్ధి వైపు అడుగులువేయాలన్న లక్ష్యంతో ఈ సైనికపాలన దేశాలతో తెగ తెంపులుచేసుకుంది. అలాగే వందల ఏళ్లపాటు తమను పాలించిన సామ్రాజ్యవాద పాలకులు ఫ్రాన్స్, ఆఫ్రికా కూటమి ఎకోవాస్‌తో కూడా తెగతెంపులుచేసేసుకుని స్వతంత్రంగా నిలబడాలని భావిస్తోంది. ఇప్పుడున్న మిలిటరీ ప్రభుత్వం ఆదిశగానే అడుగులు వేస్తోంది.దేశం మొత్తం జనాభా 2.3 కోట్లకు మించిలేదు. మాలి, నైగర్,బెనిన్, టోగో, ఘనా, ఐవరీకోస్టు దేశాల సరిహద్దులుగా ఉన్నఈ దేశం కడుపేదరికంలో ఉందనేచెప్పాలి.తలసరి ఆదాయం 900డాలర్లకు మించిలేదు. ఆదేశ జిడిపి కూడా 21.1బిలియన్ డాలర్లుగాఉంది. ఆర్థికవృద్ధి వైపు అడుగులువేసేందుకు పెద్దదేశాలతో మైత్రీ బంధం పెంచుకోవాల్సిందిపోయి ఈ చిన్న దేశాల్లో అధికారదాహం పెరిగిపోయి తరచూఇలాంటి తిరుగుబాట్లకు దారితీస్తున్నాయి. పశ్చిమాఫ్రికా దేశాల్లో ఈతరహా తిరుగుబాట్లు అత్యంత సాధారణంగా మారిపోయాయి. ప్రధానంగా ఇస్లాం, క్రిస్టియన్ మతాలతోపాటు అనిమిజం అనే గిరిజనతెగ కూడాఇక్కడ ప్రాచుర్యంలోఉంది. అల్ ఖైదా, ఐసిస్ వంటి వాటి ప్రాబల్యం ఈదేశంపై అత్యధికంగా ఉండటంతో ఈదేశం దుర్భర దారిద్ర్యంనుంచి ఇప్పటికీ బయట పడలేకపోతున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఉగ్రమూకల చెర నుండి బయటపడితేనే ఇలాంటి దేశాలకువిముక్తి కలుగుతుంది.కానీ అదెప్పుడు ఎలా ఏపరిస్థితికి దారితీస్తుందనేది మిలిటరీపాలకులకే తెలుసు. ●

# ప్రజాకాంక్షల దిశగా ఏడాది పాలన



బోరెడ్డి అయోధ్యారెడ్డి

తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచేసుకున్నది.ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో అనేక సంచలనాత్మక నిర్ణయాలను తీసుకున్నది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించింది. రాష్ట్రంలో నిరంకుశ పాలనకు పాతరేసి, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించింది. దొరల పాలనను అంతం చేసి ప్రజాపాలనను తెచ్చింది. కెసిఆర్ కుటుంబం గుప్పిట్లో బందీ అయిన తెలంగాణకు విముక్తి కల్పించింది. కవులు, కళాకారులకు గౌరవాన్ని కల్పించింది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు తీవ్రంగా కృషి చేసింది. తెలంగాణ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని బలిదానాలు చేసిన యువతకు ఉద్యోగాలు కల్పించింది. హైదరాబాద్ నగర అభివృద్ధికి విస్తృత ప్రణాళికలు రచించింది. మహిళాభివృద్ధికి, వారి ఉపాధికి బాటలు పరిచింది. యువవికాసం కోసం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ప్రతిపక్షాలు ఈ ప్రభుత్వాన్ని కూలదోయటానికి, అస్థిరపరచడానికి అడగుడుగునా ఆటంకాలు కల్పిస్తున్నా లెక్క చేయకుండా ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ 7న కొలువు తీరేనాటికి రాష్ట్ర పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నది. రాష్ట్రం రూ.7లక్షల కోట్ల అప్పుల భారంమోస్తున్నది. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రంలోని వ్యవస్థలన్నింటినీ చెరబట్టారు. రాష్ట్రంలో అవినీతి విలయ తాండవం చేస్తున్న పరిస్థితి. రుణమాఫీకాక, గిట్టుబాటు ధర రాక రైతులు అవస్థలు పడ్డారు. ఎన్నో ఆశలతో ఏర్పడ్డ రాష్ట్రంలో ఉద్యోగాలురాక యువత నిరాశ, నిస్పృహలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.రాష్ట్ర పాలనా కేంద్రమైన సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి నెలకొల్పారు. ప్రభుత్వం ఏర్పడిన రెండవ రోజు నుంచే ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలుకు శ్రీకారం చుట్టారు. సమాజానికి వెన్నెముకలాంటి యువతకు ఏడాది కాలంలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చి చరిత్రలోనే రికార్డు సృష్టించారు.సంక్షేమ కార్యక్రమాల కోసం ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.61,194 కోట్లు ఖర్చుచేసింది. ఇచ్చిన మాట ప్రకారం రైతులకురూ.2లక్షలు రుణమాఫీ చేసింది. రాష్ట్రంలోని 25.36 లక్షల మంది రైతులకు రూ.20,677కోట్లు రుణమాఫీ కోసం చెల్లించింది. పెట్టు బడి సాయంగా రైతులకు రూ.7,625కోట్లు, రైతులకు పవర్ సబ్సిడీ కోసం రూ.11,141 కోట్లు, రైతు బీమా కోసం రూ.1,514 కోట్లు, రైస్ సబ్సిడీ కోసం రూ.1,647 కోట్లుకింద మొత్తం రైతులకు సంవత్సరకాలంలో రూ.57 వేల కోట్లు ఖర్చుచేసి రైతుప్రభుత్వంగా కాంగ్రెస్ నిరూపించుకుంది. సన్నవడ్లకు ప్రతిక్వింటాకు బోనస్ కింద రూ. 500లు ప్రభుత్వం చెల్లిస్తున్నది. దీని కారణంగా రైతులకు ఎకరాకు రూ.12వేల నుంచి రూ.15వేలవరకులబ్ధి చేకూరుతున్నది. రికార్డుస్థాయిలో దేశ చరిత్రలో ఏప్రభుత్వం చెయ్యని విధంగా రూ.2లక్షలు రుణమాఫీచేసింది. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం కులగణన చేపట్టింది. ఈ కులగణన దేశానికే దిక్సూచిగా మారుతుందనడంలో సందేహంలేదు.బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలనెత్తిన రూ.7లక్షల కోట్ల అప్పులు రుద్దిదిగిపోయింది. ఈ అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ అప్పులకు నెలకు రూ. 6వేల కోట్లకు పైగా మిత్తీలతో ప్రభుత్వం కడుతున్నది.ఈ వడ్డీలు, కిస్తీల చెల్లింపుకొత్తగా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అవరోధంగా మారాయి. అయినా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ఒకటోతేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నది. ఇతర సంక్షేమ కార్యక్రమాలకు డబ్బుచెల్లిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులకు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియనిపరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం చక్కదిద్దింది. భారీవర్షాల కారణంగా పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలుచొప్పున సుమారు రూ.100 కోట్లు నష్టపరిహారం చెల్లించింది.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి రూ.890 కోట్లు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.442 కోట్లు,200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి



రూ.1234 కోట్లు,స్కాలర్ షిప్‌లు,ఇతర ఛార్జీలకోసం రూ. 1016కోట్లు, మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచితప్రయాణానికి రూ.1375 కోట్లు,కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకానికి రూ.2,311కోట్లు ఖర్చుచేసింది. ఇదేగాక, బీసీ,మైనారిటీలు, ఎస్సీ,ఎస్టీల సంక్షేమంకోసం దాదాపు రూ.9,888కోట్లు ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఖర్చుచేసింది. గత ప్రభుత్వం చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టినబకాయిలను కూడా చెల్లించింది. కాంగ్రెస్ ప్రభుత్వం వరిసాగులో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.గడిచిన వానాకాలంలో 66.7లక్షల ఎకరాల్లో వరిసాగు జరుగగా, 153లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. కాళేశ్వరం కార ణంగానే వరిలో అధిక దిగుబడి సాధ్యమైందని ఇన్నాళ్లు బీఆర్ఎస్ నాయకులు సాగించిన ప్రచారం అబద్ధమని దీనితో తేలిపోయింది. కాళేశ్వరం కూలిపోయి నీటిని నిల్వచేసే పరిస్థితి లేకపోయినా, రికార్డుస్థాయిలో వరి దిగుబడి రాష్ట్రం సాధించింది. విద్యార్థులలో నెపుణ్యాన్ని పెంపొందించడానికి యంగ్‌ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం స్థాపించింది.కాలేజీల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు నెపుణ్యాలు లేక ఉద్యోగాలు సాధించలేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. కనుక వీరికినెపుణ్యాలు అలవరిచి ఉద్యోగాలు సాధించటానికి 57ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీని ప్రభుత్వం నిర్మిస్తున్నది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరువాత ముచ్చర్లలో నాలుగవ నగర నిర్మాణానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. న్యూయార్క్, సింగపూర్, దుబాయిల మాదిరిగా ముచ్చర్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. ముచ్చర్లలో నెట్‌జీరో సిటీని నిర్మించాలని నిర్ణయించింది. దీనితో ఈ ప్రాంతపు రూపురేఖలే మారిపోతాయి. రాష్ట్రంలో 16 పెద్ద ప్రాజెక్టులు పెట్టుబడులు పెట్టాయి. వీటి ద్వారా 35,724 మందికి ఉపాధి లభించింది. ఇవేకాక ఫార్మారంగంలో రూ. 34వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరుగుతున్నాయి. దశాబ్దాలుగా మురికి కూపంగా మారి దుర్గంధం వెదజల్లుతూ,కాలుష్య కాసారంగా మారిన మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును ప్రభుత్వంచేపట్టింది.దీనితో నగర రూపురేఖలు మారిపోతాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రంగంపైపదేళ్లలో రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేసినా కొత్త ఆయకట్టు సృష్టించలేదు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ తప్పు సరిచేయటానికి ప్రణాళికలు రూపొందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.10వేలకోట్లు ఖర్చుచేసి 6.5లక్షల ఎకరాలకు నీరందించటానికి నిర్ణయించింది. తక్కువ ఖర్చుతో రైతులకు ఎక్కువ మేలు చేసేలా 6 ప్రాజెక్టులను తక్షణం పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించింది. అదేవిధంగా, వచ్చే నాలుగేళ్లలో 30లక్షల ఎకరాలకు సాగునీరు అందించటానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. 25 ఎకరాల స్థలంలో 29 జిల్లాల్లో రూ.300కోట్ల ఖర్చుతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం చేపట్టింది. ఇక్కడ సకల సౌకర్యాలతో విద్యార్థులకు విద్య, నైపుణ్యాలను అందిస్తారు. రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, వసతి గృహాలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళల శిశుసంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్,కాస్మొటిక్ చార్జీలను 40శాతం పెంచారు. అదేవిధంగా మహిళాభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలేనన్ని కార్యక్రమాలను ఈ సంవత్సర కాలంలో ప్రారంభించింది. అదేవిధంగా 2023 24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటాగా రూ.796 కోట్లు చెల్లించింది. ఇప్పటివరకు విదేశీ సంస్థ అయిన టెర్రాసిస్ చేతిలో ఉన్న ధరణి నిర్వహణ బాధ్యతను స్వదేశీ సంస్థ అయిన జాతీయ సమాచార సంస్థ (ఎన్‌ఐసీ)కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 15,700 మెగావాట్లుగా ఉన్న కరెంట్ డిమాండ్‌ను ఏడేళ్లలో 27వేల మెగావాట్లకు చేరే అవకాశం ఉన్నది కనుక అందుకు తగినట్లుగా విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేసింది. బీఆర్ఎస్ మాదిరిగా కేంద్రంతో తగాదాలు పెట్టుకోకుండా, సత్సంబంధాలు ఏర్పరచుకోవడం ద్వారా ముఖ్యమంత్రి ఒకటికి పదిసార్లు కేంద్ర మంత్రులతో భేటీ అయి గడిచిన సంవత్సర కాలంలో రూ.50వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు రాష్ట్రానికి తెచ్చారు. కానీ ప్రజలు ఇవేవి పట్టించుకోకుండా సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను సంపూర్ణంగా స్వాగతిస్తున్నారు. ●

## డ్రోన్ల ద్వారా వ్యర్థాలు పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించండి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు7,ప్రభాతవార్త:** డ్రోన్ల ద్వారా వ్యర ఆథలు పేరుకుపోయిన ప్రాంతాలను సర్వేలెన్స్ చేసి గుర్తించి,స్పెషల్ డ్రైవ్ ద్వారా వాటిని తొలగించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. శనివారం ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో ఉన్న మీటింగ్ హాల్లో సానిటరీ ఇనస్పెక్టర్లు,సూపర్‌వైజర్లు,ప్రజారోగ్య సిబ్బందితో పారిశుధ్య నిర్వహణపై సమీక్షా



సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి శానిటరీ ఇనస్పెక్టర్‌ని పేరుపేరునా అడిగి వారు నిర్వహిస్తున్న విధులను,డివిజన్ ప్రాంతాలను తెలుసుకున్నారు. వరదల సమయంలో వారు చేసిన పనితీరును మెచ్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగర పారిశుధ్య నిర్వహణలో సానిటరీ ఇనస్పెక్టర్ల పాత్ర కీలకమని,ప్రతి ప్రాంతానికి ప్రాధాన్యతనిస్తూ,ప్రజల ప్రతి సమస్యని తీరుస్తూ పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా ప్రతి వర్కర్ పని చేసేలా చేయడం సానిటరీ ఇనస్పెక్టర్లకు,ఎంతో అవసరమని,నగరంలో పారిశుధ్య నిర్వహణకు కావాల్సిన తోపుడు బండ్లు సరిపడా వ్యర్థ సేకరణ వాహనాలు,దానికనుగుణంగా సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, తద్వారా పారిశుధ్య నిర్వహణను సక్రమంగా చేస్తూ మరో వైపు ట్రేడ్ లైసెన్సులు సంపూర్ణంగా వసూలు చేయాలన్నారు. వాహనాలలో వ్యర్థాలను తరలిస్తున్నపుడు నల్లటి కవర్తో కప్పి ఉంచి తీసుకెళ్ళేలా చూసుకోవాలన్నారు. నగరంలో వ్యర్థాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి,వన్ టైం డ్రైవ్‌లో అక్కడున్న వ్యర్థాలను తరలించాలన్నారు. అలా తరచుగా డ్రోన్ల సహాయంతో వ్యర్థాలు ఎక్కడ ఎక్కువగా ఉన్నాయో గమనించి వన్ టైం డ్రైవ్‌ను నిర్వహించి వ్యర్థాలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్‌బాబు,సూపరింటెండింగ్ ఇంజనీరు పి.సత్యకుమారి,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ రామకోటేశ్వరరావు,డాక్టర్ బాబూ శ్రీనివాసరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంఛార్జి వెహికల్స్ ఏసుదాసు,సానిటరీ ఇనస్పెక్టర్లు,సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## కెఆర్‌పాలెం గురుకులంలో ఘనంగా మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం

**ఎ కొండూరు, డిశంబరు 7, ప్రభాతవార్త :** ఎన్టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పాఠశాల కళాశాలలో శనివారం మెగా తలిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్‌గెస్ట్‌గా విజయవాడ క్రైమ్ సైబర్ సెల్ సిఐ అబ్దుల్ సలామ్ పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపై వాటిల్లు జరిగే నష్టాలపై ఉపాధ్యాయులకు విద్యార్థులకు తల్లిదండ్రుల కు చైతన్యవంతం చేశారు. ఎ కొండూరు మాజీ ఎంపిపి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ వాసం మునియ్య మాట్లాడుతూ తాను చదివిన ఈ పాఠశాల / కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్స్ రంగవల్లుల (ముగ్గుల) పోటీలు మెగాలునుగుడు పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి ప్రిన్సిపాల్ సిద్దయ్య బహుమతులు ఈ కార్యక్రమాన్ని ఆహ్లాదకర వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించిన ప్రిన్సిపాల్ కె.సిద్దయ్య పాల్గొన్న పలువురు అతిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఎస్ఎంసి చైర్మన్ బి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం

నందిగామ డిసెంబర్ 7 ప్రభాతవార్త: నందిగామ రైతుపేటలో షష్టి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవము ఎంతో కన్నుల పండుగగా వేద పండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మార్గశిర శుద్ధ షష్టి నుండి మొదలు అష్టమి వరకు స్వామివారి కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించబడుతాయని వారు పేర్కొన్నారు. అశేష భక్తజన సమూహాన స్వామి వార్ల కల్యాణం అత్యంత వైభవంగా ఆలయ అర్చకుడు లక్ష్మీనారాయణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణం షష్టిని పురస్కరించుకొని కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఇక్కడ విశేషమని ఆలయ అర్చకులు తెలిపారు. సుమారు 500 మంది జంటలు సామూహికంగా పీటల మీద కూర్చొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం వీక్షించిన వారికి ఆయురారోగ్య ఐశ్వర్యాలతోపాటు సకల గ్రహదోష తొలిగిపోతాయని వేద పండితులు అన్నారు. అనంతరం భక్తుల సహకారంతో 5వేల మందికి భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## తలిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే రాజగోపాల్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** నైతిక విలువలు కలిగిన నాడే మంచి సమాజం



ఆవిర్భవిస్తుందని విద్యార్థులు తలిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలను గౌరవిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని షేర్‌మహ్మద్‌పేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో శనివారం జరిగిన పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. విద్యార్థులను వారి తలిదండ్రులు, ఉపాధ్యాయులతో అనుసంధానం చేయటం ద్వారా విద్యార్థులను మరిన్ని సత్ఫలితాలు వస్తాయన్నారు. కాగా పలు ప్రజ్ఞ విషయక పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థుల తలిదండ్రులను అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు, సర్టిఫికెట్లను రాజగోపాల్ పంపిణీచేశారు. కార్యక్రమాల్లో టిడిపితోపాటు కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు. కాగా సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన చెక్కులను పలువురు లబ్ధిదారులకు అందజేశారు.

## కూటమి ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

### -మాజీమంత్రి, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షులు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు అవసరమైన అన్ని రకాల కార్యక్రమాలను చేపడుతుందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘు రామ్ అన్నారు. శనివారం పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలు, సీతారామపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల, చిల్లకల్లు హైస్కూళ్ళలో జరిగిన



మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న రఘురామ్ మాట్లాడుతూ వైఎస్ జగన్మోహనరెడ్డి నాశనం చేసిన అనేక వ్యవస్థల్లో ఒకటైన విద్యావ్యవస్థను సరిదిద్ది గాడిలో పెట్టేందుకు చంద్రబాబు, లోకేష్ శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారన్నారు. జగన్ అసమర్ధ పరిపాలన కారణంగా 32 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులకు కోతపడి వేలాది సంఖ్యలో బడులు మూతపడ్డాయని ఆరోపించారు. విద్యావ్యవస్థకు హాని కలిగిస్తున్న జిఓ నెం.117ను రద్దు చెయ్యాలని ఎన్నిసార్లు ఉపాధ్యాయులు ఆందోళనలు చేసినా జగన్ పట్టించుకోలేదని, నేడు చంద్రబాబు ఈ జిఓను రద్దుపర్చి వ్యవస్థను సరిదిద్దుతున్నారన్నారు. తల్లులకు రంగోలి పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. పలు ప్రజ్ఞా పోటీల్లో విశేష ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులు వారి తలిదండ్రులను అభినందిస్తూ విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్, బిసి మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఎస్‌ఎంసి సభ్యులు, చైర్మన్ శేషం అనురాధ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఇసుజు ఐకేర్ వింటర్‌క్యాంప్

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** ఇసుజు డిమ్యాక్స్ పికప్‌లు, ఎస్‌వియుల శ్రేణికోసం రూపొందించిన ఇసుజు ఐ కేర్ వింటర్‌క్యాంప్‌ను నిర్వహిస్తున్నట్లు ఇసుజు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. దేశవ్యాప్తంగా వాహన యాజమానులందరికి అనేకరకాల ఉత్తేజభరితమైన ప్రయోజనాలు, నివారణ, నిర్వహణ తనిఖీలను అందిస్తుందన్నారు. ఇసుజు కేర్‌యొక్క చొరవ, మాన్‌సూన క్యాంప్ అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్లెట్లలో ఈనెల 9 నుండి 14 వరకు నిర్వహిస్తామని, కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలందుకోవాలన్నారు.

# విజయవాడ వార్త

## ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మర్యాదపూర్వకంగా కలిసిన నాయి బ్రాహ్మణుల సంఘ నాయకులు



**నందిగామ డిసెంబర్ 7 ప్రభాతవార్త:** ప్రభుత్వ విప్ మరియు నందిగామ నియోజకవర్గ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యని నందిగామ నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కాకాని నగర్‌లో గల టిడిపి పార్టీ కార్యాలయంలో కలిశారు. నాయి బ్రాహ్మణ సంఘం వారు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న సందర్భంగా వారికి ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య అభినందనలు తెలపడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య నాయి బ్రాహ్మణ సంఘ నాయకులతో మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాల చేయూతనివ్వటానికి సిద్ధంగా ఉన్నది అని ఆమె సంఘనాయకులకు తెలియజేశారు.

## క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేయండి : ఎంపి కేశినేని

**విజయవాడ కార్పొరేషన్,డిసెంబరు 7,ప్రభాతవార్త:** క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా నగరంలో క్రీడ ప్రాంగణాలు అభివృద్ధి చేసి, క్రీడాకారులకు మంచి అవకాశం కల్పించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజక వర్గం అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు,కమీషనర్ ధ్యానచంద్ర, శాఖాధిపతులతో శనివారం ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి నియోజక వర్గంలో కనీసం రెండు పుట్ కోట్లను ఏర్పాటు చేయాలని, నగరాభివృద్ధికి కేంద్ర నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను తప్పకుండా సహకరిస్తానన్నారు. తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహనరావు మాట్లాడుతూ నియోజక




వర్గం లోని కొండ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీరు,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,కృష్ణలంక కరకట్ట,వీధి వ్యాపారస్థుల సమస్యలను తెలిపారు. అనంతరం కార్పొరేషన్ కమీషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్రజల క్షేమానికి,అభివృద్ధి కార్యక్రమాలకు విజయవాడ నగరపాలక సంస్థ ఎప్పుడూ తోడుంటుందని, ఎంపి కేశినేని శివనాథ్,ఎంఎల్ఏ గద్దె రామ్మోహనరావు తెలిపిన సమస్యలను అధికారులు వెంటనే స్పందించి,తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమీషనం (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి.చంద్రశేఖర్,చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్,చీఫ్ సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ). జి.సృజనా, సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యన్నారాయణ, పి.సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత,డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్,ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గౌరవభావంతో ఉన్నతస్థాయికి ఎదగాలి

### -ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**వత్సవాయి, 7 ప్రభాతవార్త:** వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.




విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవించి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేడు టీచర్స్ , పేరెంట్స్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేసి విధంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం, బట్టలు, పుస్తకాలు, నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాలన్నీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల తమ పిల్లల నడవడిక వారు సాధించే మార్కుల తదితర విషయాలపై దృష్టి సారించి తన పిల్లలు మంచి మార్గంలో నడిచే విధంగా చూడాలన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో భారత దేశంలోనే మన రాష్ట్రం విద్యాభివృద్ధిలో నెంబర్ వన్ స్థాయికి ఎదిగే విధంగా రాష్ట్రాన్ని విద్య హబ్‌గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని విద్యార్థులు బాగా చదివి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటి నాయకులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 7,ప్రభాతవార్త:** విద్యార్థులు గంజాయి వంటి మత్తుపదార్థాలకు అలవాటు పడకూడదని విజయవాడ సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు.సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధి లోని ఏకెటిపిఎం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాల గురించి, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. మేము కూడ ఇటువంటి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్నామని, ఇదే స్కూలులో పదవ తరగతి వరకు చదువుకొని ఇప్పుడు ఒక స్టార్టప్ కంపెనీని ఏర్పాటు చేసి చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి వచ్చారని, అలాగే ప్రతి ఒక్క విద్యార్థి అలాంటి వారిని ఆదర్శంగా



తీసుకొని చక్కగా చదువుకోవాలన్నారు.ఎవరైనా గంజాయి,డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల సమాచారం గురించి తెలిస్తే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కు గాని, దగ్గర లోని పోలీసు వారికి కాని తెలియచేయాలన్నారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా పోలీసు బీట్లను కూడ ఏర్పాటు చేయడంతో పాటు విరివిగా బీట్లను ఏర్పాటు చేసి ఈ పాఠశాల పరిసర ప్రాంతాల్లో చక్కటి వాతావరణం ఉండేలా చేస్తామన్నారు. ఈ స్కూల్‌కు పోలీసుల తరపున కావల్సిన మౌలిక వసతులను సమకూర్చడానికి ఎల్లవేళలా ముందున్నామని ఆయన ఉద్ఘాటించారు. అంతేకాక ఈ మధ్య కాలంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్,సైబర్ నేరాలు,సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయి,తీసుకునే జాగ్రత్తల గురించి,మానవ అక్రమ రవాణా,ఫోక్సో యాక్ట్ గురించి, డయల్ 100,112,సైబర్ సిటిజన్ యాప్,ఎల్‌హెచ్‌ఎంఎస్,యాప్‌ల వలన కలిగే ఉపయోగాల గురించి,విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం అనే విషయాల గురించి మహిళా సంబంధిత నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లల గురించి తెలుసుకోవడానికి టీచర్స్,పేరెంట ్స మీటింగ్ చాలా ఉపయోగపడుతుందని, భవిష్యత్ తరాల్లో పిల్లలు ఏం అవ్వాలనుకుంటున్నారనేది తల్లిదండ్రుల కంటే టీచర్లకే ఎక్కువ తెలుస్తుందని,ఇటువంటి మీటింగ్‌లు తరచూ జరుగుతూ ఉండాలని, సైబర్ నేరాలపై ఎక్కువగా అవగాహన కల్పించి ఏ ఒక్కరూ కూడ సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్కూలు టీచర్లు,విద్యార్థినీ విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటమే సమిష్టి లక్ష్యం

**నందిగామ డిసెంబర్ 07 ప్రభాతవార్త:** విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత, అంకిత భావంతో విద్యాబోధన జరగాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. నందిగామ పట్టణ పరిధిలో గల జిల్లా పరిషత్ పాఠశాల మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులన ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత కలిగిన అని , విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని , విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని ప్రభుత్వ విప్ -శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేశ్ పంపిన సందేశాన్ని చదివి విద్యార్థిని విద్యార్థుల నడుమ తల్లిదండ్రులకు అధ్యాపకులకు క్లుప్తంగా చదివి వినిపించడం జరిగినది. ప్రభుత్వ విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల



కు తెలియజేస్తూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి , విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలపు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్‌టీచర్స్ సమావేశం సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్ర అభివృద్ధికి శ్రమిస్తున్నా రని అన్నారు. గతంలో విజన్ 20202 లక్ష్యంతో ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు ప్రగతిపథంలో పయనింప చేశారన్నారు. అనంత రం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చించా రు. మెగా పేరెంట్స్‌టీచర్స్ సమావేశం ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు, ఆరోగ్య రికార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యద్వారానే భవిష్యత్తుకు బంగారుబాట

### - పీఠాధిపతి ఖాజా

**ఎ కొండూరు, డిశంబరు 7, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం చీమలపాడు జడ్పీ హైస్కూల్లో హెచ్‌ఎం జిఎం స్వర్ణకుమార్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఎంటికె దర్బార్ బాబె ఏ బాగ్దాద్ అలుపెరుగని అన్నదాత




హజరత్ అతావుల్లా బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు పీఠాధిపతి పీర్‌జాదా ఎండి ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్య ద్వారానే దేశం రాష్ట్రం అభివృద్ధి విద్యార్థి జీవితం ఉన్నత శిఖరాలకు చేరుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమశిక్షణతో మెలిగే విధముగా గురువులను తల్లిదండ్రులను దైవ సమానులుగా చూసే విధంగా క్రమశిక్షణాయుత విద్య ద్వారా భవిష్యత్‌కు బంగారు బాట ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన తల్లిదండ్రులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అతిథులకు బాబావారి దర్బార్‌లో భోజన ఏర్పాట్లు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, సిఆర్‌పి ఎన్ ప్రసాద్, టిడిపి నేతలు బెజవాడ శంకర్, సూరిశెట్టి సుబ్బారావు, మేకల రామారావు (జాన్), ఎస్‌ఎంసి చైర్మన్ ఎస్‌కె నాగుల్‌మీరా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో ఘనంగా ఆత్మీయ సమావేశం

**ఎ కొండూరు, డిశంబరు 7, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం ఎ కొండూరులోని కస్తూర్బాగాంధీ (కెజిబివి)లో ఉపాధ్యాయులు, విద్యార్థులు మెగా ఆత్మీయ సమ్మేళనాన్ని కెజిబివి ప్రిన్సిపాల్ జరిపారు. ఈ కార్యక్రమంలో విసన్నపేట కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత అప్పికట్ల కుమార్ సర్పంచ్ వెంపాటి రజనిరాజ్ వైస్ ఎంపిపి సిద్ధం పద్మ, వెంకటేశ్వరరావు, ఎస్సై చల్లా కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశానికి వచ్చిన విద్యార్థినుల తల్లిదండ్రులకు అతిధులకు ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా బేగం భోజన సౌకర్యం కల్పించినందుకు అన్నదాత సుఖీభవ అని దీవించారు.

## పారాచూట్ అడ్వాన్స్‌డ్‌తో మృదువైన జుట్టు

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** పారాచూట్ అడ్వాన్స్‌డ్ హెయిరాయిల్‌తో శీతాకాలంలో మృదువైన జుట్టును పొందవచ్చని పారాచూట్ హెయిరాయిల్ ఉత్పత్తిదారులు ప్రకటించారు. ఇప్పుడు జరుగుతున్న పెళ్ళిళ్ళ సీజన్లో పెండ్లికూతురు, తోడిపెండ్లికూతురులతో సహా మొత్తం బంధువర్గం, స్నేహితులకు కూడా పారాచూట్ మృదువైన కేశాలంకరణకు అలోవేరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్‌ఆయిల్ ఎంతో ఉపయుక్తంగా వుంటుందన్నారు. అలోవేరా కండిషనింగ్రప్రయోజనాలు కేశాలు చింపిరి కాకుండా కాపాడతాయన్నారు.

## విద్యతో పేదరికాన్ని జయించవచ్చు : గడ్డి కృష్ణారెడ్డి

**ఎ కొండూరు, డిశంబరు 7, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం రామచంద్రాపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువు ద్వారా



పేదరికం నుండి బయటపడవచ్చని ప్రతి ఒక్కరు చదువుకొని తల్లి దండుల ఆశయాన్ని నెరవేర్చాలని కృష్ణారెడ్డి రోజారాణి దంపతులు అన్నారు. పూర్వం విద్యార్దుల ఉన్నతమైన స్థానంలో ఉన్నవారు అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ పి.రాజేశ్వరి సర్పంచ్ ఎం.సీతయ్య విజయవాడ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.కిషోర్ గ్రామ సచివాలయ సెక్రటరీ మరీదు నాగబాబు, విఆర్వో లక్ష్మయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఆరగ్య సిబ్బంది తల్లిదండ్రులు, తెదేపా కూటమి శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## కైలాక్ ధరలు ప్రకటించిన స్కోడా ఆటో ఇండియా

**అమరావతి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** స్కోడా ఆటో ఇండియా సబ్-4ఎం ఎస్‌యువి విభాగంలోకి తొలిసారిగా ప్రవేశించిన కైలాక్, ఇపుడు మొత్తం శ్రేణి వేరియంట్లు మరియు ధరలతో విడుదలైందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. క్లాసిక్, సిగ్నేచర్, సిగ్నేచర్ం, ప్రెస్టిజ్, ఎసువి కైలాక్ క్లాసిక్ ట్రిమ్ అనే నాలుగు వేరియంట్ ఎంపికల్లో రు.7.890లక్షల ప్రారంభధరతో వస్తుందన్నారు. టాప్‌ఆఫ్‌ది లైన్ కైలాక్ ప్రెస్టిజ్ రు.14,40,000లక్షలకు అందిస్తామని, మొదటి 33,333 మంది కస్టమర్లు కాంప్లిమెంటరీ 3 సంవత్సరాల స్టాండర్డ్ మెయింటనెన్స్ ప్యాకేజ్‌ని పొందుతారన్నారు. కైలాక్ బుకింగ్‌లు శుక్రవారం ప్రారంభయ్యాయని, డెలివరీలు జనవరి 27 2025న ప్రారంభిస్తామన్నారు.

## శ్యాంసంగ్ వార్షిక క్యాంపస్ ప్రోగ్రామ్ ఎడ్జ్ విజేతల ప్రకటన

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** శాంసంగ్ వార్షిక ఫ్లాగ్‌షిప్ క్యాంపస్ ప్రోగ్రామ్ ఎడ్జ్ (ఎంపవరింగ్ డ్రీమ్స్ గెయినింగ్ ఎక్సలెన్స్) 9వ ఎడిషన్ విజేతలను శాంసంగ్ సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఈ సంవత్సరం టాప్ టైర్‌బి స్కూల్స్, ఇంజనీరింగ్ కాలేజ్‌లు, డిజైన్‌స్కూళ్లతో సహా 40 ప్రముఖ క్యాంపస్‌లనుండి 15వేల మంది విద్యార్థులు పాల్గొనగా, గురుగ్రామ్‌లో జరిగిన గ్రాండ్ ఫినాలేలో శాంసంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ అండ్ సిఇఓ జెబి పార్క్, ఇతర సంస్థ సీనియర్ అధికారులు ఈ విజేతలను వెల్లడించారన్నారు. ఎక్స్‌ఎల్‌ఆర్ఐ జంషేడ్‌పూర్‌కి చెందిన ఆర్‌ఎస్వి టీం సీజన్9లో జాతీయ విజేత టైటిల్‌ను కైవసం చేసుకుందన్నారు. ప్రాంజలి భాటియా, సిద్దార్థ ద్వివేది, రోహన్ భరద్వాజ్ రు.4,50,000 నగదు బహుమతి, శాంసంగ్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్లు, శాంసంగ్ నుండి ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్లు పొందారన్నారు.

# విద్యార్థులు విద్యలో రాణించాలి,మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ

**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మంచి పౌరులుగా ఎదగాలంటే ప్రతి విద్యార్థి చిన్న నాటి నుండే మంచి నడవడికతోపాటు విద్యలో తన సత్తాచాటాలని, అదేవిధంగా



విద్యతోపాటు ఇతర చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండి మీదృష్టికి వచ్చే మారకద్రవ్యాల సమాచారాన్ని టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా తెలియజేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్‌లో భాగంగా మండల పరిధిలోని ఉన్నవ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా స్థాయి, మండల స్థాయి, పాఠశాల అధికారులు నాయకులు, ఉపాధ్యాయులు ఇరువురు అధికారులకు ఘన స్వాగతం పలికారు. తదుపరి పాఠశాలలో తరగతి గదుల వారీగా విద్యార్థులతో మమేకమైనారు. ప్రతి విద్యార్థి విద్యలో ఏవిధంగా రాణించారు వారి ప్రోగ్రస్ కార్డులను పరిశీలించి వారు ఏవిధంగా విద్య నభ్యసించేది తెల్సుకున్నారు. పదవ తరగతిలో ఎక్కువ మంది విద్యార్థులు అక్టోబర్ మాసంలో శెలవులు పెట్టడంపై విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమానికి విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల అహ్వానం సరిగా లేదని, ఇందులో అధికారులు ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరించారని పాఠశాల హెచ్‌ఎమ్ మాధురీ రాణిని అడగటంతో అమె వివరిస్తూ సమావేశం ఏర్పాటు విషయం అందరికి తెలపటం జరిగిందని, ఎక్కువ మంది కంపెనీలకు, పొలం పనులకు వెళతారని తెలపటంతో దానికి కలెక్టర్ విషయం ముందుగా తెలిపితే సంబంధిత కంపెనీ నిర్వహకులతో మాట్లాడి ఒక రోజు శెలవు అడగటం జరిగేదన్నారు. ప్రతి గదిలోనూ విద్యార్థులను ఎందుకు తల్లిదండ్రులను తీసుకు రాలేదని ప్రశ్నించారు. అదేధంగా ఎస్పీ విద్యార్థులకు గాంజాకు సంబంధించిన విషయాలపై క్షుణంగా వివరించారు. దానివలన కలుగు నష్టాలు, వాటి వల్ల వచ్చే సమస్యలు తెలిపి వాటిని ఎక్కడైనా అమ్ముతున్నట్లుగాని, రవాణా చేస్తున్నట్లుగాని మీ దృష్టికి వస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటుచేసిన టోల్‌ఫ్రీ నంబరు 1972కు కాల్‌చేయాలన్నారు. తదుపరి సమావేశానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిద ండ్రులతో సమావేశమై తమ పిల్లలు ఏవిధంగా చదువుతున్నారు వారి ప్రవర్తన ఏవిధంగా ఉంది అని



ఉపాధ్యాయులను అడిగి తెల్సుకున్నారా అదేవిధంగా పిల్లల ప్రవర్తన, మార్కులు, నడవడిక అన్ని అంశాలను పూర్తిస్థాయిలో విచారించారా అని అడగటంతో వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగానే చదువుతున్నారని, అయితే ఇక్కడ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగా లేదని తెలపటం జరిగింది. అనంతరం పాఠశాల అవరణలో ఇరువురు అధికారులు మొక్కలను నాటటం జరిగింది. అదేవిధంగా గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సామినేని కోటేశ్వరరావు తన స్వంత నిధులతో పాఠశాలకు ప్రింటర్‌ను అందించారు. అంతేకాకుండా పాఠశాలలో స్టేజి లేకపోవటంతో దానికి అధికారుల చేత శంఖస్థాపన గావించారు. ఒక మాసంలో పూర్తిచేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన అరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారులు,జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారులు, మండల స్థాయి, గ్రామ స్థాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థకు పెద్ద పండుగను సిఎం చంద్రబాబు తెచ్చారు : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

**రొంపిచర్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** విద్యా వ్యవస్థకు పెద్ద పండుగను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని విప్పర్ల రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన ఏపి



మోడల్‌స్కూల్‌లో పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థికి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. మంచి మార్కులు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలన్నారు. తల్లిదండ్రులు ప్రతి రోజూ పిల్లలతో ఒక గంట గడపాలని, నిత్యం వారు చేస్తున్న పనులను గమనించాలన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి విద్యార్థిలో ఉన్న టాలెంట్‌ను గుర్తించి దానిలో ప్రోత్సహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నందిగామ గ్రామంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని నందిగామ గ్రామంలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజనాల కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయులకు ఉండాలన్నారు. సమాన భాగస్వామ్యంతోనే విద్యార్థుల ప్రగతి సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక పూజలు

**అమరావతి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** అమరేశ్వరస్వామి దేవస్థానంలో కొలువైయున్న శ్రీసుబ్రహ్మణ్యస్వామికి షష్ఠి వేడుక ప్రత్యేక పూజలను శనివారం వైభవంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో పంచామృత అభిషేకాలు జరిపారు. స్వామివారికి విశేష అలంకరణ జరిగింది. ఆలయ అర్చకులు శంకరమంచి రాజశేఖర్‌శర్మ భక్తులకు స్వామివారి దర్శన అవకాశాన్ని కల్పించారు. మార్గశిర శుద్ధ షష్ఠిని పురస్కరించుకొని ఆలయ ఈవో సునీల్‌కుమార్ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలి

**గుంటూరు విద్య,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం ద్వారా సమ సమాజ స్థాపన కొరకు విశేష కృషిచేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ప్రధానోపాధ్యాయిని షేక్‌ఫాహిం పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి ఎస్‌విఎస్‌ఆర్ జెడ్పిహెచ్‌ఎస్ లో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్ హసన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫాహిం మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అంటరానితనం,సామాజిక అసమానతలను రూపుమాపుటకు అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు.గణిత ఉపాధ్యాయులు గేరా మోహనరావు మాట్లాడుతూ విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని భావించి,చదువు-చదివించు అభివృద్ధి చెందు అని అంబేద్కర్ తెలిపారని,విద్యార్థులందరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని షేక్ ఫాహిం,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ షేక్‌హసన్,ఉపాధ్యాయులు ఎస్ లలిత,పి.మాలిక, చెరుకూరి వెంకటేశ్వర్లు,షేక్‌మస్తాన్ వలి,గేరా మోహనరావు,ఏసిహెచ్ వెంకట్రావు,బత్తుల సుందర్రావు,షేక్‌గౌస్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ వార్షిక రుణ ప్రణాళికపై సమీక్ష చేసిన ఎం.పి.లావు, జేసి సూరజ్

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం డిసిసి, డిఎల్‌ఆర్‌సి సమావేశం నిర్వహించారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరేలు పాల్గొని మాట్లాడారు. బ్యాంక్ వార్షిక రుణ ప్రణాళికలను సమీక్షించారు. సబ్సిడీ



ఆధారిత రుణాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తొమ్మిది కేంద్ర ప్రభుత్వ బ్యాంక్‌ల రుణాలను, వివిధ పథకాలను వారం రోజుల్లో లబ్దిదారులకు అందజేయాలన్నారు. పల్నాడు జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలన్నారు. ఎక్కువ మంది లబ్దిదారులకు రుణాలు అందేలా చూడాలని జేసి సూరజ్‌గనోరే ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రంగు రాళ్ళకోసం వచ్చి ప్రాణాలు కోల్పోయిన మహిళ

**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు కొండలలో రంగు రాళ్ళు వెతుకుటకు వచ్చి మహిళ మృతి చెందిన సంఘటన వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించి ఎస్సై వి బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి మండలం బేతపూడి గ్రామానికి చెందిన పంజాల పోతురాజు మరియు కర్నాటి నాగేంద్రం(60) ఇరువురు టీవిఎస్ స్కూటిపై శుక్రవారం కొండవీడు కొండలకు వచ్చి సాయంత్ర సమయంలో కూర్చొని నీరు త్రాగు తున్న సమయంలో ఒక్కసారిగా ముందుకు పడిపోయి మృతి చెందటం జరిగిందని, వెంటనే వెంట వచ్చిన పంజా పోతురాజు ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు తెలపటం వారు వచ్చి విషయాన్ని నల్లపాడు పోలీసులకు సమాచారం ఇవ్వటంతో వారు సంఘటనా స్ధలంకు వచ్చి పరిశీలించి సంఘటన ప్రాంతం యడ్లపాడు మండలంలో ఉందికాబట్టి అక్కడికి వెళ్లమని తెలపటంతో వారు వచ్చి వివరం తెలపగా సిబ్బందితో వెళ్లి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి మృతు రాలిని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టమ్ కొరకు తరలించటం జరిగిందన్నారు. వర్షం పడితే రంగురాళ్లు దొరుకుతాయి అన్న మృతు రాలి కొడుకు చూపిన వీడియో అధారంగా ఇరువురు ఇక్కడికి రావటం జరిగిందని తెలిపారన్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేసుకొని దర్యాప్తు నిర్వహించుతున్నామని ఎస్సై తెలిపారు.



## నాడు-నేడు నిధుల దుర్వినియోగంపై విచారణ జరుపుతాం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన నాడు-నేడు నిధుల దుర్వినియోగంపై విచారణ జరుపుతామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన మెగె పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా



పాల్గొని ప్రసంగించారు. పాఠశాలల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వీలైనంత త్వరలో పూర్తి చేస్తామన్నారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అందరి సహకారం అవసరమన్నారు. ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు.తల్లిదండ్రులు పిల్లల నడవడిక, నైతికత, క్రమశిక్షణలపై దృష్టి ఉంచాలన్నారు. సామాన్య మధ్య తరగతి ప్రజలు పిల్లల చదువుల కోసం ఎక్కువ ఖర్చు చేయడానికి వెనుకాడడం లేదన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల పర్యవేక్షణ తగ్గిందన్నారు. ఉపాధ్యాయులు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి మంచి విద్యను అందించాలన్నారు. విద్యాశాఖా మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు స్వీకరించాక మొట్ట మొదటిగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యతను పెంచడానికి ఇది ఒక వేదికగా నిలుస్తుందన్నారు. మాతృభాషకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చే విధంగా తల్లిదండ్రులు చూడాలన్నారు. ఇంగ్లీషుకు ప్రాధాన్య మివ్వడం వల్ల తెలుగులో చదివేందుకు పిల్లలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నట్లు విద్యావేత్తలు గుర్తించారన్నారు. ఆడపిల్లలు తమకు ఎదురైన సమస్యలను తల్లిదండ్రులకు నిర్భయంగా చెప్పాలన్నారు. పిల్లలు సెల్‌పోన్ల వినియోగంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. పిల్లలను సెల్‌పోన్లకు ఎంత దూరంగా ఉంచితే అంత మంచిదన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు విద్యార్థులను దండిస్తే దాన్ని తల్లిదండ్రులు బూతద్దంలో చూడవద్దన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు దండించినా, ఎన్నడూ తన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై తగాదాకు వెళ్ళలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాత్రమే ఉపాధ్యాయులు దండిస్తారన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. పిల్లలను మరీ సుకుమారంగా పెంచడం కూడా భావ్యం కాదన్నారు. పిల్లలకు కూడా బాధ్యత తెలిసేవిధంగా తల్లిదండ్రులు గైడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలీల, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, అర్బన్ సిఐ కేశన రవికిరణ్, ఆకుల సాంబశివరావు, పఠాన్ అహమ్మద్ ఖాన్, పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, యన్నం నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలి

**దుర్గి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను పరిశీలించుకోవాలని తహశీల్దారు ఫణీంద్రకుమార్ తెలిపారు. ఓటు హక్కు కోసం గత నెల 6వ తేదీ వరకు వచ్చిన ధరఖాస్తులను విచారించి అర్హత కలిగిన అర్జీదారులను డ్రాఫ్ట్ జాబితా నందు ఓటర్లుగా చేర్చటమైనదన్నారు. ఆ జాబితాను పరిశీలించుకొని జాబితాపై అభ్యంతరాలుంటే ఫారం-7, సవరణ కొరకు అయితే ఫారం-8, ఓటర్ల నమోదు కొరకు ఫారం-18 నందు ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ధరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 9వ తేదీ చివరితేదీ అన్నారు. ఈ అవకాశాన్ని డిగ్రీ అర్హత కలిగి నవంబర్ 1-2021లోపు డిగ్రీ పట్టా పొందిన ఓటర్లు జాబితాలో ఓటరుగా నమోదు కానటువంటి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## ఘనంగా తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల సమావేశం

**దుర్గి, డిసెంబర్ 07, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో శనివారం పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఘనంగా జరిగాయి. పాఠశాలల్లో ఒక పండుగ వాతావరణంలో పేరెంట్స్ టీచర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజతనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా ప్రోత్సహించాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేసినప్పుడే సత్ఫలితాలు సాధించవచ్చన్నారు. పాఠశాలల అభివృద్ధికి విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్యను అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చర్చించుకోవటానికి టీచర్స్ పేరెంట్స్ సమావేశం సరైన వేదికన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగు పరచటానికి ఎంతో దోహద పడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు, విద్యా ప్రమాణాలస్థాయిను పెంచేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాలలోని జరిగిన పోటీల విజేతలకు బహుమతులను అందించారు. తల్లిదండ్రులకు కూడా పోటీలను నిర్వహించి విద్యార్థులతో కలసి తల్లిదండ్రులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తంబూజిరావు, యంపిడిఒ శివ ప్రసాద్, తహశీల్దారు ఫణీంద్రకుమార్, యంఈఒ బెంజిమెన్, కస్తూరిబా పాఠశాల యస్.ఒ ఆకుల ఆశాజ్యోతి, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరమ్మ, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, పలుచూరి సుబ్బారావు, రుద్రాలరవి, జక్కా కొండలు, శీలం గాలయ్య, వెలిదండి శ్రీనివాసరరావు, కటకం భవన్నారాయణ, పాఠశాలల యస్‌యంసి చైర్మన్లు, గ్రామ సర్పంచులు విద్యార్థుల తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాకు అంతరాయం

**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో త్రాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 8వ తేదీ ఆదివారం పట్టణంలోని 5వ వార్డు నుండి 9వ వార్డు వరకు, 11వ వార్డు నుండి 14వ వార్డు వరకు, 19వ వార్డు నుండి 24వ వార్డు వరకు మంచినీటి సరఫరా ఉండదన్నారు. ప్రజలు ముందుగానే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ షమ్మీ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని కలిగి ఉండాలి

### -ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ

**శావల్యాపురం,డిసెంబర్7,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని పోట్లూరు గ్రామంలోని జెడ్పి స్కూల్ నందు జరిగిన విద్యార్థి తల్లిదండ్రులు-టీచర్ల మీటింగ్ సమావేశానికి జీ.వీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రగతి నివేదికలు పరిశీలించి తల్లిదండ్రులతో ముచ్చటించారు. విద్యార్థులు



క్రమశిక్షణతో తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి లక్ష్యాలు నిర్దేంచుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల ఉన్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి లోకేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదంగా పేరెంట్,టీచర్స్ సమావేశాలు

**నూజెండ్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పేరెంట్-టీచర్స్ సమావేశాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో శనివారం ఘనంగా జరిగాయి. నూజెండ్ల మండల స్పెషలాఫీసర్ వరద సుబ్బారావు జంగాలపల్లి ఎంపియుపిఎస్ పాఠశాల నందు, మండల రెవిన్యూ అధికారి రమేష్ ఉప్పలపాడు స్కూల్ నందు, ఎంఈవో రవిచంద్ర ఐనవోలు ఎంపిపి స్కూల్ నందు జరిగిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. అలాగే జెడ్పిటిసి సుబ్బులు రామయ్య, ఎంపిపి జయరామరెడ్డి, సర్పంచ్ వీంరాస్వామి, ఎస్ఎంసి ఛైర్మన్ ఎం. శ్రీను, సభ్యులు అరిగేలకుమార్, మంజుల, గంగినేని ఆంజనేయులు, గంగినేని బాబు, గంగినేని రాఘవ, యెండ్లూరి వీరయ్య, లగడపాటి సూరిబాబు, ఆయా స్కూళ్ల నందు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## 9న నూజెండ్లలో ప్రజాదర్బార్

**నూజెండ్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ నెల 9న మండలకేంద్రమైన నూజెండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని క్యాంపు కార్యాలయ వర్గాలు శనివారం వెల్లడించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే జీ.వీకి సమస్యలు ఉంటే తెలియపర్చి సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నూజెండ్ల మండల ఎంపిడివో ఉమాదేవి ప్రజాదర్బార్ వివరాలు తెలియజేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నందు ఎమ్మెల్యే జీ.వీ వినతిపత్రాలు స్వీకరిస్తారని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.



## ఐసిడిఎస్ పరిధిలోని ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**వినుకొండ,డిసెంబర్7,ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడిపివో అనురాధ తెలిపారు. ఈ మేరకు ఖాళీల వివరాలు వెల్లడించారు. వినుకొండ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు-3, సహాయకులు 13, వినుకొండ రూరల్ నడిగడ్డ అంగన్‌వాడీ కార్యకర్త ఎస్సీ1, వెంకుపాలెం సహాయకులు ఓసి జనరల్1, నూజెండ్ల తిమ్మాపురం ఓసి జనరల్ 1, హసన్‌నాయుడుపాలెం ఓసి జనరల్, పిట్టబండ బీసీ 1, దొండపాడు ఓసి 1, శావల్యాపురం చిన్న కంచర్ల సహాయకులు ఓసి , శావల్యాపురం సహాయకులు ఎస్టీ 1, నూజెండ్ల మండల పువ్వాడ ఎస్సీ 2, చింతలచెరువు ఓసి1, రవ్వారం సహాయకులు ఓసి 1, పాత జెడ్డావారిపాలెం, భూమాయపాలెం ఓసి 1, మొత్తం 16 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 18 వరకు గడువు ఉందని చెప్పారు.

## ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

**కొల్లూరు, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరులోని జిల్లా పరిషత్ బాలుర






ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగపాప అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలన్నీ సవరించి పేదవాడికి కార్పోరేటు స్కూలను మించి నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఖర్చు పెడుతున్న నిధులు సద్వినియోగం అవుతున్నాయా లేదా అనే విషయాలన్నీ ప్రతి పేరెంట్స్ స్టూడెంట్స్ టీచర్స్ తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారని ఆయన అన్నారు. స్కూలు పిల్లలు ఎలా చదువుతున్నారు ఎంత క్రమ శిక్షణతో ఉన్నారు అనే విషయాలు తల్లిదండ్రులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. గతంలో ప్రభుత్వ స్కూల్లో చదివిన వారు పెద్ద పెద్ద డాక్టర్లు, ఐఏఎస్, ఐపీఎస్ ప్రభుత్వ ఉద్యోగస్తులు అయ్యారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కార్పోరేట్ స్కూల్లో కాకుండా ప్రభుత్వ స్కూల్లో చదివించాలని ఆయన అన్నారు. అనంతరం మధ్యాహ్నం భోజనం క్వాలిటీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, ఎంపీపీ కమ్మెల నాంచారమ్మ, సర్పంచ్ రమావత్ విజయ్, ఎంఈవోలు వెంకటేశ్వర్లు, జ్యోతి, కొల్లూరు గ్రామ పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ దూళిపూడి కృష్ణ, పాఠశాల కమిటీ ఛైర్మన్ కె.తులామన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు, ప్రజలకు మధ్య మంచి సంబంధాలు ఉండాలి : డిఎస్పీ

**బెల్లంకొండ, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** పోలీసులు - ప్రజలకు మధ్య మంచి సంబంధాలు ఉండాలని, స్నేహపూర్వ సంబంధాలు ఉంటేనే ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌కి వస్తారని సత్తెనపల్లి డిఎస్పీ హనుమంతరావు సిబ్బందికి



సూచించారు. శనివారం ఆయన బెల్లంకొండ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్పీ హనుమంతరావు పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అంతేకాకుండా ప్రతి పిటీషన్‌కి భద్రంగా జాగ్రత్త పడాలన్నారు. అలాగే స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండలంలో క్రైం రేటు పూర్తిగా అదుపులో ఉంచాలని ఎస్.ఐ. ప్రవీణ్ కి సూచించారు. కార్యక్రమంలో సి.ఐ. సురేష్, ఎస్.ఐ. ప్రవీణ్, కానిస్టేబుల్ రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య తరగని సంపద : పిసి కమిటీ ఛైర్మన్

**అమరావతి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** విద్య తరగని సంపద అని రామకృష్ణ హిందూ హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ అన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ మీరాక్షిరాజు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి పది మందికి ఆసరాగా నిలబడాలన్నారు. అలాగే కన్న తల్లిదండ్రులకు మంచి పేరు



ప్రతిష్ఠలు తీసుకురావాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చెడు వెసనాలకు బానిసలు కావద్దన్నారు. ప్రతి పాఠశాల దేవాలయంతో సమానమన్నారు. తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విద్యా కమిటీ ఛైర్మన్ సహకారంతో పాటు మాగులూరి ఫౌండేషన్ సహకారం అందించింది. ఈ కార్యక్రమంలో మాజేటి సీతా రామాంజనేయులు, వీరాస్వామి, వెంకటేశ్వరరావు, గోపికృష్ణ, పద్మశ్రీ, శాంతకుమారి, అనురాధ, ఝాన్సీరాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో కిట కిటలాడిన గురుకుల పాఠశాల





**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కిటకిట లాడింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రభాకరరావు మాట్లాడుతూ పాఠశాలను పూర్వ వైభవం తీసుకు వచ్చేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేస్తున్నారని, గతంలో జరిగిన కొన్ని తప్పులు కారణంగా కొంత ప్రతిష్ట దెబ్బతిన్న మాట వాస్తవమని, నేడు పాఠశాలలోని అందరూ ఉపాధ్యాయులు కొత్తవారిని నియమించటం జరిగిందని, ఎక్కడా ఎటువంటి లోటు పాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల పనితీరు నేడు బాగుందని, అయితే పాఠశాలకు రావాలంటే కనీసం నడక మార్గంకూడా సరిగా లేదని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరటం జరిగింది. దీనిపై ఆయన వివరణ ఇస్తూ గత మాసంలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చేయటం జరిగిందని, త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టటం జరుగుతుందని, సంబంధిత నిర్వాహకులు తెలిపారన్నారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడ కార్యక్రమాలు ఏర్పాటుచేసి వారిచేత ఆడించటం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎమ్‌సీ ఛైర్మన్ ప్రతాప్, వైస్‌ఛైర్మన్ సుశీలమ్మ, గ్రామ స్థాయి టీడీపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూలు మిల్లును పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ

**యడ్లపాడు, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో ఉన్న శ్రీ అనంత లక్ష్మీ నూలు మిల్లును శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అనంత లక్ష్మీ నూలు మిల్లు నిర్వాహకులు సామినేని కోటేశ్వరరావు, ఈడి సామినేని ఫణికుమార్ వారి ఇరువురుకు ఘనంగాస్వాగతం పలికారు. అనంతరం మిల్లులో నిర్వహించే కార్యకలాపాలు ఏవిధంగా ప్రత్తి నుండి దారం తయారు వస్తుంది అనే అంశాలను వారిని అడిగి తెలుసుకొని ప్రత్యక్షంగా యంత్రాలను పరిశీలించారు.



మిల్లు సామర్థ్యం ఎంతమంది జీవనోపాధి పొందుతున్నారు అనే అంశాలను అడిగి తెల్సుకున్నారు. తదుపరి చిలకలూరిపేట ప్రాంతము మద్దిరాల గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న గుంటూరు టెక్స్‌టైల్ పార్కు కు సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని, త్వరలో వాటికి సంబంధించిన ఉన్నత స్థాయి సమావేశంలో తెలియజేయాలని కోరటం జరిగిందని మిల్లు నిర్వాహకులు సామినేని కోటేశ్వరరావు తెలిపారు.

## మహిళలపై అమానుష దాడులు : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మహిళలను సైతం వదలకుండా వారిపై సైతం అమానుష దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కర్లకుంట గ్రామంలో టీడీపి వర్గీయుల చేతిలో దాడికి గురైన అంగన్‌వాడీ టీచర్ దారవనేని విజయలక్ష్మి, దారవనేని అక్కయ్యలను మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్ పై చెప్పుతో దాడి చేసి కొట్టిన టిడిపి నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలన్నారు. మూడు నెలలుగా అంగన్‌వాడీ టీచర్‌ను రాజీనామా చేయాలని చిత్రహింసలు పెడుతున్నారని, మానసికంగా వేధిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌లకు ఆడ బిడ్డలు ఉన్నారని, ఒక మహిళను చిత్రహింసలు పెడుతుంటే చూస్తూ ఉంటారా అని ప్రశ్నించారు. 65 సంవత్సరాల వయస్సు ఉన్న దారవనేని అక్కయ్యపై దాడి చేశారన్నారు. బైపాస్ సర్జరీ ఆపరేషన్ చేయించుకున్న ఆయనపై అమానుష దాడి చేసిన టిడిపి నాయకులను కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** వేణుగోపాలస్వామి కళ్యాణ మండపంలో వేంచేసియున్న వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు. హాజరైన భక్తులకు దేవాలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## గోరంట్ల గ్రామంలో సభ్యత్వ నమోదు



**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని గోరంట్ల గ్రామంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పాకాలపాడు సొసైటీ అధ్యక్షులు కె.సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కె.శ్రీనివాసరావు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాలతో విజయవంతంగా నియోజకవర్గంలో సభ్యత్వ నమోదును చేస్తున్నట్లు యువనాయకులు కన్నా నాగరాజు తెలియజేశారు.

## పాఠశాలకు స్టీల్ వాటర్ ట్యాంకు బహూకరణ



**సత్తెనపల్లి, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** కన్నా రంగయ్య ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న ఉచిత సుకృత మంచినీటి సరఫరాకు 250 లీటర్ల స్టీల్ వాటర్ ట్యాంకును దాతలు సరస్వతీ శిశుమందిర్‌కు శనివారం అందజేశారు. పెద్దింటి వెంకటేశ్వర్లు, అనుమోలు జయరాం, జానీబాబు, స్వామి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. పాఠశాల హెచ్ఎం మన్నవ ధనలక్ష్మి, సమితి సభ్యులు దేవాశెట్టి రవికుమార్‌లు మంచినీటి ట్యాంకును అందించారు. ప్రతి రోజూ 250 లీటర్ల మంచినీటిని ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, స్టాలిన్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**నకరికల్లు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని దేవరం గ్రామంలో గల మోడల్‌స్కూల్‌లో మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల ప్రత్యేక అధికారి బాలునాయక్, మండల ఎంపిడిఓ, ఎంఈఓలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆదర్శవంతంగా ఉండాలన్నారు. మంచి ప్రవర్తనతో మెలగాలన్నారు. తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జేసీకి రైతు సంఘం వినతి



**రొంపిచర్ల, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ రైతు సంఘం నాయకులు శనివారం జేసీ సూరజ్ గనోరేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉలవలపూడి రాము, కాసా రాంబాబులు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో బ్రోకర్లు రైతులను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ ధరకు రైతులు ధాన్యాన్ని విక్రయిస్తున్నారని తెలిపారు. గత ఏడాది ప్రభుత్వం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి ధాన్యం బస్తాను రూ.2200లకు కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. దళారుల నుండి రైతులను కాపాడాలని వారు జేసీ సూరజ్‌ను కోరారు.

# రెవెన్యూ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** గత ప్రభుత్వాలపై ప్రజలు విరక్తి చెంది కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతో అధికారాన్ని కట్టబెట్టారని....ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే ఈ ప్రభుత్వం లక్ష్యమని....ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే వ్యవసాయంలో ఖర్చులు అధికమై...పంట చేతికొస్తుందో లేదోనన్న భయాందోళనలో రైతన్నలు ఉన్నారని, అలాంటి రైతన్నలకు అధికారులు చేయూతనివ్వాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా వ్యవహరించడం భావ్యం కాదన్నారు. రైతు వద్ద ఉన్న ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే అడిగారు. అందుకు అధికారులు నీళ్ళు నమిలారు. దీంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయాల్సి వచ్చింది. ప్రజలకు, రైతులకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటి వరకు ఏ మేరకు ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ప్రతి రోజు ఏ కొనుగోలు కేంద్రం ద్వారా ఏ మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామో చెప్పాలని ఎమ్మెల్యే సీఎస్‌డీటిని అడిగారు. అందుకు



సీఎస్‌డీటీ చేతులెత్తేశారు. అసలు కొనుగోలు కేంద్రాలకు ఇన్‌ఛార్జిలు ఎవరు..? ఎవరెవరిని ఏ కొనుగోలు కేంద్రం వద్ద నియమించారో చెప్పాలన్నారు. అందుకు అధికారుల వద్ద నుంచి సరైన సామాధానం రాకపోవడంతో ఈ విధంగా ఐతే అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అధికారులు ఒకరి మీద ఒకరు చెప్పుకోవడం కాదు..? రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఏ కొనుగోలు కేంద్రం ద్వారా ఏ మేరకు ధాన్యం కొనుగోలు చేశారో చెప్పాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లకు కాదు అధికారులు సేవ చేయాల్సింది. నిజమైన రైతులకు సేవ చేసే విధంగా అధికారులు ఆలోచన చేయాలన్నారు. అధికారులు రైతన్నల వద్దకు వెళ్ళి వారు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకునేవిధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. రైతులు వారి ఇష్టానుసారం ధాన్యం విక్రయించుకుంటారని, ఐతే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా కల్పిస్తున్న గిట్టుబాటు ధరను రైతులకు తెలియజేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతుందా..?లేదా..? కొనుగోలులో ఏమైనా అవకతవకలు జరుగు తున్నాయా..? అనే విషయాలను తెలుసుకోవాలన్నారు. అసలు కొనుగోలు కేంద్రాలకు అధికారులు వెళ్తున్నప్పుడు అక్కడ జరుగు తున్న తీరు ఎలా అర్థమవుతుందని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందన్నారు. ఇది మంచి ప్రభుత్వమని ఇప్పటికే ప్రజలు విశ్వసించారన్నారు. నియోజకవర్గం మొత్తం చూడాల్సిన బాధ్యత సీఎస్‌డిటీపై ఉందని, అదేవిధంగా సిబ్బందితో సక్రమంగా పనిచేయించాల్సిన బాధ్యత తహశీల్దార్‌పై ఉందన్న విషయాన్ని గుర్తించాలన్నారు.

## మాదక ద్రవ్యాలు జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేస్తాయి : డిఎస్పీ వెంకటరమణ

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాలు జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేస్తాయని డిఎస్పీ వెంకటరమణ అన్నారు. శనివారం స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.



ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ మత్తు పదార్థాలతో సమాజంలో కుటుంబం గౌరవం కోల్పోతుందన్నారు. డ్రగ్స్‌కు అలవాటుపడిన వారు కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తారని, కోపంగా, దురుసుగా ప్రవర్తిస్తారన్నారు. మత్తులో విచక్షణ కోల్పోయి తమ జీవితాలతో పాటు కుటుంబసభ్యుల జీవితాలను అంధకారం చేస్తారని డిఎస్పీ వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. సుభాషిణి, ఎస్.ఐ. లేఖ ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణంలో పర్యటించిన ఆర్డీవో, ఎమ్మెల్యే

**నరసరావుపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో శనివారం మున్సిపల్



ప్రత్యేక అధికారి ఆర్డీవో మధులత, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. నాల్గవ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమంలో వారు పాల్గొని పారిశుధ్య కార్మికులతో, స్థానికులతో మాట్లాడారు. ఆర్డీవో మధులత మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణం కోసం వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తప్పనిసరిగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతి రోజూ శానిటేషన్ డ్రైవ్‌లో వ్యక్తిగతంగా తామే పాల్గొంటున్నామన్నారు. అధికారులు, సిబ్బంది చేసే ప్రయత్నానికి పట్టణ ప్రజలు తమ సహకారాన్ని అందించాలని కోరారు. ఇష్టానుసారంగా క్యారీబ్యాగులు, కొబ్బరిబొండాలు వంటి వాటిని రోడ్లపై, కాలువలలో పడవేయవద్దని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

**మాచర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు వేయాలని విద్యాకమిటీ ఛైర్మన్ దుర్గ అన్నారు. పట్టణంలోని 9వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం శాంతారావు మాట్లాడుతూ పిల్లల ప్రగతిని తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యార్థుల ప్రగతి గురించి



తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

**పిడుగురాళ్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండలంలోని గుత్తికొండలో సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ గుండ్లపల్లి ఆధ్వర్యాన ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా టెక్నికల్ ఉద్యానవన అధికారి అశోక్‌రెడ్డి ఉద్యానవన పథకాలను రైతులకు వివరించారు. ఆయిల్‌ఫామ్ మొక్కలు వేసే అధికారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే మిర్చిని ఆశించే పలు తెగుళ్లను, నష్టాలను, నివారణ చర్యలను



రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లాంఫారం గుంటూరు శాస్త్రవేత్త రజని, పిడుగురాళ్ల ఉద్యానవన అధికారి మోహన్, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి మస్తాన్, వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల,తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం

**గురజాల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌసియాబేగం పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలోని పరిస్థితులపై ఉపాధ్యాయుడు నరసింహారావు ఏకపాత్రాభినయ





ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నీలిమా, ఎస్ఎంసీ ఛైర్మన్ కోటేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన మీటింగ్‌లో మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, యాగంటి రామారావు, జనసేన నేత కటకం అంకారావు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్వోలు బాధ్యతగా వ్యవహరించాలి

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

**పొన్నూరు, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** విఆర్వోలు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు జవాబుదారిగా ఉండాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన విఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను అర్హులకు చేరవేయడంలో అలసత్వం వహించవద్దన్నారు. ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని, ఆ విషయాన్ని రైతులకు తెలియజేసి





వారిలో ఉత్సాహాన్ని నింపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. విఆర్వోలు తమకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల పరిధిలో రైతులను చైతన్యం చేయాలన్నారు. సమావేశంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ నాయకుడు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాయి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రామారావు విఆర్వోలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రగతే ధ్యేయం కావాలి: ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రగతే ధ్యేయం కావాలని మాచర్ల ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల్లో జరిగిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు. మెరుగైన వసతులు కల్పించి పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 45 వేల పాఠశాలల్లో కోటి మంది పిల్లలు పాల్గొనేలా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత నూరు శాతం పెరిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు ముందుండేలా చూడాలన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాలకు బానిసలు కావద్దంటూ కరపత్రాలను విడుదల చేశారు. విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటుపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, తెదేపా నాయకులు యెనుముల కేశవరెడ్డి, మాచర్ల పురపాలక సంఘ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, కమిషనర్ డి.వేణుబాబు, నియోజకవర్గ ఎస్టీ అధ్యక్షులు బాణావత్ వజ్రంనాయక్, పాఠశాల ఛైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రుల ,ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**విజయపురిసౌత్, డిసెంబరు 7 ప్రభాతవార్త:** తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం స్థానిక క్యాంప్-1, 2, పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు పాఠశాలల్లో శనివారం ఘనంగా జరిగింది. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు పిల్లల బంగారు భవిష్యత్తు, బడివైపు ఒక అడుగు అనే నినాదంతో విజయపురిసౌత్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన తెదేపా నాయకులు బసివిరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు



చూడాలన్నారు. విద్య ద్వారానే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రతి టీచర్, ప్రతితల్లిదండ్రి విద్యార్థి బంగారు భవిష్యత్తు కోసం ఎంతగానో శ్రమిస్తారన్నారు. వారి కష్టాన్ని గుర్తెరిగి విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. క్యాంపు-2 పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముగ్గుల పోటీలు, విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్‌లు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల లక్ష్యం

**కారంపూడి, డిసెంబరు 7 ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాల్సిన అవసరం తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై



ఉందని సీఐ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని పలు పాఠశాలల్లో మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు జరిగాయి. బాలయోగి గురుకులం, బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, పెద్దకొదమగుండ్ల, చినకొదమగుండ్ల పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 వేల పాఠశాల్లో కోటి మంది విద్యార్థులతో విద్యాశాఖ నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 70 నుంచి 100 శాతానికి పెరిగేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ చూపాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండేలా చూడాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. ఆదర్శ పాఠశాలలో ప్రత్యేకాధికారి సిద్ధలింగమూర్తి మనబడి మాసపత్రిక ఆవిష్కరించారు. బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు, తాడాటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఛార్జి ఈఓపీఆర్డీ కసిన్యానాయక్, ఎంఈఓ రవికుమార్, తెదేపా నాయకులు పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, గోరంట్ల నాగేశ్వరరావు, తుపాకుల చినరత్తయ్య, షేక్ మొద్దీన్‌సా, బాలునాయక్, అప్పారావు, శ్రీనివాసరావు, తండా మస్తాన్ జాని, కటికల బాలకృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులు

**పిట్టలవానిపాలెం,నవంబర్07,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యతుకు బాటలు వేసే దిశగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమమును శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వరనయంలో బాపట్ల పట్టణం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మానవ వనరుల శాఖమంత్రి నారా లోకేష్ ప్రారంభించటం మన బాపట్ల కు ఎంతో గర్వకారణం అని పిట్టటవానిపాలెం మండల



తెలుగు మహిళా అధ్యక్షులు గ్లోరి యూనెట్ సౌపాటి అన్నారు. శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మీద ఉన్న నమ్మకం అని ఇప్పటి వరకు ఉపాధ్యాయులు ,విద్యార్థుల సంబంధంకే విద్యా వ్యవస్థలో ప్రాధాన్యత ఉండేది.ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటుగా ప్రాధాన్యతను గుర్తించి విద్యార్థి యొక్క ప్రతి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బాగంగా సంగుపాలెం మండల ప్రజా పరిషత్ పాఠశాల యందు ఈ మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ని ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవటం జరిగిందన్నారు.ఇదే సమయంలో విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి కుమారీ,స్కూలు విద్యా కమిటీ ఛైర్మన్ తోడేటి నెహెమ్యా మరియు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుహక్కు నమోదు చివరితేది

**గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు అనుసరించి ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలోని కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని అన్ని జిల్లాల్లోని తహసీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉందని, ప్రజలు సదరు జాబితాను పరిశీలించుకొని అభ్యంతరాలుంటే ఫారం 7లో, సవరణ కొరకు ఫారం 8, ఓటు నమోదు కొరకు ఫారం 18దరఖాస్తు చేసుకోవచ్చుని,దరఖాస్తులు స్వీకరించడానికి చివరితేది డిసెంబర్ 9అని తెలియజేశారు. ఈ అవకాశాన్ని డిగ్రీ అర్హత కలిగి 01-11-2021లోపు డిగ్రీ పట్టాను పొంది ఓటరు లిస్టులో ఓటరుగా నమోదుకానటువంటి ప్రతి ఒక్కరూ వినియోగించుకొవాల్సిందిగా తెలియజేశారు.

# ఈ నెల 12న 'ఎస్‌డిటి18' గ్లింప్స్, టైటిల్ రిలీజ్

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ విరూపాక్ష, బ్రో బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఎస్‌డిటి18 చేస్తున్నారు. డెబ్యూటెంట్ రోహిత్ కెపి ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మేకర్స్ లేటెస్ట్‌గా ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. డిసెంబర్ 12న ఎస్‌డిటి18 టైటిల్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన ఎస్‌డిటి18 ఇంట్రూడ్ ఇన్‌టు ది వరల్డ్ ఆఫ్ ఆర్కాడీ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఓ అద్భుతమైన ప్రపంచాన్ని క్రియేట్ చేయడంలో ప్రొడక్షన్ టీమ్ డెడికేషన్‌ని ఈ వీడియో ప్రజెంట్ చేసింది. ఎస్‌డిటి18లో సాయి దుర్గ తేజ్ మునుపెన్నడూ చేయని పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో నటిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మి ఈ హైఆక్టేన్, పీరియడ్‌యాక్షన్ డ్రామాలో సాయి దుర్గ తేజ్ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. సెన్సేషనల్ కంపోజర్ బి. అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందించనున్నారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా విడుదల కానుంది. తారాగణం: సాయి దుర్గ తేజ్, ఐశ్వర్య లక్ష్మి, జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్, అనన్య నాగళ్ల సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రోహిత్ కె.పి నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ మ్యూజిక్: బి. అజనీష్ లోక్‌నాథ్ పీఆర్వో: వంశీ శేఖర్.



# యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్

హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరగనున్న యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ శుక్రవారం సాయంత్రం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని ప్రసాద్ లాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో ఈ నెల 15వ తేదీ వరకు ఈ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా యూరప్ లోని 24 దేశాలకు చెందిన 24 అవార్డు చిత్రాలను షెడ్యూల్ ప్రకారం ప్రదర్శిస్తారు. ఫ్రెంచ్ చిత్రం జిమ్స్ స్టోరీని ప్రారంభ చిత్రంగా ప్రదర్శించారు. కాగా ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి సినీరంగంతో పాటు పలువురు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఫిలిం క్లబ్ అధ్యక్షుడు కె.వి.రావు మాట్లాడుతూ, హైదరాబాద్ నగర ప్రజలకు దేశ, విదేశ అత్యుత్తమ చిత్రాలను సదాశయంతో 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ క్లబ్ ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి, ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహిస్తూనే ఉన్నదని అన్నారు. శ్రీ సారధి స్టూడియోస్ సుదీర్ఘమైన సహకారం అందించడం వల్లనే క్లబ్ మనుగడ సాధ్యమైందని చెప్పారు. 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ న్యూఢిల్లీ, కోల్ కటా తర్వాత హైదరాబాద్ లోనే జరుగుతుండటం, దానిని మా క్లబ్ నిర్వహిస్తుండటం ఓ విశేషమని అన్నారు. హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, మనదేశంలో పేరున్న అతికొద్ది ప్రైవేట్ ఫిల్మ్ సొసైటీలలో, హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ఒకటని అన్నారు. తాము చేసిన అనేక ఫెస్టివల్స్ సినీ ప్రియులను ఎంతగానో అలరించాయని, కొన్ని గొప్ప మైలురాళ్లు కూడా తమ క్లబ్ సొంతమని అన్నారు. తమ ప్రయాణం ఇలానే కొనసాగుతుందని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, ఫిల్మ్ ఫెస్టివల్స్‌ను రెగ్యులర్‌గా నిర్వహించేందుకు సినీ రంగంతో పాటు ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకమని అన్నారు. తప్పకుండా ఫిలిం ఛాంబర్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ దృష్టికి తీసుకుని వెళ్లి, తద్వారా ప్రభుత్వ సహకారాన్ని కూడా కోరే ప్రయత్నం చేస్తామని అన్నారు. హైదరాబాద్ వేదికగా రెండేళ్లకు ఒకసారి జరిగే చిల్డ్రన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ కూడా తిరిగి యథావిధిగా జరుగుతుందన్నారు.



# తొలిరోజే 'పుష్ప2' కలెక్షన్ రూ.294 కోట్లు

బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించిన పుష్ప 2 సినిమా ప్రపంచమంతా హాట్ టాపిక్‌గా మారింది. భారత దేశ సినీ చరిత్రలోనే ఎన్నడూ లేనంత భారీ కలెక్షన్స్‌తో మరో కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పటికీ 2022లో విడుదలైన ఆర్ఆర్ఆర్ మొదటి రోజు గ్రాస్ కలెక్షన్స్ 233కోట్లు కాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 ఈ రికార్డును మార్చి వేసింది. మొదటి రోజే 294గ్రాస్ కలెక్షన్స్‌తో కొత్త రికార్డు సృష్టించింది. గత రికార్డులు అన్నింటినీ తిరగరాస్తూ సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాగా నిలిచింది. నైజంలో ఆర్ఆర్ఆర్ చిత్రం మొదటి రోజు 23 కోట్లు కలెక్ట్ చేయగా అల్లు అర్జున్ పుష్ప 2 చిత్రం 30 కోట్లు కలెక్ట్ చేస్తూ నైజాం రికార్డు కూడా తిరగరాస్తూ ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. అదేవిధంగా హిందీలో ఎన్న దూలేని విధంగా టాప్ సినిమాగా రికార్డు సృష్టించింది. మొదటి రోజు 72 కోట్ల కలెక్షన్స్‌తో హిందీ సినిమా చరిత్రలోనే నూతన రికార్డ్ క్రియేట్ చేసింది. డే వన్ రికార్డులో అల్ టైం రికార్డ్‌ను క్రియేట్ చేసింది. పుష్ప 2 సినిమా బ్లాక్ బస్టర్ హిట్ మాత్రమే కాదు, తెలుగు వారి కీర్తి కూడా పెంచే స్థాయిలో భారీ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది.



కీర్తి సురేష్ నయా లుక్



# రెడ్ డ్రెస్‌లో అలరిస్తున్న నభా నటేష్

నన్ను దోచు కుందువటే సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. ఈ అమ్మడు తెలుగులో ఆ తర్వాత పలు సినిమాల్లో నటించింది. మొదటి సినిమాతో నటిగా మంచి పేరు సొంతం చేసుకున్న నభా ఆ తర్వాత సినిమాల్లో అందాల ఆరబోత చేయడం ద్వారా గ్లామర్‌తో మెప్పించింది. మొత్తానికి ఈ అమ్మడు టాలీవుడ్‌లో మంచి కమర్షియల్ హీరోయిన్‌గా నిలిచింది. ఈ అమ్మడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో చేసిన ఇస్మార్ట్ శంకర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో మరింతగా పాపులారిటీ సొంతం చేసుకుంది. కానీ కరోనా వల్ల ఆ సినిమా హిట్‌ను నభా క్యాష్ చేసుకుని మరిన్ని ఆఫర్లు దక్కించుకోవడంలో విఫలం అయ్యింది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించని నభా నటేష్ మళ్లీ బిజీ అయ్యింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ఈ యేడాది డార్లింగ్ అనే వెబ్ కంటెంట్‌తో ఓటీటీద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన నభా నటేష్ వచ్చే యేడాదిలో రెండు, మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలున్నాయి. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడు సినిమా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రెగ్యులర్‌గా ఈ అమ్మడు అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూఉంటుంది. అందాల నభా నటేష్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెడ్‌డ్రెస్‌లో నభా థైస్ అందాలను చూపిస్తూ క్లీ వేజ్ షోతో మతి పోగొడుతోంది. కవ్వించే ఆ చూపులకు ఎంతటి వారు అయినా మతి పోయి కింద పడిపోవాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉన్నారు. సోషల్‌మీడియాలో మరోసారి ముద్దుగుమ్మ నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ కావడం జరిగింది. ఇంతటి అందగత్తెకు ఆఫర్లు ఆశించిన స్థాయిలో రాకపోవడం విడ్డూరంగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విజయవాడలో మనదేశం కోసం ప్రత్యేక వేడుక తెలుగులో ఇప్పటి వరకు నభా నటేష్ నన్ను దోచుకుందువటే, అదుగో, ఇస్మార్ట్ శంకర్, డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడుఅదుర్స్, మ్యాస్ట్రో సినిమాలు చేసింది. ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న స్వయంభూ సినిమాలోనూ నభా నటేష్ హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో ఈమెకు నటిగా, అందాల ఆరబోత విషయంలో పాజిటివ్‌మార్కులు దక్కాయి. కానీ లక్‌కలిసి రాకపోవడంతోఆఫర్లు అంతంత మాత్రంగానే వస్తున్నాయి.



# 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. డ్రింకర్ సాయి సినిమా నుంచి నేల మీది నక్షత్రమా.. లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. నేల మీది నక్షత్రమా.. లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ ఆకట్టుకునేలా కంపోజ్ చేయగా, చంద్రబోస్ అందమైన సాహిత్యం అందించారు. అనుదీప్ దేవ్ మంచి ఫీల్‌తో పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా ఆకాశమంత చిలిపితనం అంతరిక్షమంత పసితనం మేఘమాల లాంటి పడుచుతనం మధ్యలోనే ఉరిమే గడుసుతనం నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా నేల మీది నక్షత్రమా.. అంటూ బ్యూటిఫుల్ మెలోడీగా ఆకట్టుకుంటుంది పాట. నటీనటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతు చౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్ రాజు వైజాగ్ (శ్రీజుతి) వీఎఫ్ఎక్స్ సుమరామ్ రెడ్డి.ఎన్ ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్ డీవోపీ ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్) ప్రొడ్యూసర్స్: బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ రచన, దర్శకత్వం: కిరణ్ తిరుమలశెట్టి.



# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్ రిలీజ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 9వ తేదీన టీజర్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. వైవిధ్యమైన ప్రేమకథగా తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌లో ఉంది. నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు, టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్: ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ: వంశీ కాక, జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్) మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్ మెంట్. నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి, రచన, దర్శకత్వం: రాహుల్ రవీంద్రన్.



# క్యారెక్టర్ బేస్డ్ మూవీ 'బచ్చల మల్లి'

హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు సుబ్బు మంగాదేవీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చల మల్లి ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది?** నిర్మాత రాజేష్ నాకు ముందు నుంచి ఫ్రెండ్. రాజేష్‌కి ముందుగా ఈ కథ చెప్పాను. ఆయనకి నచ్చింది. తర్వాత నరేష్‌కి చెప్పమన్నారు. నరేష్ గారు సింగిల్ సిట్టింగ్ లోనే ఓకే చేశారు. కథ విన్న వెంటనే సినిమా చేసేద్దామని చెప్పారు.



**హీరో క్యారెక్టర్ ఎలావుంటుంది?** మూర్ఖత్వం బోర్డర్ దాటేసిన క్యారెక్టర్. అందరిలో మూర్ఖుడు వుంటారు. కానీ అతనిలో ఈ మోతాదు ఎక్కువ. అది ఎంత ఎక్కువ అనేది ఎస్టాబ్లిష్ చేయడానికి టీజర్‌లో పిల్లల చందాల బాక్సు కూడా ఎత్తుకెళ్ళే సీన్ చూపించాం. అలా ఎత్తుకెళ్ళి ఏం చేశాడనేది సినిమాలో చూసినప్పుడు చాలా హై ఇస్తుంది.

**ఇందులో బచ్చల మల్లి క్యారెక్టర్ గెటప్, లుక్ కి పుష్పతో పోలిక కనిపించింది కదా?** ఈ పోలిక రావడానికి కారణం వుంది. పుష్ప పార్ట్ 1 హీరోది కూలీ క్యారెక్టర్. బచ్చల మల్లి ట్రాక్టర్ డ్రైవర్. వీళ్ళంతా దాదాపుగా ఒకే ఛాయలో వుంటారు. సాఫ్ట్ వేర్ అనగానే డీసెంట్ గెటప్, లుక్ వుంటుంది. అలాగే ఊర్లో పొలం పనులు పనిచేసేవాళ్ళ దాదాపు ఒకేలా వుంటారు. అలా గెటప్ విషయంలో కంపారిజన్ వచ్చింది తప్పా మరొకటి కాదు.

**ఇది నిజజీవిత కథ ఆధారంగా రాసుకున్నారా?** లేదండి. బచ్చల మల్లి అనే క్యారెక్టర్ వున్న మాట వాస్తవమే. చిన్నప్పుడు ఆ క్యారెక్టర్ గురించి వినేవాళ్ళం. ఊరు గురించి నిలబడిన హీరోయిక్ క్యారెక్టర్. ఆ క్యారెక్టర్ వైబ్ తో కేవలం టైటిల్ మాత్రమే పెట్టాం తప్పా ఇది ఆయన కథ కాదు.

**90 నేపథ్యం తీసుకోవడానికి కారణం ?** కథని ఎమోషనల్‌గా చెప్పాలని అనుకున్నాం. అలాగే ఇందులో ఒక మంచి ప్రేమ కథ వుంది. ఇప్పుడు ప్రేమకథ చెప్పాలంటే వేరే జోన్‌లో చెప్పాలి. ఇప్పుడు మనుషులతో నేరుగా మాట్లాడటమే తగ్గిపోయింది. సోషల్ మీడియాలోనే మాట్లాడుతున్నారు.

# 'లోపలికి రా చెప్తా' షూటింగ్ పూర్తి

మాస్ బంక్ మూవీస్ పతాకంపై కొండా వెంకట రాజేంద్ర, మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీ గణేష్ మరియు వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న హర్రర్ బేస్డ్ కామెడీ ఎంటర్ టైనర్ లోపలికి రా చెప్తా ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మొదటి సాంగ్ విడుదల చేశారు. లోపలికి రా చెప్తా అంటున్న డెలివరీ బాయ్ సహజత్వానికి భిన్నంగా ఓ సామాన్యమైన డెలివరీ బోయ్ జాఫర్‌తో ఈ చిత్ర ఫస్ట్ సాంగ్ రిలీజ్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సరిగమ ఆడియో కంపెనీ ఈ చిత్ర ఆడియో హక్కులు దక్కించుకుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు వెంకట రాజేంద్ర మాట్లాడుతూ మా చిత్రంలో హీరో క్యారెక్టర్ డెలివరీ బాయ్. అందుకే మా చిత్రంలో మొదటి సాంగ్ ను ఓ డెలివరీ బాయ్‌తో చేయాలని నిర్ణయించాం. అలాగే సంగీత దర్శకులు దేవ్ జాండ్ (ఈగల్ ఫేమ్)సారథ్యంలో కపిల్ కపిలన్ ఈ పాట పాడారు. ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. అన్నారు. కొండా వెంకట రాజేంద్ర, మనీషా జష్నాని, సుస్మిత ఆనాల, సాంచిరాయ్, అజయ్ కార్తీక్, ప్రవీణ్ కటారి, రమేష్ కైగూరి, వాణి ఐడా, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్: దేవ్ జాండ్, డిఓపి: రేవంత్ లేవాక, అరవింద్ గణేష్, ఎడిటర్: వంశీ, పిఆర్ఓ: బి. వీరబాబు ప్రొడ్యూసర్: లక్ష్మీ గణేష్ చేదెళ్ళ, కొండ వెంకట రాజేంద్ర కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: కొండా వెంకట రాజేంద్ర.



8-12Pg5exN.qxd:8-12Pg5exN.qxd 01/01/01 7:43 AM Page 1





# హోంశాఖను పట్టుబడుతున్న ఏక్‌నాథ్‌షిండే

**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటుపై ఉన్న అనిశ్చితి తొలగిపోతే ఇపుడు కేబినెట్‌కూర్పుపైనే సర్వత్రా ఉత్కంఠ నడుస్తోంది. అజిత్‌పవార్, ఏక్‌నాథ్‌షిండేలకు డిప్యూటీ సీఎంహోదా కల్పించారు. మహాయుతిలో ఇపుడు మంత్రిత్వశాఖల కేటాయింపులపైనే చర్చలు కొనసాగుతున్నాయి. షిండేకు సన్నిహితునిగా పేరున్న ఎన్సీపీ ఎమ్మెల్యే భరత్ కేబినెట్‌కూర్పుపై కీలక వ్యాఖ్యలుచేశారు. తనకు హోంశాఖను అప్పగించాలని మాజీ సీఎం ఏక్‌నాథ్‌షిండే డిమాండ్ చేసారని శివసేన ఎమ్మెల్యే భరత్ గోగావలే అన్నారు. ఏక్‌నాథ్ షిండే సీఎంగా ఉన్న సమయంలోప్రస్తుత సీఎం దేవేంద్రఫడ్నవీస్‌కు హోంశాఖ అప్పగించిన అంశం గుర్తుచేసారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు ముందే డిసెంబరు 11-16 మధ్యలో కేబినెట్ విస్తరణ ఉంటుందని తెలిపారు. నాగ్‌పూర్‌లో డిసెంబరు 16నశాసనసభ శీతాకాల సమావేశాలుప్రారంభం అవుతున్నాయి. మహాయుతి ప్రభుత్వంలో శివసేనకు ఉన్న శాఖలు మార్చేందుకు కూటమిలోప్రయత్నాలు జరుగుతున్నాయని శివసేన ఎమ్మెల్యే ఆరోపించారు. షిండే నేతృత్వంలోని గత ప్రభుత్వంలో మాదిరిగానే ఎన్సీపీ తమదగ్గరున్న ఆర్థికశాఖను, బిజెపి హోంశాఖను నిలబెట్టుకునే అవకాశాలున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. శివసేనకు పట్టణాభివృద్ధి, రెవెన్యూ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ఢిల్లీని నియంత్రిస్తున్న గ్యాంగ్‌స్టర్లు

## ఆరోపించిన ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** దేశ రాజధానిలో జరుగుతున్న వరుస హత్యలపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఒకే రోజు మూడు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న హత్య ఘటనల గురించి మాట్లాడుతూ ఢిల్లీని గ్యాంగ్‌స్టర్లు నియంత్రిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ శాంతి భద్రతలు దెబ్బతింటున్నా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీలో వరుస హత్యలు జరుగుతుంటే అమిత్ షా మాత్రం ఎన్నికల బిజీలో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. దేశరాజధానిలో శాంతి భద్రతల పూర్తి బాధ్యత ఆయనదేనని అన్నారు. ఘటనలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ నేరస్తులు ఇంత నిర్భయంగా ఎలా హత్యలకు పాల్పడుతున్నారని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఢిల్లీలో జరుగుతున్న హత్య కేసు నిందితులను పోలీసులు అరెస్ట్ చేస్తున్నప్పటికీ దాని వెనుక ఉన్న సూత్రధారులను మాత్రం పట్టుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. గత కొద్దిరోజులుగా ఢిల్లీలోని వ్యాపారస్థులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని దీని వల్ల వారు దేశ రాజధానిని వదిలి, ఇతర ప్రాంతాలకు తరలి వెళుతున్నారనని అన్నారు. ఢిల్లీలో వ్యాపారులకు, మహిళలకు, ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీసు వ్యవస్థ కూడా విఫలమవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి ఓటర్లు పాఠశాలలు, ఆసుపత్రులను చక్కదిద్దే బాధ్యతను మాకు అప్పగించారు. బిజెపికి వారు ఇచ్చిన ఏకైక బాధ్యత శాంతి భద్రతల పరిరక్షణ మాత్రమే. వీటిని కూడా కేంద్ర ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోంది అని కేజ్రీవాల్ అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురై ప్రాణాలో కోల్పోయాడు. మరోవైపు ఓ కుమారుడు తన తల్లిని దారుణంగా హత్య చేసన ఘటన చోటుచేసుకుంది.

# అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేయం



## ఇవిఎంలపై అనుమానాలున్నాయి

## నిరసన వ్యక్తం చేసిన మహారాష్ట్ర ప్రతిపక్ష నేత ఆదిత్యథాకరే

**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్రలో మహాయుతి కూటమి నేతృత్వంలోని ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. నేడు జరగాల్సిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడీ ఎమ్మెల్యేలు బహిష్కరించనున్నారు. ఈ విషయాన్ని శివసేన, మాజీ మంనరతి ఆదిత్యథాకరే వెల్లడించారు. ఎంవిఎలో భాగమైన శివసేన ఎమ్మెల్యేలు నేడు మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేయడం లేదు. ఇవిఎంలపై మాకు అనేక అనుమానాలు ఉన్నాయి. అందుకు నిరసనగా నేడు ప్రమాణస్వీకారం చేయడంలేదు. ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఫలితాలపై ప్రజలు సంతృప్తిగా లేరు. ఇవిఎంల విషయంలోను తప్పు జరిగింది. ప్రజలిచ్చిన తీర్పు అయితే వారంతా సంతోషంగా ఉండేవారు. అలా జరగలేదు కాబట్టే ఎక్కడా విజయోత్సవాలు కనిపించడంలేదు అని ఆదిత్య థాకరే తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదిత్య చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సిఎం, ఎన్సీపి అధినేత అజిత్ పవార్ స్పందించారు. ఆయన చేసిన ఆరోపణలను ఖండించారు. ప్రతిపక్ష కూటమి నేత చేస్తున్న ఆరోపణలకు తావులేదు. అవసరమయితే న్యాయ స్థానాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలి అని సూచించారు. నేడు ఎమ్మెల్యేలుగా దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో సహా పలువురు ప్రమాణం చేశారు.

కాగా 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 230 సీట్లను సొంతం చేసుకున్న మహాయుతి కూటమి దేవేంద్ర ఫడ్నవీస్‌కు సిఎం బాధ్యతలు అప్పగించింది. రాష్ట్రంలో ప్రస్తుతం శాసనసభ ప్రత్యేక సమావేశాలు జరుగుతున్నాయి. స్పీకర్‌గా బాధ్యతలు ఎవరు స్వీకరించనున్నారనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. మరో రెండు రోజుల్లో నూతన స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. అప్పటివరకు ప్రొటెం స్పీకర్‌గా కాళిదాస్ కొలంబ్కర్‌ను గవర్నర్ సిపి రాధాకృష్ణన్ నియమించారు.



# పార్క్‌లో ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి బాలుడి మృతి

## రూ.2,624 కోట్ల నష్టపరిహారం ఇవ్వాలంటూ ఆదేశించిన ఫ్లోరిడా కోర్టు

**వాషింగ్టన్, డిసెంబరు 7:** అమెరికాలోని ఓర్లాండ్‌లోని ఓ పార్క్‌లో ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ కేసుకు సంబంధించి ఫ్లోరిడాలోని న్యాయస్థానం సంచలనమైన తీర్పు ఇచ్చింది. మృతుడి కుటుంబానికి రూ.2,624 కోట్లు ఇవ్వాలని ఆదేశించింది. టైర్ సాంప్సన్ (14) అనే బాలుడు 2022లో తన ఫుట్‌బాల్ టీమ్‌తోకలిసి ఐకాన్ పార్క్‌కు వెళ్లాడు. ఆ సమయంలో ఫ్రీ పాల్ టవర్ ఎక్కాడు. ఒక రైడ్‌లో ఒక రైడ్‌లో 129 కిలో గ్రాములు బరువు మాత్రమే టవర్ మోయగలదు. అయితే సాంప్సన్ బరువు 173 కిలో గ్రాములు. బరువు ఎక్కువగా ఉన్నప్పటికీ సిబ్బంది ఆ బాలుడిని రైడ్‌కు వెళ్లేందుకు అనుమతించారు. అయితే రైడ్ సమయంలో సాంప్సన్ పెట్టుకున్న సీటుబెల్టు ఊడిపోవడంతో అతడు 70 అడుగుల దూరంలో ఎగిరిపడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ క్రమంలో బాధితులు ఫ్లోరిడాలోని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కార్పొరేషన్ నిర్లక్ష్యం వల్లే సాంప్సన్ మృతి చెందారు. రైడ్‌కు సంబంధించిన తయారీదారులు ప్రయాణికుల భద్రత కంటే లాభాల మీదనే దృష్టి సారించారు. అందువల్లే బాలుడు మృతి చెందాడు. దీనికి తగిన పరిణామాలు వారు ఎదుర్కోవాలి అని బాధితుల తరఫు న్యాయవాదులు వాదించారు. విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా తీర్పును వెలువరించింది. మృతుడి కుటుంబసభ్యులకు 310 మిలియన్ డాలర్లు పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. కార్పొరేషన్లు భద్రత విషయంలో జవాబుదారీతనం తీసుకురావాలనే ఈ తీర్పునిస్తున్నట్లు అందులో వెల్లడించింది. దీంతో రైడ్ తయారీ, నిర్వాహక సిబ్బంది మృతుడి తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి 155 మిలియన్ డాలర్లు చొప్పున అందించనున్నారు.

# బాలికపై హత్యాచార దోషికి మరణశిక్ష

## 61 రోజుల్లోనే విచారణపూర్తి చేసిన బెంగాల్ కోర్టు

**కోల్‌కత్తా, డిసెంబరు 7:** తొమ్మిదేళ్ల బాలికపై అత్యాచారంచేసి హత్యకు పాల్పడిన 19 ఏళ్ల వ్యక్తికి పశ్చిమబెంగాల్‌కోర్టు మరణశిక్ష విధించింది. నేరం చోటుచేసుకున్న నాటినుంచి కేవలం 61 రోజుల్లోనే విచారణపూర్తిచేసి శిక్ష విధించడం రికార్డు సృష్టించింది. దక్షిణ 24 పరగణాల జిల్లా జయనగర్‌లో అక్టోబరు 4న ట్యూషన్‌నుంచి వస్తున్న తొమ్మిదేళ్ల బాలికను ముస్తాకిన్ షర్దార్ నిర్బంధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆపై చంపేశాడు. అప్పటికే ఆర్జికర్ ఆసుపత్రిలో వైద్యురాలి హత్యచార ఘటనతో రాష్ట్రం అట్టుడికిపోతోంది. దీనితో ఈ బాలిక కేసులో పోలీసులు సిసిపుటేజి ఆధారంతో నిందితుడిని కేవలం రెండున్నర గంటల్లోనే అరెస్టుచేసారు. అతడిచ్చిన వివరాలతో బాలిక మృతదేహాన్ని అదేరోజు రాత్రి స్వాధీనంచేసుకున్నారుజ. మిగతా ఆధారాలతో 25 రోజుల్లో దర్యాప్తుపూర్తి చేసి బారుయిపూర్ పోక్సో కోర్టులో గత అక్టోబరు 30న ఛార్జిషీట్ వేసారు. దోషి ముస్తాకిన్ సర్దార్‌కు మరణశిక్ష విధిస్తూ న్యాయమూర్తి సుబ్రతా ఛటర్జీ తీర్పు చెప్పారు. రాష్ట్రచరిత్రలోనే ఇదొక రికార్డని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. పోలీసులు, న్యాయాధికారుల కృషిని ఆమె ప్రశంసించారు.

# బంగ్లాలో మరో ఇస్కాన్ మందిరంపై దాడులు



**ఢాకా, డిసెంబరు 7:** బంగ్లాదేశ్‌లోమరో ఇస్కాన్ మందిరంపై యూనస్ మద్దతుదారులు దాడులు చేసారు. ఇస్కాన్ కోల్‌కత్తాప్రతినిధి రాధారమణ్ దాస్ మాట్లాడుతూ మరో కేంద్రంపై దుండగులు దాడిచేసారని ఆరోపించారు. బంగ్లా రాజధాని ఢాకాలో ఉన్న ఇస్కాన్‌కేంద్రంతోపాటు మరో ఆలయంపై దుండగులు దాడిచేసి నిప్పు పెట్టారు. ఈ దాడిలో కేంద్రం పూర్తిగా ధ్వంసం అయింది. ఈ దాడులు ఇకనైనా ఆగేలా అక్కడి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సోషల్‌మీడియా పోస్టులో విజ్ఞప్తి చేసారు. బంగ్లాదేశ్‌లో ఇస్కాన్‌ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్‌కృష్ణ దాస్ గతనెలలో అక్కడ జరిగిన ఒక ర్యాలీలో పాల్గొన్న సమయంలో ఆదేశ జెండాను ఉద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దీనితో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టుచేసారు. ఈ ఘర్షణల్లో ఒక న్యాయవాదిప్రాణాలుక ఒల్పోయాడు. దీనితో అంతర్జాతీయ శ్రీకృష్ణసమాజం కార్యకలాపాలపై నిషేధం విధించాలని ఒక న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు కొట్టివేసింది. కృష్ణదాస్ తరపున వాదించేందుకు వచ్చిన ఒక న్యాయవాదిని ఆందోళన కారులు తీవ్రంగా కొట్టగా ఆయన ప్రాణాలు కోల్పోయారు. మరో న్యాయవాదిని స్థానికులు కోర్టుప్రాంగణంలోకి అనుమతించలేదు. ఈ నేపథ్యంలో కోర్టు బెయిల్ పిటిషన్ నెలరోజులపాటు వాయిదా వేసింది. బంగ్లాలోజరుగుతున్న అల్లర్లపై బ్రిటన్ స్పందిస్తూ ఆదేశంలో ఉగ్రదాడులుజరిగే అవకాశం ఉన్నట్లు తమకు సమాచారం వచ్చిందని వెల్లడించింది. రద్దీప్రాంతాలు, మతపరమైన భవనాలు రాజకీయ ర్యాలీలు పర్యాటక ప్రాంతాల్లో తీవ్రవాదులు పెద్ద ఎత్తున దాడులు చేయడానికి కుట్రలు చేస్తున్నారని హెచ్చరించింది.

# ఇష్టపడిన అమ్మాయితో పెళ్లికి ఒప్పుకోని తల్లి అంతమొందించిన కన్నకొడుకు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** నచ్చిన అమ్మాయిని పెళ్లి చేసుకునేందుకు తల్లి ససేమిరా అనడంతోపాటు ఒప్పుకోలేదు. దీంతో అసంతృప్తి చెందిన కొడుకు తనను కనిపెంచిన మమకారాన్ని సైతం మరిచిపోయి కన్నతల్లిని కడతేర్చాడు. ఆ తర్వాత ఆ హత్యను దోపిడీదొంగల పనిగా నమ్మించేందుకు ప్రయత్నించాడు. అయతే దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు అతడిని అరెస్టు చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం రాత్రి శావన్ (22) పోలీసులకు ఫోన్ చేశాడు. తన ఇంట్లో దోపిడీ జరిగిందని, తల్లి సులోచన చెవి పోగులు చోరీ చేసిన దొంగలు ఆమెను హత్య చేశారని ఆరోపించాడు. కాగా, పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. ఆ ఇంట్లోని మిగతా వస్తువులు అలాగే ఉండటంతో దోపిడీ జరగలేదని భావించారు. సులోచన హత్యపై అనుమానం వ్యక్తం చేశారు. ఆమె చిన్న కుమారుడు శావన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. దీంతో అసలు విషయాన్ని బయటపెట్టాడు. మరోవైపు సులోచన పెద్ద కుమారుడైన కపిల్ (27)కు పెళ్లి సంబంధం కుదిరిందని పోలీసులు తెలిపారు. దీంతో చాలాకాలంగా తెలిసిన అమ్మాయిని తాను కూడా పెళ్లి చేసుకుంటానని శావన్ తల్లితో అన్నట్లు చెప్పారు. దీనికి ఆమె నిరాకరించిందని, ఆ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఆస్తిలో వాటా ఇవ్వనని తెగేసి చెప్పిందన్నారు. ఈ నేపథ్యంలో శావన్ పథకం ప్రకారం తల్లిని హత్య చేశాడని పోలీసు అధికారి తెలిపారు. ఆ తర్వాత చెవి పోగులు తొలగించి దొంగల పనిగా నమ్మించేందుకు ప్రయత్నించాడని చెప్పారు. శావన్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

## దేశ ప్రజలకు దక్షిణ కొరియా అధ్యక్షుడు బహిరంగ క్షమాపణ

# మళ్లీ ఆ తప్పు చేయను.. క్షమించండి



**సియోల్, డిసెంబరు 7:** 'ఎమర్జెన్సీ మార్షల్ లా' ప్రకటనతో చిక్కుల్లో పడిన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు పదవీ గండం ముంచుకొస్తోంది. ఆయనపై విపక్షాలు తీసుకొచ్చిన అభిశంసన తీర్మానంపై మరికొన్ని గంటల్లో పార్లమెంట్‌లో ఓటింగ్ జరగనుంది. ఈ పరిణామాల నేపథ్యంలో యూన్ ఓ టెలివిజన్ ఛానల్‌లో మాట్లాడుతూ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ తెలిపారు. ఇంకోసారి ఇలాంటి తప్పు చేయనని వెల్లడించారు. 'ఆ ప్రకటన కోసం నా రాజకీయ, చట్టపరమైన బాధ్యతను తప్పించుకోలేను. మార్షల్ లా కారణంగా ఆందోళనకు, తీవ్ర అసౌకర్యానికి గురిచేసినందుకు గానూ క్షమాపణలు తెలియజేస్తున్నా. ఇంకోసారి ఎమర్జెన్సీ విధించే ప్రయత్నం చేయబోనని హామీ ఇస్తున్నా' అని అధ్యక్షుడు యూన్ వెల్లడించారు. ప్రతిపక్షాలు దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ.. యూన్ సుక్ యోల్ ఇటీవల 'ఎమర్జెన్సీ మార్షల్ లా' విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో పార్లమెంట్‌లో ఓటింగ్ పెట్టి అత్యవసర స్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించారు. గంటల వ్యవధిలోనే ఎమర్జెన్సీని ఎత్తివేశారు. చేసేదేం లేక వెనక్కి తగ్గిన అధ్యక్షుడు తన ప్రకటనను విరమించుకున్నట్లు తెలిపారు.

ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయనకు వ్యతిరేకత ఎదురైంది. అధ్యక్షుడు పదవి నుంచి దిగిపోవాలని పట్టుబట్టిన విపక్షాలు పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన తీర్మానం తీసుకొచ్చారు. అటు సొంత పార్టీ నుంచి కూడా ఆయనకు మద్దతు కరవైంది. శనివారం సాయంత్రం 5 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) దక్షిణ కొరియా పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమై అభిశంసన తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నది. దీని నుంచి గట్టేక్కాలంటే 300 మంది సభ్యులు ఉన్న దేశ పార్లమెంట్‌లో 200 మంది యూన్‌కు అనుకూలంగా ఓటేయాలి. ప్రస్తుతం ప్రధాన ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ, ఇతర చిన్న విపక్ష పార్టీలంతా కలిపి 192 మంది ఉన్నారు. ఇటీవల అధ్యక్షుడి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీసుకొచ్చిన తీర్మానం 190-0తో నెగ్గింది. దీంతో ఆయనను పదవి నుంచి తొలగించడం ఖాయంగానే కనిపిస్తోంది.


# ఛాన్స్‌వస్తే చేసి చూపిస్తా..ఇండియా కూటమికి నేతృత్వంపై మమతా బెనర్జీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** కేంద్రంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. ఇపుడు నాయకత్వ బాధ్యతల్లో మార్పురావాలని కూటమి పార్టీలు భావిస్తున్నాయి. ప్రతిపక్ష కూటమికి అవకాశం వస్తే తాను సమర్థంగా నాయకత్వం వహిస్తానని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. దీదీకి ఆ బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్‌నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మరోవైపు ఆమెకు సమాజ్‌వాదిపార్టీ, థాకరే శివసేనలు మద్దతిస్తున్నారు. దీనితో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది. సీఎం మమతకు కూటమి బాధ్యతలు అప్పగించేందుకు మేం పూరిస్త మద్దతు చెపుతున్నామని ఎందుకంటే ఆమె నేతృత్వంలోని టిఎంసి బెంగాల్‌లో బిజెపికి గట్టిపోటీ ఇస్తోందని, ఆపార్టీని నిలువరించడంలో సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. ఈ అంశాలను పరిశీలించే నేతలంతా సమగ్ర చర్చలు జరపాలని, ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాజ్‌వాది పార్టీప్రతినిధి ఉదయ్‌వీర్‌సింగ్ అన్నారు. హర్యాన, మహారాష్ట్ర ఎన్నికల్లో కూటమి విజయం సాధించకపోవడానికి కారణం కాంగ్రెస్సేనని ఆరాష్ట్రాల్లో ఆశించిన ఫలితాలు సాధించలేకపోయిందని అన్నారు. ఆ తప్పిదాలకు బాధ్యతకూడా వారిదేనని ఆయన అన్నారు. ఆర్జేడి స్పందిస్తూ ఇండియా కూటమికి బీహార్ మాజీ సీఎం లాలూప్రసాద్‌యాదవ్ సరైన రూపశిల్పి అవుతారనివెల్లడించింది. కాంగ్రెస్ ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని, రెండు రాష్ట్రాల ఎన్నికల్లో కూటమి భాగస్వాములకు చోటివ్వలేదని, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలవేళ ఆ పార్టీ మిత్రపక్షాలమాట విని ఉంటే ఫలితాలు భిన్నంగా ఉండేవని, సిపిఐ జనరల్ సెక్రటరీ డి.రాజా మండిపడ్డారు. మమతకు బాధ్యతలు ఇవ్వడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించిందని, మమత చెప్పినట్లు ఆమె పార్టీనడుస్తుందని అదేవిధంగా మేం కూడా మా పార్టీనిర్ణయాలనే పాటిస్తామని తన మనసులోని మాట బయట పెట్టింది. ఈపరిణామాలపై థాకరే శివసేననేత సంజయ్‌రౌత్ కూడా స్పందించారు. ఇండియా కూటమిలో టిఎంసి అధినేత్రి ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నామని, ఆస్థానంలో ఆమె కానీ అరవింద్ కేజ్రీవాల్, శివసేన ఎవరున్నా మేమంతా కలిసే ఉంటామని ఈ విషయమై మమతా దీదీతో చర్చలు జరిపేందుకు త్వరలో కోల్‌కత్తా వెళతామని అన్నారు.

# డిసెంబరు 21 ప్రపంచ ధ్యాన దినోత్సవం

## ఐక్యరాజ్యసమితి ఏకగ్రీవ ఆమోదం



**న్యూయార్క్, డిసెంబరు 7:** ఈ ఆధునిక యుగంలో నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే వారికి మానసిన ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటివి అవసరమని చాలామంది నిపుణులు చెబు తుంటారు. ఈ క్రమంలోనే యోగాను విశ్వవ్యాప్తం చేసేందుకు పదేళ్ల కిందట భారత్ చేసిన ప్రతిపాదనను ఐక్యరాజ్యసమితి ఆమోదించి యేటా యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. తాజాగా ధ్యాన దినోత్సవం కూడా నిర్వహించేందుకు భారత్ సహా కొన్ని దేశాలు తీర్మానం తీసుకొచ్చాయి. దీనికి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. డిసెంబరు 21 తేదీని 'ప్రపంచ ధ్యాన దినోత్సవం'గా నిర్ణయించింది.

ఈ విషయాన్ని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'సమగ్ర శ్రేయస్సు, అంతర్గత పరివర్తన కోసం ఒక రోజు..! యేటా డిసెంబరు 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించుకునేందుకు భారత్ సహా ఇతర దేశాలు తీసుకొచ్చిన తీర్మానాన్ని ఐరాస ఆమోదించింది. వసుధైక కుటుంబం అనే సూత్రాన్ని బలంగా విశ్వసించే భారత్.. ప్రపంచ శ్రేయస్సు కోసం పాటుపడుతోంది. డిసెంబరు 21వ తేదీకి ఓ ప్రత్యేకత ఉంది. భారత సంప్రదాయం ప్రకారం శీతాకాల అయనాంతం అంటే ఉత్తరాయనంలో అడుగు పెట్టే రోజు ఇది. చాలా పవిత్రమైన రోజు' అని ఆయన రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా పదేళ్ల క్రితం ఐరాసలో యోగాపై భారత్ చేసిన ప్రతిపాదనను గుర్తు చేసుకున్నారు. వేసవి అయనాంతం అంటే దక్షిణా యంలోకి ప్రవేశించేరోజు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని చేసిన ప్రతిపాదనకు 2014లో ఐరాస ఆమోదం తెలిపిందన్నారు. గత దశాబ్దకాలంలో ఇది ఉద్యమంలా మారిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది యోగాను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకున్నారన్నారు. ధ్యాన దినోత్సవ నిర్వహణ కోసం లిచిటెన్‌స్టీన్ తీర్మానం తీసుకురాగా భారత్‌తోపాటు శ్రీలంక, నేపాల్, మెక్సికో, ఆండోరా, బంగ్లాదేశ్, లగ్జెంబర్గ్, పోర్చుగల్, బల్గేరియా వంటి దేశాలు కో-స్పాన్సరర్‌గా ఉన్నాయి. 193 మంది సభ్యులున్న ఐరాస జనరల్ అసెంబ్లీ శుక్రవారం (స్థానిక కాలమానం ప్రకారం) సమావేశమై దీన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఎంవిఎలో విభేదాలు షురూ: కూటమికి సమాజ్‌వాది గుడ్‌బై



**ముంబయి, డిసెంబరు 7:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయిన మహావికాస్ అఘాడిలో పార్టీల మధ్య విభేదాలు షురూ అయ్యాయి. బాబ్రీ మసీదు కూల్చివేతకు సంబంధించి థాకరే శివసేననేత ఒకరు చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ సమాజ్‌వాదిపార్టీ కూటమి నుంచి వైదొలగాలని నిర్ణయించుకుంది. బాబ్రీ మసీదు కూల్చివేతపై శివసేనయుబిటి ఎమ్మెల్సీ మిలింద్ నర్వేకర్ సామాజికమాధ్యమాల్లో ఈపనిచేసినవారిపట్లనేను గర్వంగా ఉన్నా అని పోస్టుచేసారు. శివసేన వ్యవస్థాపకుడు బాల్‌థాక్రే వ్యాఖ్యలుగా ఆయన గుర్తుచేసారు. ఈపరిణామాలపై సమాజ్‌వాదిపార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటిచర్యలకు పాల్పడితే బిజెపికి వారికి తేడా ఏముందని మేం ఇంకా ఎందుకు వారితో కలిసి ఉండాలి అని మహావికాస్ అగాఢినుంచి మేం వైదొలుగుతున్నాం. ఇదే విషయం పార్టీ అధినేతఅఖిలేష్‌యాదవ్‌దృష్టికి తీసుకెళ్లామని ఎస్పీ చీఫ్ అబు అజ్మీ తెలిపారు. ఈ ఎన్నికల్లో ఈ పార్టీ ఎంవికె కూటమితో కలిసి పోటీచేసింది. రెండు అసెంబ్లీస్థానాలు దక్కాయి. ఎస్పీ ప్రకటనపై థాకరే శివసేన ఇంకా స్పందించలేదు. హర్యాన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి ఓటమి నేపథ్యంలోకూటమిలోని లుకలుకలుబయటికి వస్తున్నాయి. కూటమి పనితీరుపై పశ్చిమ బెంగాల్ అధినేత్రి మమతా బెనర్జి పెదవి విరుస్తున్నారు. ఛాన్స్‌వస్తే ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధమేనని ఆ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించగలనని ఆమె అన్నారు. దీదీ వ్యాఖ్యలపై కూటమిలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. సమాజ్‌వాది ఆమెకు మద్దతు ప్రకటించగా కాంగ్రెస్ వ్యతిరేకించింది.



# ఉత్తరగాజాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులు



**గాజా, డిసెంబరు 7:** గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ దాడులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఉత్తరగాజాలోని అద్వాన్ ఆసుపత్రి పరిసరాల్లో ఇజ్రాయెల్ వైమానికి దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో నలుగురు వైద్యసిబ్బంది సహా 29మంది పాలస్తీనా వాసులు మృతిచెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. శిథిలాలకింద చిక్కుకుని చాలామంది గాయపడినట్లు తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో సుమారు లక్షమంది పాలస్తీనియన్లు సరైన ఆహారం వైద్యసదుపాయాలులేక అలమటిస్తున్నారని పాలస్తీనియన్ సివిల్ ఎమర్జెన్సీ సర్వీసెస్ పేర్కొంది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 44,600 మంది పాలస్తీనియన్లు మరణించారని, అందులో మహిళలు పిల్లలు అధికంగా ఉన్నారని ఆవేదన వ్యక్తంచేసింది. ఓవైపు ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా దాడులు మాత్రం తగ్గకపోవడం ఆందోళనకరంగా ఉంది.

# పెళ్లికి ముందు వధువు అదృశ్యం.. షాక్ అయిన వరుడు, పోలీసులకు ఫిర్యాదు

**చండీగఢ్, డిసెంబరు 7:** పెళ్లికి ముందు వధువు అదృశ్యమైంది. పైగా పెళ్లి ఏర్పాట్లు కూడా ఎక్కడా కానరాలేదు. దాంతో కుటుంబం, బంధువులతో కలిసి ఊరేగింపుగా చేరుకున్న వరుడు షాక్ అయ్యాడు. వధువు హ్యాండ్ ఇచ్చినట్లు తెలుసుకున్న అతడు చివరకు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పంజాబ్‌లోని మోగాలో ఈ సంఘటన జరిగింది. జలంధర్‌లోని మాండి యాలీ గ్రామానికి చెందిన 24 యేళ్ల దీపక్ కుమార్ దుబాయ్‌లో పనిచేస్తున్నాడు. మోగాకు చెందిన మనప్రీత్ కౌర్ ఇన్‌స్టాగ్రామ్‌లో అతడికి పరిచయమైంది. అయితే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. కాగా, దీపక్‌కుమార్ నెల రోజుల కిందట దుబాయ్ నుంచి సొంత గ్రామానికి తిరిగొచ్చాడు. మన్‌ప్రీత్‌కౌర్, ఆమె కుటుంబంతో అతడి తండ్రి ప్రేమ్‌చంద్ మాట్లాడి పెళ్లి ఖాయం చేశాడు. అయితే వివాహ వేదిక వద్దకు తీసుకెళ్లేందుకు తమ వారిని పంపిస్తామని చెప్పినవధువు, ఆమె కుటుంబసభ్యులు కనిపించకుండాపోయారు. వారి ఫోన్లు స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయి. వధువు కుటుంబం పేర్కొన్న పెళ్లి వేదిక 'రోజ్ గార్డెన్ ప్యాలెస్' గురించి స్థానికులను ఆరాతీయగా ఆ పేరుతో ఎలాంటి ఫంక్షన్ హాల్ లేదని తెలుసుకుని షాక్‌అయ్యారు. దీంతో దీపక్ కుమార్ స్థానిక పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. పెళ్లిఖర్చుల కోసం రూ.50,000 మన్‌ప్రీత్ కౌర్‌కు పంపినట్లు ఆరోపించాడు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

8-12Pg6exHMNWJQE.qxd:8-12Pg6exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1



# పరస్పర సహకార నెట్‌వర్క్‌లను అభివృద్ది చేయటం అత్యంత కీలకం: రాపిడో వ్యవస్థాపకుడు రిషికేష్

**విజయవాడ,డిసెంబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రిషికేష్ తో సమావేశమైన యంగ్ ఇండియన్స్ ప్రతినిధి బృందం వ్యక్తుల ప్రయోజనాన్ని




విస్తరించేలా పరస్పర సహకార నెట్‌వర్క్‌లను అభివృద్ది చేయటం ప్రస్తుతం అత్యంత చాలా కీలకంగా మారిందన్నారు. ఉన్నత లక్ష్యాలతో ప్రతి సంవత్సరం యార్లగడ్డ శ్రీరాములు ధార్మిక ఉపన్యాసాన్ని విజయవాడలో నిర్వహిస్తూ కొత్తతరం పారిశ్రామిక దిగ్గజాల ప్రసంగాలతో యువతకు ప్రేరణ కలిగితస్తున్నామన్నారు. మా లక్ష్మి గ్రూపు, ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ సంయిక్త నిర్వహణలో ద పవర్ ఆఫ్ పర్పస్ హౌ ఇంపాక్ట్ ఈజ్ డ్రైవింగ్ ఫ్రమ్ ద ఫ్రంట్ సీట్ అంశంపై నిర్వహించిన యార్లగడ్డ శ్రీరాములు 21వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమానికి రిషికేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తెలుగు మూలాలు కలిగిన రిషికేష్ మరో ఇద్దరు తెలుగు వారితో కలిసి రాపిడో పేరిట టూవీలర్ టాక్సీలను ప్రవేశపెట్టి ప్రపంచ వ్యాప్తంగా తనదైన ప్రత్యేకతను అపాదించుకున్నారు. రిషికేష్ మాట్లాడుతూ రాపిడో ఉన్నతి వెనుక ఎన్నో అటు పోట్లు ఉన్నాయని, ప్రతి సంక్షోభాన్ని అధిగమించడంలో ఎంతో నేర్చుకున్నామని వివరించారు. చేపలు పట్టలేని మత్స్యకారుడు వలలను చక్కదిద్దినట్లు ప్రపంచాన్ని విభిన్నంగా చూడటానికి ప్రయత్నించటంతోనే, విజయం చేరువ అయ్యిందన్నారు. సమస్యలను ప్రతి కూలంగా కాకుండా అవకాశంగా తీసుకున్నామని, ఆర్ధిక వ్యవస్థ కుప్పకూలిన ప్రతిసారీ కొత్త తరం కంపెనీలు పుట్టుకొచ్చిన చరిత్ర నుండి తమ పయనం సాగిందని తెలిపారు. యువత భిన్నంగా అలోచించటం నేర్చుకోవాలని, అచరణలో అసాధ్యం అంటూ ఏదీ లేదని పేర్కొన్నారు. కొత్తదనాన్ని స్వాగతించవలసి వచ్చినప్పుడు ఆటంకాలు అనివార్యమని, ఇబ్బందులు రావని భావించటమే తప్పని రిషికేష్ తెలిపారు. తాను ప్రతి ఒక్కరికీ ఒక్క విషయం నిర్దేశిస్తానని, తొలుత లక్ష్యాన్ని గుర్తించి, చర్య, ప్రతి చర్యలను సమన్వయం చేసుకోగలిగితే విజయం తప్పక సిద్దిస్తుందన్నారు.

మాలక్ష్మి గ్రూపు వ్యవస్థాపకులు, ధర్మవంత నేచర్ ఆర్క్ సహ వ్యవస్థాపకులు యార్లగడ్డ హరిశ్చంద్ర ప్రసాద్ మాట్లాడుతూ నూతన మార్గాన్ని ఎంచుకుని విజయం సాధిచటం వెనుక రిషికేష్ సమర్ధత ఎంచదగినదన్నారు. ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ అధ్యక్షుడు అచార్య ఎంఎల్ ఎస్ దేవకుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, గౌరవ కార్యదర్శి అచార్య ఎవి నరేష్ కుమార్ , డాక్టర్ వి పాండురంగారావు, మాలక్ష్మి సంస్థల డైరెక్టర్ డాక్టర్ తేజస్విని యార్లగడ్డ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, నగర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హంద్రీ నీవా ఆఫీస్ ఎదుట సిపిఐ నిరసన




## హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు వెంటనే ఆపాలి

### కాలువ సామర్థ్యం పదివేల క్యూసెక్కులకు పెంచాలి

**అనంతపురం , డిసెంబర్ 07: (ప్రభాతవార్త బ్యూరో)** హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాలువ లైనింగ్ పనులను వెంటనే ఆపాలని, కాలువ సామర్థ్యాన్ని పదివేల క్యూసెక్కులకు పెంచాలని పెంచాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురంలోని హంద్రీ నీవా కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి సమస్యను అధికారం దృష్టికి తీసుకెళ్లారు. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపల్లి నుండి లైనింగ్ చేయడం అంటే జిల్లాను ప్రజానీకానికి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసినట్లని, జిల్లాకు వరప్రదాయినిగా ప్రాజెక్టు ఉందని, కరువుతో అల్లాడుతున్న జిల్లాకు హంద్రీనీవా ద్వారా తాగునీరు సాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం డిజైన్ చేశారన్నారు. ప్రస్తుతం వస్తున్న నీరు వల్ల త్రాగునీరుతో పాటు భూగర్భ జలాలు పెరిగి బోరుబావులకు క్రింద ఆయకట్టుకు నీరు వస్తుంది అన్నారు ప్రస్తుతం వస్తున్న 40 టి ఎం సి లకు ఉన్న కాలువను కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో పదివేల క్యూసెక్కులకు కాలువను పెంచుతామని హామీ ఇచ్చారన్నారు ఈ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీని పక్కన పెట్టి హంద్రీనీవా కాలువను కేవలం లైనింగ్ చేయడం వల్ల జిల్లా రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారు అన్నారు. ఇప్పటికీ ఇంకా ఆయకట్టు నీరు ఇవ్వకుండా కేవలం కాలువకు మాత్రమే నీరు ఇస్తున్నారు అన్నారు . హంద్రీనీవా ప్రధాన కాలువసామర్థ్యము పదివేల క్యూసెక్కుల కి పెంచాలన్నారు.

ఇప్పటికైనా ప్రజాపతినిధులు జోక్యం చేసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ శ్రీకాంత్,సనప రామకృష్ణ, దుర్గాప్రసాద్, మన్నిల వెంకటరాముడు , నగేష్ ,వేణు , రసూల్ రఫీ ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు .

# ఇక బెజవాడ గ్రేటర్ విజయవాడ!

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడను గ్రేటర్ విజయవాడగా తీర్చిదిద్దే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తుంది. పుర,నగర పాలనా మంత్రిత్వశాఖ వర్గాల ద్వారా అందిన సమాచారాన్ని అనుసరించి విజయవాడ నగర పాలక సంస్థ పరిధిని విస్తరించి అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతోంది. నగరం చుట్టుపక్కల ప్రాంతాలు గ్రేటర్ వీఎంసీ లో విలీనం కానున్నాయి. ఫలితంగా నిధుల కేటాయింపు పెరిగి గ్రామ పంచాయతీలు , మేజర్ పంచాయతీల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో రెండో పెద్ద నగరంగా ఉన్న విజయవాడను గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ చేసేందుకు ప్రభుత్వం అడుగుల వేస్తోంది. నిజానిక చుట్టుపక్కలున్న గ్రామాలు మేజర్ పంచాయతీలు వీఎంసీలో భాగం కాకపోవడంతో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. జక్కంపూడి కాలనీ, గొల్లపూడి కానూరులో తాగునీరు , రోడ్లు డ్రైనేజీల సమస్య అధికంగా ఉంది. ఈ సమస్యలన్నీ తొలగి అభివృద్ధి చెందాలంటే విజయవాడ మహా నగరపాలక సంస్థగా మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. విజయవాడను గ్రేటర్‌గా మార్చేందుకు తన వంతు కృషి చేస్తానని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ గ్రేటర్‌గా మారితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ పరిధిలో ప్రస్తుత జనాభా 13 లక్షలు కాగా గ్రేటర్ నగరపాలక సంస్థలో ఈ ప్రాంతాలన్నీ కలిస్తే జనాభా 25 లక్షలకు చేరుకుంటుంది. విజయవాడ పరిధిలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే ఉన్నాయి. గ్రేటర్‌గా మార్పు చెందితే నియోజకవర్గాల సంఖ్యా పెరిగే అవకాశముంది. అంతేకాదు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు సైతం పెరుగుతాయి. దీంతో ఆయా పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అవకాశం లభిస్తుంది. విజయవాడ నగరం రాజధాని అమరావతికి కూతవేటు దూరంలో ఉంది. భవిష్యత్తులో విజయవాడ, అమరావతి జంట నగరాలుగా అభివృద్ధి చెందే వెసులుబాటు ఉంది. విజయవాడ నగరం గ్రేటర్ అయితే చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ భూముల రేట్లు పెరిగి స్థిరాస్తి వ్యాపారం పుంజుకుంటుంది. దీంతో నగరం మరింత విస్తరించి ప్రగతి పరుగులు పెడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యం !

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** వచ్చే ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రక ృతి వ్యవసాయం రైతులు చేపట్టేలా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్‌లతో కలసి కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ప్రకృతి వ్యవసాయం విస్తరణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల మాట్లాడుతూ రైతులకు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వారికి తెలియజేయాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఖర్చు తగ్గి ప్రజలు ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకునేలా అలవాటు చేయాలన్నారు. ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు.

# ప్రియుడితో కలసి భర్తను హతమార్చిన భార్య

## - మృతదేహాన్ని అటవీ ప్రాంతంలో పడేసిన వైనం !!

**శాంతిపురం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** కట్టుకున్న భర్తను ఓ భార్య తన ప్రియుడితో కలసి హతమార్చిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఈసంఘటనకు సంబంధించి రాళ్లబూదుగూరు ఎస్సై నరేష్ తెలిపిన మేరకు వివరాలిలా.. మండలంలోని సోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన గోవిందప్ప (38), మీనా భార్యభర్తలు. వీరి కాపురం అన్యోన్నంగా సాగుతుండేది. అయితే మీనా రాళ్లబూదుగూరుకు చెందిన ఆనంద్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండేదన్నారు. ఈ నేపథ్యంలో తన అక్రమ సంబంధానికి భర్త అడ్డు తగులుతాడని భావించిన మీనా ప్రియుడితో కలసి పథకం వేసింది. గోవిందప్పను పొలాల వద్దకు తీసుకెళ్లి హతమార్చేశారు. అనంతరం గోవిందప్ప మృతదేహాన్ని ఆనంద్ అతని మిత్రుడు మతాల్‌లు గుడుపల్లె మండలం బిసానత్తం వద్దగల అటవీ ప్రాంతంలో పడేశారన్నారు. అయితే ఈ వ్యవహారం తనకు ఏమీ పట్టనట్లు మీనా ఇటీవల తన భర్త కన్పించడం లేదని తమకు ఫిర్యాదు చేసిందన్నారు. శనివారం బిసానత్తం వద్ద గోవిందప్ప మృతదేహం లభ్యమైందన్నారు. మీనా, మరో ఇద్దర్ని విచారించగా వారే హత్యచేశారని దర్యాప్తులో తేలడంతో ముగ్గుర్ని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# గిరిజన గురుకులాల్లో టీచర్లు లేకుండానే మెగా పేరంట్స్, టీచర్స్ మీటింగ్



ఆందోళన చేస్తున్న గిరిజన గురుకుల దృశ్యం

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** మా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో మానవహారం గా ఏర్పడి 250 మందితో నిరసన తెలియచేస్తున్నామని, ఏపిటిడబు ్లయుఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె లక్ష్మి నాయక్ తెలిపారు. గత 23 రోజులుగా తమకు న్యాయం చేయాలని కోరుతు నిరసనలు చేస్తుండగా, ఏపి గిరిజన గురుకులాల్లో టీచర్స్ లేకుండానే మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. తమ బిడ్డలకు పాఠాలు బోధించే ఉపాధ్యాయులు లేరంటూ ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు తమకు మద్దతుగా నిరసన చేస్తున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లు నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.

# కుప్పం ప్రజల ఆరోగ్యంపై నారాభువనేశ్వరి ప్రత్యేక శ్రద్ధ

## - హైదరాబాద్ ఐఐటి వారిచే ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రం అందజేత !!

**కుప్పం, డిసెంబర్ 7 ప్రభాతవార్త** సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నారా భువనమ్మ చొరవతో కుప్పానికి ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రం చేరుకుంది. హైదరాబాద్ ఐఐటికి చెందిన అభిలాష్ ఈ ఆధునాతన యంత్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్‌కు అందజేశారు. గతంలో కుప్పంలో నారా భువనమ్మ పర్యటన సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు అధికంగా ఫ్లోరైడ్, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు ఆమె దృష్టికి వచ్చింది. ముఖ్యంగా తాగునీటి కాలుష్యంతో ఈ సమస్య తలెత్తుతోందని భావించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆధునాతన రీతిలో తాగునీటిని పరీక్షించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఐఐటి వారిని ఆమె సంప్రదించి ఆధునాతన నీటి నాణ్యత పరిశీలన యంత్రాన్ని కుప్పంకు అందించారు. త్వరలోనే సిబ్బందికి ఈ యంత్రం వాడకంపై శిక్షణ కల్పించి గ్రామాల్లో నీటి నాణ్యతను పరీక్షించనున్నట్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈసందర్భంగా నారా భువనమ్మ, హైదరాబాద్ ఐఐటి వారికి కుప్పం ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సలహాదారు నరేష్ చారి పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్ డా॥ కంచర్లశ్రీకాంత్‌కు నీటి నాణ్యత యంత్రం అందిస్తున్న ఐఐటి ప్రతినిధి

# యువగళం పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి నారా లోకేష్

## -కొవిడ్‌తో తండ్రిని, ఆస్తిని కోల్పోయిన అక్కాచెల్లెళ్ల చదువులకు సాయం



**మంగళగిరి,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** ప్రజాజీవితం అంటే కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండి, వారి కన్నీరు తుడవడమే అని నిరూపిస్తున్నారు. విద్యఐటి శాఖలమంత్రి నారా లోకేష్. కోవిడ్ మహమ్మారితో తండ్రిని, ఉన్న ఆస్తిని కోల్పోయిన అకా ్కచెల్లెళ్ళకు అన్నగా అండగా ఉంటానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని విద్య,.ఐటి శాఖలమంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారు. నంధ్యాల యువగళం సభలో పురంధేశ ్వరీ అనే బిటెక్ విద్యార్థిని కన్నీటీపర్యంతం అవుతూ యువనేతకు తమ కష్టాలు చెప్పుకున్నారు. కరోనాతో తండ్రి చనిపోగా ఉన్న ఆస్తిని వైద్యానికి ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో తాను, తన సోదరి స్నేహలత మధ్యలోనే చదువును ఆపేయాల్సి వచ్చిందన్నారు. వారి కష్టాలను విని చలించిపోయిన యువనేత.. అన్నగా అండగా ఉంటానని, ఇద్దర్ని చదివించే బాధ్యత అన్నగా తాను తీసుకుంటానని సభలో హామీ ఇచ్చారు. దీంతో ఆమె సోదరి స్నేహలతకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ఉచితంగా విద్య అందిస్తున్నారు. పురంధేశ్వరీ ఇంజనీరింగ్‌కు అయ్యేఫీజును భరిస్తున్నారు. ఈ మేరకు డిసెంబర్ 6వ తేదిన కాలేజీ ఫీజు రూ. 1,45,000లను చెల్లించారు. మానవత్వంతో స్పందించి తమకు అన్నగా అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు పురంధేశ్వరీ, స్నేహలత కృతజ్ఞతలు తెలిపారు.

# ఆద్యంతం రసభరితం కృష్ణవేణి సంగీత నీరాజనం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 7, ప్రభాత'వార్త' :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం కేంద్ర పర్యాటక శాఖ సంయుక్తంగా 2 రోజులపాటు నిర్వహించే కృష్ణవేణి సంగీత నీరాజనం శనివారం ప్రారంభమైంది. పవిత్ర దుర్గాఘాట్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ గాత్రసంగీత కళాకారులు పాల్గొన్నారు. విజయవాడ కళాకారుల త్యాగజార పంచరత్న కీర్తనల ఆలాపన, కర్నాటక సంగీత గానామృతం ఈ ఉత్సవంలో భక్తులను మైమరపించింది. ప్రముఖ వాగ్గేయకారుల కీర్తనలను సంగీత విద్వాంసులు మల్లాది సూరిబాబు, మల్లాది శ్రీరామ్ ప్రసాద్, మల్లాది రవికుమార్, మల్లాది మోదుమూడి సుధాకర్, పోవూరి గౌరీనాథ్, పోవూరి గాయత్రి, విష్ణుబొట్ల కృష్ణవేణి, మల్లాది కార్తిక త్రివేణి, నరసమ్మ బృందం కీర్తనలను ఆలపిస్తు భక్తులను రంజింపచేశారు. ఆంధ్రప్రదేశ్ సంగీత సంపదను ఈ కార్యక్రమం ద్వారా మరోమారు భక్తులకు అందిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ కార్యక్రమం ఆదివారం 8వ తేదీ ఉదయం 8 నుండి 10.30 వరకు మహామండపంలోని 7వ అంతస్తులోని కళావేదికపై జరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ ఆఫ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత నీరాజనంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దుర్గమ్మఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామివార్లకు శనివారం షష్టి సందర్భంగా నేత్రపర్వంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణోత్సవం నిర్వహించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మను శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె సురేష్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



శ్రీవల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవ ం

# రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భారీ సమావేశాలు

విజయవాడ డిసెంబర్7 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల భారీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. 45094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. కడప మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా నవాబుపేటలోని బీవీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరైనారు.

# 13న అనంతకు వైఎస్ జగన్ ?

## రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ వైసిపి ర్యాలీ కి కార్యాచరణ

**అనంతపురం, డిసెంబర్ 07 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 13 తేదీన అనంతపురం కు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన అనంతపురం నుంచి సమర శంకారం పూరించేందుకు వైయస్ జగన్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలియ వచ్చింది. రైతులు సమస్యలపై నిర్వహించే అనంతపురంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో పాల్గొని రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వం స్పందించే విధంగా ఒత్తిడి తేవాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే వైసిపి అధినేత వైఎస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి అధికారికంగా ఎవరు ప్రకటించలేదు.. వైసీపీ జిల్లా నేతలు శనివారం ఇక్కడ విలేకర్ల సమావేశం నిర్వహించినప్పటికీ ఆ సమావేశంలో వైయస్ జగన్ జిల్లా పర్యటన సంబంధించి ఎవరు ప్రకటించలేదు.. ఇదిలా ఉండగా ఈనెల 13వ తేదీన రైతుల సమస్యలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వైసిపి ప్రదర్శన నిర్వహించి ఆయా జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని ఆ పార్టీ నిర్ణయించిన విషయం తెలిసిందే. రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర, రైతుకు 20,000 పెట్టుబడి సాయం, పంటల బీమా పునరుద్ధరణ తదితర డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ ఆందోళనకు శ్రీకారం చుట్టింది. గత బుధవారం తాడేపల్లిలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాల వైసీపీ అధ్యక్షులు, ఇతర పార్టీ నేతలతో సమావేశము నిర్వహించి భవిష్యత్తులో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించారు. అందులో భాగంగా ఈనెల 13వ తేదీన రైతు సమస్యలపై జిల్లా కేంద్రాల్లో ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇవ్వాలని, డిసెంబర్ 27 తేదీన రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు, జనవరి 3న ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన బకాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసీపీ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో కార్యక్రమాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు వైసిపి నేతలు, కార్యకర్తలు సమావేశం చేస్తున్నారు. కాగా అనంతపురం జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 13న రైతు సమస్యలపై నిర్వహించే ర్యాలీలో రాష్ట్రంలో కూటమి భాగస్వామ్య పార్టీలు కాకుండా అన్ని పక్షాలు, మేధావులు, రైతు సంఘాలు పాల్గొనాలి విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించాలి. వైసీపీ హయాంలో కిసాన్ రైలు 50 శాతం సబ్సిడీతో వస్తే.. ఇప్పుడా పరిస్థితి లేదు అని చెప్పారు. అనంతపురం జిల్లాలో పండ్ల తోటలు అధికం. గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పించాలి. కిసాన్ ఉడాన్ కింద విమానాల ద్వారా సరుకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.



# విద్యుత్ రంగంలో వినూత్న సంస్కరణలు: సిఎం చంద్రబాబు

## ఇంధన సామర్థ్య ఊర్జావీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇంధన శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కలిసి ప్రారంభించిన ముఖ్యమంత్రి

**విజయవాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు రంగంలో వినూతన్న సంస్కరణలు తీసుకుని వస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సరికొత్త నైపుణ్యాలు నేర్చుకుంటేనే ప్రపంచంతో పోటీ పడగల మన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్తు రంగంలో పనిచేసే వారికి మంచి నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. నూతన నిపుణతలు మన దగ్గర ఉన్నప్పుడే ప్రపంచంతో పోటీ పడగలమన్నారు. ఇంధన సామర్థ్యం , సుస్థిరతను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వ పిఎస్‌యుల క్రింద ఒక జెవి అయిన ఎనర్జీ ఎఫిషియోన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సహకారంతో, వ్యక్తులకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఉర్జవీర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన సమర్ధవంతమైన ఉపకరణాలను ప్రోత్సహించడానికి, విక్రయించడానికి, ఆర్థికాభివృద్ధితో పాటు శక్తి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ ఇది దోహదపడుతుంది.. ఉర్జవీర్‌లో భాగంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లకు ఎలక్ట్రికల్ ఉపకరణాల్లో ఇంధన సామర్థ్యంపై శిక్షణ ఇస్తారు కృష్ణా జిల్లా పోరంకిలో శనివారం ఉర్జవీర్ కార్యక్రమాన్ని కేంద్ర ఇందన శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు, తొలుత విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాలను ప్రదర్శించి అధికారులు వివరించారు. ఇంధన సామర్థ్య పెంపు విధానాల ఫలితాలను వివరించారు.

అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అంగన్‌వాడీ మహిళకు ఇండక్షన్‌స్టౌవ్,కుక్కరు అందిస్తున్న కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్

# వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం : కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులకు నగరపాలక సంస్థ తరపున పూర్తిగా



అండగా ఉంటామని, దశల వారీగా వీధి వ్యాపారులకు వెండింగ్ జోన్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశామని కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. వెండింగ్ జోన్లపై వ్యాపారులు అపోహలు పెట్టుకొని ఆందోళన చెందవద్దన్నారు. శనివారం ఓల్డ్ క్లబ్ రోడ్డు వీధి వ్యాపారులు కార్పొరేటర్లతో కలిసి తమ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరం రాజధాని పరిధిలో ఉన్నందున రోజు రోజుకి ట్రాఫిక్ పెరుగుతుందని, అందుకు తగిన విధంగా ఇప్పటికే రోడ్ల విస్తరణ చేపట్టామన్నారు. అనేక ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్ల ఆక్రమణలు చేసుకొని ట్రాఫిక్‌కి, డ్రైన్లలో మురుగు పారుదలకు అడ్డంకిగా వ్యాపారాలు చేస్తున్నారన్నారు. నగరంలో వీధి వ్యాపారులకు చట్టపరంగా భద్రత కల్పించేలా వెండింగ్ జోన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని, త్వరలో గుజ్జనగుండ్ల సెంటర్‌లోని వెండర్స్‌కి జోన్ కేటాయింపు చేస్తున్నామని తెలిపారు. వెండింగ్ జోన్లపై కొందరి దుష్ప్రచారం వలన వాస్తవంగా వీధి వ్యాపారాలు చేసుకొని జీవించే వారు తీవ్ర ఒత్తిడికి గురై ఆందోళన చెందుతున్నారని, వారికి నగరపాలక సంస్థ తరపున పూర్తి అండగా ఉంటామని కమిషనర్ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రవి, రంగారెడ్డి, అంబేద్కర్, ఆబిద్ భాష, మహమూద్, వంశీ, ఓల్డ్ క్లబ్ రోడ్డు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలి : కమిషనర్

**గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ పరిధిలో నివాసాల మధ్యలో ప్రజలకు దోమలు, డ్రైనేజీ సమస్యలకు కారణమైన ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఆయన ప్రజారోగ్య అధికారులు, శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టం చేశారు. స్పందించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ శ్రీనివాసులు విష్ణునగర్, సీతయ్య డొంక, కాకాని రోడ్డు, పండరీపురం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను ఆక్యుపెన్సీ దరఖాస్తులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. నివాసాల మధ్యలో ఉండే ఖాళీ స్థలాల్లో దోమలు, వ్యాధికారక క్రిమి కీటకాలు పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే పలు ఫిర్యాదులు అందాయన్నారు. వార్డు, సచివాలయాల వారీగా శానిటేషన్ కార్యదర్శులు ఖాళీ స్థల యజమానులకు స్థలం శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలన్నారు. అలాగే డ్రైన్లలో గ్యాంగ్ వర్క్ ద్వారా పూడికతీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ కె.కోటేశ్వరరావు, డిసిపి సూరజ్‌కుమార్, ఏసిపిలు రెహ్మాన్, మల్లికార్జున, డిఈఈ రమేష్‌బాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ మధుసూదన్, ఏసిపి మల్లికార్జున, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అవగాహనలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** నిరంతర అధ్యాయనం, విశ్లేషణ, తర్కంహేతువాదం, మానవతావాదం, ఆర్థిక, సాంఘీక రాజకీయ వాదులు బౌద్ధ విప్లవప్రస్థానం అంబేద్కర్ ని ప్రపంచతత్వవేత్తల్లో ఒకరిగా నిలిపిందని, ప్రపంచ మానవునిగా ఆయన ఎదిగారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వాల్టేర్‌లాగా, రూసోలాగా ప్రపంచానికి ఒక నూతన దర్శనాన్ని అందించారన్నారు. కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య, సీనియర్ సిటిజన్ నాయకులు కృష్ణారావు వెంకటరత్నం, కోటేశ్వరరావు, అధ్యాపకులు సుబ్బారెడ్డి, జనార్ధన్‌రావు, ముప్పాళ్ళ ప్రసాదరావు, డాక్టర్ అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

# వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు

**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** క్రిస్టియన్ ఉమెన్స్ జూనియర్ కళాశాల్లో 250మంది విద్యార్థినులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. యువజన సర్వీసుల శాఖ కమీషనర్, విజయవాడ ఆదేశాల మేరకు స్టెప్, సశ్వక్తి గుంటూరు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. అవగాహన సదస్సును కళాశాల డైరెక్టర్ సత్యవాణి, ప్రిన్సిపాల్ ప్రశాంతి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి కెరీర్ కౌన్సిలింగ్ ట్రైనర్ వీరరాఘవరావు, మోటివేషనల్ స్పీకర్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, కెరీర్ మార్గదర్శకాలు, నాయకత్వ లక్షణాలు గురించి తెలియజేస్తూ, విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నతమైన లక్ష్యాలను సాధించేందుకు దృఢ సంకల్పంతో కృషిచేస్తూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో బి.రాధిక, మేనేజర్, యువజన సర్వీసుల శాఖ, సెట్, స్వశక్తి మాట్లాడుతూ యువజన సర్వీసుల శాఖ నిర్వహించే కార్యక్రమాలను తెలియజేస్తూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం మరియు ఉన్నత విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో వారికి వచ్చే ఉద్యోగ అవకాశాలను గురించి సోదాహరణంగా వివరించారు.

# శ్రీవల్లీ దేవసేన సమేతుడైన శ్రీసుబ్రహ్మణ్యస్వామి సేవలో తరించిన భక్తులు

**తెనాలి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :** సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ప్రధాన ఆలయప్పు దేవాలయంలో విశేషంగా స్వాములు శరణు భవ నామస్మరణతో పాలకావిడులతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అర్చక స్వామి దుర్గా హరిబాబు శాస్త్రి పర్యవేక్షణలో స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు.



ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిప్పుల గుండం దాటిన, మాలధారులైన స్వాములు తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. భవానీలు, అయ్యప్పలు, శివస్వాములు స్కంద ముదురు సేవలో తరించారు. అదే విధంగా మండలంలోని పెదరావూరు గ్రామ శివారులో వేంచేసియున్న శ్రీ ఆదిశంకరాచార్య సహిత అభయహస్త సుబ్రహ్మణ్యస్వామి సన్నిధానంలో చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్న క్రమంలో శనివారం స్వామి వారికి విశేష అభిషేక పూజలు, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణ మహోత్సవం విశేషంగా నిర్వహించారు. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి దివ్య ఆశీస్సులతో సుబ్రహ్మణ్య షష్ఠి పూజా విధులలో ప్రధానంగా స్వామివారికి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమాలలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాధవి దంపతులు పాల్గొని స్వామి సేవలో తరించారు. చింతపల్లి దత్తశర్మ, శుభంకర్మ, రామకృష్ణ, నరసింహమూర్తి, కళ్యాణ పూజలు నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమంలో సినీ మాటల రచయిత బుర్రా సాయిమాధవ్, గ్రామ నాయకులు పాలడుగు సురేంద్ర, కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తులు, శ్రీమహా విద్య పీఠం కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు విశేషంగా అన్నప్రసాద వితరణ చేశారు.

# విద్యార్థులు అభ్యున్నతికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలి

**తెనాలి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రభుత్వం అనేక విద్యా సంస్కరణలను తీసుకువస్తుందని టీఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ ఎఫ్ఎసి హెచ్ఎం ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని గంగానమ్మపేట టీఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని ఎఫ్ఎసిహెచ్ ఎం.ప్రసన్నకుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రుల యొక్క ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలియజేశారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం ఎనలేని ప్రోత్సాహాన్ని అందిస్తుందని సందర్భంగా ఆయన తెలియజేశారు. సమావేశంలో ఎస్ఎంసి ఛైర్మన్ ఎన్.సురేష్, మరియు కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు పెండ్యాల సుబ్బారావు, తోటకూర వెంకట రమణరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, వివిధ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలి

## -మండల వైద్యాధికారి లక్ష్మీసుధ

**కొల్లిపర, డిసెంబరు 7 ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి లక్ష్మీసుధ అన్నారు. శనివారం మండల పరిధిలోని దావులూరులో వైద్యాధికారులు పామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా లక్ష్మీసుధ మాట్లాడుతూ మెడికల్ క్యాంపుల ఏర్పాటుతో దీర్ఘకాలిక వ్యాధులు గుర్తించవచ్చున్నారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి జానీబీతగమ్, ఎఎన్ఎమ్ వసుమతి, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎయిమ్స్ స్నాతకోత్సవ ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**గుంటూరు కలెక్టరేట్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మంగళగిరిలోని అఖిల భారత వైద్య విజ్ఞానసంస్థ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి డిసెంబర్ 17న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటున్న నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎస్పీ సతీష్‌కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహాతో కలిసి ఎయిమ్స్ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రపతితో పాటు రాష్ట్రం నుండి అతి ముఖ్యులు కూడా పాల్గొంటున్నందున వారి పర్యటన ఏర్పాట్లు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. రాష్ట్రపతి ఎయిమ్స్‌లోకి వచ్చే ఎంట్రీ, ఎగ్జిట్ రూట్లను పరిశీలించారు. స్నాతకోత్సవంలో రాష్ట్రపతి తోపట్టాలు పొందినవారు తీసుకునే ఫోటో సెషన్ ప్రాంతాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమం జరిగే ప్రధాన ఆడిటోరియాన్ని పరిశీలించి అందులోపాల్గొంటున్న ఆహుతుల వివరాలను ఎయిమ్స్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి పబ్లిక్



అ డ్రస్ సిస్టమ్, ఎల్ఈడి ముందస్తుగానే అమర్చి వాటి కండిషన్లు సరిచూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చే విఐపీలు, అధికారులు. ప్రముఖుల వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ శశికాంత్, అకాడమీ డీన్ శ్రీమంతకుమార్ దాస్, పిఆర్‌ఓ డాక్టర్ వంశీకృష్ణ, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్.కె.సిన్హా, డిసిహెచ్ఎస్ మయానా మజీదాబి, ఆర్అండ్ బి ఇఇ విశ్వనాధ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం



**పిడుగురాళ్ల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

# జిఆర్ స్కూల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**మంగళగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు స్థానిక పాతమంగళగిరిలోని జిఆర్ స్కూల్ నందు శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. తల్లిదండ్రులు వారి పిల్లలు చదివే తీరును గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాకా రాంగోపాల్‌గౌడ్, మున్నంగి శివ శేషగిరిరావు, జొన్నాదుల బాలకృష్ణ, హెచ్‌ఎం ఆశా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సికె ఉన్నత పాఠశాల్లో వేడుకగా మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

**మంగళగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ మంగళగిరిలోని సికె ఉన్నత పాఠశాల్లో శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి విశేషస్పందన రావడంతో



విజయవంతంగా కార్యక్రమం జరిగింది. తమ పిల్లలు చదువుతున్న తీరు గురించి వారి ప్రవర్తన గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వివరించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు గంగోత్రి సాయి (దాసరి చలపతిరావు అతిథులను వేదికపైకి ఆహ్వానించగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎ.వి.ఎస్.వరలక్ష్మి నేతృత్వంలో వేడుకగా కార్యక్రమం జరిగింది. సికె ఉన్నత పాఠశాల ప్రెసిడెంట్ చింతక్రింది కనకయ్య, సికె హైస్కూల్ కమిటీ సెక్రటరీ గంజి చిరంజీవి, ఏపి పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపి మెడికల్ సర్వీసెస్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏపి పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున విటిజెఎం అండ్ ఐవిటి ఆర్ డిగ్రీ కళాశాల డీన్ దామర్ల వెంకట నరసింహం, సికె హైస్కూల్ కమిటీ సభ్యులు దామర్ల కుబేర స్వామి, ప్రిన్సిపాల్ రత్నబాబు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా అలరించడంతో పాటు ఆలోచింపచేశాయి.

# వక్ఫ్ బోర్డుకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

**మంగళగిరి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకుండా కమిటీని ఏర్పాటుచేయడం సరైన నిర్ణయం కాదని ఆలిండియా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ విమర్శించారు. మంగళగిరిలోని ఐబిఎన్ ప్రెస్‌క్లబ్ నందు శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జలీల్ మాట్లాడుతూ ప్రస్తుతం వక్ఫ్ బోర్డులో 245మంది ముత్తవల్లీలు, కార్యదర్శులు సభ్యులుగా ఉన్నారని వీరందరితో అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సిందేఅన్నారు. ప్రస్తుతం బోర్డు కింద 70వేల ఎకరాల భూములున్నాయని ఇప్పటికే సుమారు 40వేల ఎకరాల అన్యాక్రాంతం అయ్యే అని జలీల్ ఆందోళన వ్యక్తంచేశారు. వీటిపైప్రభుత్వం తగిన విచారణ జరిపించి పేద ముస్లింలకు కనీసం మూడు చెట్లు చొప్పున ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. ముస్లీం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.10వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలన్నారు. మీడియా సమావేశంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ సైదా, గుర్రం రామారావు, మైనార్టీ సెల్ ఇన్‌చార్జీ షేక్ సైదా, అనంతపురం ఇన్‌చార్జీ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అమృతలూరు జడ్పీలో ఘనంగా మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశం

**అమృతలూరు, డిసెంబర్ 7, ప్రభాత వార్త:** విద్యార్థుల విద్యాభివృద్ధికి, వారి బంగారు భవిష్యత్‌కు తల్లిదండ్రుల ప్రోత్సహం, ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని మాజీ జడ్‌పిటిసి శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో శనివారం మెగా పేరెంట్స్, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రిన్సిపాల్ కె. నిరీక్షణరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గిరి మాట్లాడుతూ ప్రైవేటు స్కూళ్లలో ర్యాంకుల కోసం కొంతమంది విద్యార్థులను తీసుకొని వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ, తక్కువ అని లేకుండా విద్యార్థులందరికి సమానంగా



విద్యాబోధన చేయడం జరుగుతుందని చెప్పారు. హైస్కూల్ ప్రిన్సిపాల్ కె.నిరీక్షణరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత పదవులు అధిరోహించాలంటే తల్లిదండ్రులు వారిని సక్రమంగా స్కూల్‌కు పంపించాలని తెలిపారు. ఉపాధ్యాయులు కాలానుగుణంగా ప్రణాళికతో కూడిన విద్యను అందించినప్పుడు విద్యార్థులు అభివృద్ధి చెందుతారని చెప్పారు. తొలుత విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రధాన చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి.మారుతీశేషమాంబ, మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్, స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరమండ్ల వినయ్, సభ్యులు వెంకయ్య, విశాంత్ర ఉపాధ్యాయులు వెలువోలు మధన్‌మోహన్, మోదుకూరి వెంకట రత్నం, అంబటి రామ్మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీపాతపాటమ్మ తిరునాళ్లను విజయవంతం చేద్దాం : శాసనసభ్యుడు యరపతినేని

**గురజాల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీపాతపాటమ్మ తిరునాళ్లను అందరం కలిసికట్టుగా ఉంటూ విజయవంతం చేద్దామని శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం తిరునాళ్లకు సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ



తిరునాళ్లకు విచ్చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ జగదీష్, తహసీల్దార్ నగేష్, మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య, ఎంపీడీవో గౌసియాబేగం, సీఐ ఆవుల భాస్కర్, కూటమి నేతలు మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, కౌన్సిలర్ బొల్లయ్య, జనసేన నేత కటకం అంకారావు పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

**నకరికల్లు, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని కుంకలగుంట గ్రామానికి చెందిన మేఘం తేజ అనే విద్యార్థి గుంటూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అయితే నవంబర్ నెలలో సెలవులపై ఇంటికి వచ్చిన తేజ తిరిగి నవంబర్ 22వతేదీన కళాశాలకు వెళ్లేందుకు బయల్దేరాడు. అయితే తేజ కళాశాలకు రాలేదని కళాశాల వారు విద్యార్థి తల్లి వెంకటలక్ష్మికి ఫోన్ చేసి తెలియజేశారు. తేజ ఆచూకీ కోసం అంతటా వెతికినప్పటికీ తెలియరాలేదు. దీంతో తల్లి వెంకటలక్ష్మి శనివారం నకరికల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# పట్టణ ట్రాఫిక్ నియంత్రణ దిశగా చర్యలు

## -గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

**తెనాలి, డిసెంబర్ 7 (ప్రభాతవార్త) :** పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం దిశగా చేపట్టాల్సిన అంశాలకు తగు ప్రాధాన్యం ఇస్తామని ఇప్పటికే సిబ్బంది అవసరాన్ని గుర్తించి పది మంది హోమ్ గార్డులను తెనాలికి ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తమ విధి నిర్వహణలో భాగంగా తెనాలిలో పర్యటించారు. డిఎస్పీ బి.జనార్ధనరావు, పట్టణ సిఐలు వెంట రాగ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండే కూడళ్ళను జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు. మెయిన్‌రోడ్డు, గాంధీచౌక్, శివాజీచౌక్ ప్రాంతాలలో పర్యటించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ పర్యటించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అనంతరం మెయిన్‌రోడ్డు, గాంధీచౌక్, శివాజీ చౌక్ ప్రాంతాలలో పర్యటించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అనంతరం కొత్తపేటలోని శిధిలావస్థకు



చేరుకున్న పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించారు. కొన్ని దశాబ్దాలుగా పోలీస్ క్వార్టర్స్ తన ఉనికిని కోల్పోయి నిరుపయోగంగా ఉన్నా, గత పాలకులు పట్టి పట్టనట్టుగానే వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తమ పర్యటనలో భాగంగా పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించడం ఒక్కింత చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ తమ పర్యటనకు గల కారణాలను, ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియాతో పంచుకున్నారు. జిల్లాలో గతంలో కన్నా ముప్పై శాతం క్రైమ్ రేటు తగ్గిందన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణా చర్యల కార్యాచరణ దిశగా పలుకూడళ్ళను పరిశీలించామని తెలిపారు. రౌడీషీటర్ల కౌన్సిలింగ్ ప్రక్రియ, ఓ నిర్దిష్టమైన విధానమని అన్నారు. పట్టణంలో కొన్ని సమస్యల పరిష్కారం కేవలం పోలీస్ శాఖతోనే పరిష్కారం కావని, విభిన్న శాఖల సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్పీ పట్టణ పర్యటనలో డిఎస్పీతో పాటుగా, పట్టణ సిఐలు, రూరల్ సిఐ, సిబ్బంది ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదానం



చేయడం వల్ల అత్యవసర పరిస్థితులలో రోగుల చికిత్సకు ఎంతో ఉపయోగపడుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పట్టణంలోని ఏసుక్రీస్తు దివ్వశాంతి నిలయంలో బ్రదర్ నందమూరి క్రిష్టఫర్ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన 11వ రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ఒకరికి ప్రాణదానం చేయడమేనని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న బ్రదర్ నందమూరి క్రిష్టఫర్‌ను ఆయన అభినందించారు. అత్యవసర సమయాలలో రక్తం అవసరమైతే బ్రదర్ నందమూరి క్రిష్టపర్‌ను సంప్రదించినట్లయితే రక్తదాతలను సంప్రదించి సహాయం చేస్తారని ప్రత్తిపాటి తెలిపారు. అనంతరం దివ్వశాంతి నిలయంలో బ్రదర్ నందమూరి క్రిష్టఫర్ చేసిన ప్రత్యేక ప్రార్ధనలలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు జివ్వాజి మదన్‌మోహన్, చుక్కా విన్సెంట్‌పాల్, పాస్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతి ఫిజియో థెరఫీ క్లీనిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్7, ప్రభాతవార్త:** పట్టణంలోని డాక్టర్ కొల్లా రామారావు బజార్‌లోని సురక్ష ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన స్వాతి ఫిజియో థెరఫీ క్లీనిక్‌ను శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లీనిక్ ఏర్పాటుచేసిన నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యాన్ని, ఆయన కుమార్తె రావు స్వాతిని ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# సంఘీక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ 37.75 లక్షలు కేటాయింపు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్7, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో ఉన్న సంఘీక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ 36.75లక్షలు కేటాయించినట్లు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం ప్రత్తిపాటి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మురికిపూడి గ్రామంలో ఉన్న సాంఘీక, సంక్షేమ బాలర వసతి గృహనికి రూ 12.65లక్షలు, పట్టణంలోని సాంఘీక, సంక్షేమ వసతి గృహనికి రూ10.75లక్షలు, నాదెండ్ల లోని సంఘీయ, సంక్షేమ వసతి గృహనికి రూ 13.35లక్షల నిధులు విడుదల చేయటం జరిగిందని తెలిపారు. ప్రతిపాదనలు పంపిన వెంటనే బడ్జెట్ కేటాయించిన రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామికి ప్రత్తిపాటి ధన్యవాదాలు తెలిపారు.



# వికాస్ విఐఐటి పాఠశాలకు జాతీయ స్థాయి అవార్డు

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్7, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ప్రముఖ విద్యాసంస్థ వికాస్ స్కూల్స్ వారి విఐఐటి వికాస్ ది స్కూల్‌కు విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి నందుకు భారతదేశంలోని టాప్ 500 పాఠశాలలో వికాస్ విఐఐటి ది స్కూల్‌కు స్థానం దక్కింది. బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ నిర్వహించిన దేశవ్యాప్త పరిశీలనలో బాగంగా ఈ అవార్డును ప్రకటించారు. శుక్రవారం హైదరాబద్ హైటెక్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ అవార్డును పాఠశాల డైరక్టర్‌దండా పవన్‌కుమార్ బ్రెయిన్ ఫీడ్ ఛీఫ్ ఎడిటర్ కాకాని వీర బ్రహ్మం చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల నిబద్ధతకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. అదేవిధంగా నాణ్యమైన విద్యాసంస్థలన గుర్తిస్తూ ప్రతి సంవత్సరం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బ్రెయిన్‌ఫీడ్ మ్యాగజైన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవార్డును అందుకోవడం పట్ల పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.



# 8వ వార్డు మునిసిపల్ హైస్కూల్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**చిలకలూరిపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని 8వ వార్డునందు మున్సిపల్ హైస్కూల్‌లో శనివారం ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు అధ్యక్షతన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ కొత్త కుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు, పట్టణ ఎఎస్ఐ అమిద్‌వలి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి

## - ఎంపీపీ భీమవరపు పద్మావతి

**కొల్లిపర, డిసెంబరు 7 ప్రభాతవార్త:** విద్యార్థులను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. శనివారం మండంలోని గ్రామాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు



బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఎంఈవో సాల్మన్‌రాజు, రిటైర్డు ఎంఈవో ఆరిమండ బసవకుటుంబరెడ్డి, గ్రామపెద్దలు బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, మంద్రెడ్డి బ్రహ్మారెడ్డి, అవుతు బసవపున్నారెడ్డి, దాసనరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా దూకుడు



## తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 337 ఆలౌట్

### 308 స్కోరుతో 29 పరుగులు వెనుకబడిన భారత్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ ఓటమి దిశగా పయనిస్తోంది. రెండో రోజు శనివారం ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ఐదు వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. తొలి, రెండో రోజు కలిపి భారత్ 308 పరుగులు చేసింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్ స్కోరు 337 పరుగులకు భారత్ ఇంకా 29 పరుగులు వెనుకబడి ఉంది. రిషబ్ పంత్ 28 పరుగులు, నితీశ్ కుమార్ 15 పరుగులతో క్రీజులో ఉన్నారు. మూడో రోజు ఆటలో వీరిద్దరు ఎంత సేపు క్రీజులో ఉంటారనే దానిపైనే మ్యాచ్ ఫలితం ఆధారపడి ఉంది. ఇక 157 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. 7 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ జట్టు స్కోరు 12 వద్ద కమిన్స్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. మరికాసేపటికే దూకుడుగా ఆడుతున్న యశస్వి జైస్వాల్ 24 పరుగులు చేసేటప్పటికి స్కాట్ బొలాండ్ బుట్టలో వేశాడు. విరాట్ కోహ్లి 11 పరుగులుచేసి మరోసారి విఫలం కాగా, కుదురు కున్న శుభ్‌మన్ గిల్ 28 పరుగులతో పాటు, కెప్టెన్ రోహిత్ శర్మ 6 పరుగుల పేలవ ప్రదర్శనతో స్వల్ప వ్యవధిలో పెవిలియన్‌కు చేరుకున్నారు. దీంతో భారత్ 105 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో రిషబ్ పంత్, నితీశ్ జోడి మరో వికెట్ పడకుండా రోజును ముగించింది. కాగా పింక్ బాల్ టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 87.3 ఓవర్లలో 337 పరుగులకు ఆలౌటైంది.

దీంతో ఆసీస్‌కు 157 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆసీస్ బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 141 బంతుల్లో 140 పరుగులు, 17 ఫోర్లు, 4 సిక్సర్లు చేసి భారీ శతకంతో చెలరేగాడు. మార్నస్ లబుషేన్ 64 పరుగులతో రాణించాడు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు చెరో నాలుగు వికెట్లు తీశారు. నితీశ్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్‌లు చెరో వికెట్ సాధించాడు. కాగా, భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోరు 86/1 రెండోరోజు తొలిఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా మరో 251 పరుగులు జోడించి మిగిలిన తొమ్మిది వికెట్లు కోల్పోయింది. మ్యాచ్ ఆరంభమైన కాసేపటికే ఓవర్‌నైట్ స్కోరుకు మరో పరుగు మాత్రమే జోడించిన నాథన్ మెక్‌స్వీనీ (39) ఔట్ అయ్యాడు. అలాగే స్మిత్ (2) కూడా పెవిలియన్‌కు చేరుకున్నాడు. వీరిద్దరిని బుమ్రానే ఔట్ చేశాడు. మరో ఓవర్‌నైట్ బ్యాటర్ లబుషేన్‌తో జత కలిసిన ట్రావిస్ హెడ్ భారత బౌలర్లపైకి ఎదురుదాడికి దిగాడు. నాలుగో వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించి ప్రమాదకరంగామారిన ఈ జోడిని లబుషేన్‌ను ఔట్ చేయడం ద్వారా నితీశ్ రెడ్డి విడగొట్టాడు.

లబుషేన్ ఔటైనా కూడా హెడ్ ఏమాత్రం తగ్గలేదు. ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు తనదైన శైలిలో పరుగుల వరద పారించాడు. ఈ క్రమంలో 111 బంతుల్లో శతకాన్ని అందుకున్నాడు. పింక్ బాల్ టెస్టుల్లో ఇది అతడికి మూడో సెంచరీ కావడం విశేషం. సెంచరీ చేసిన తరువాత కూడా అతడు అదే జోరును కొనసాగించాడు. ఆఖరికి మహ్మద్ సిరాజ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.



## టెస్టులో 5 లక్షల రన్స్ చేసిన తొలి జట్టుగా ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** టెస్టు క్రికెట్ చరిత్రలో 5 లక్షల పరుగులు చేసిన తొలి జట్టుగా ఇంగ్లాండ్ రికార్డు నెలకొల్పింది. క్రికెట్‌కు పుట్టినిల్లు అయిన ఇంగ్లాండ్ జట్టు ఈ అరుదైన ఘనత సాధించింది. 147 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో ఏ జట్టుకు సాధ్యంకాని ఓ రికార్డును అందుకుంది. వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఇంగ్లాండ్ ఈ ఘనత అందుకుంది. ఇంగ్లాండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. ఇంగ్లాండ్‌కు ఇది 1082 టెస్టు. ఇక ఇంగ్లాండ్ తరువాత ఆస్ట్రేలియా అత్యధిక పరుగులు చేసింది. 4,28,868 పరుగులతో రెండో స్థానంలో ఉంది. ఇక భారత్ విషయానికి వస్తే.. 2,78,751 పరుగులతో ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. అలాగే టెస్టుల్లో అత్యధిక సెంచరీలు సాధించిన రికార్డు ఇంగ్లాండ్ పేరిటే ఉంది. ఇంగ్లాండ్ బ్యాటర్లు ఇప్పటి వరకు 929 సెంచరీలు నమోదు చేశారు. ఆ తరువాత ఆస్ట్రేలియా అత్యధికంగా 592 సెంచరీలతో రెండో స్థానంలో ఉంది. ఇక భారత బ్యాటర్లు 552 శతకాలు బాదారు. కాగా మ్యాచ్ విషయానికి వస్తే ఇంగ్లాండ్ మొదట బ్యాటింగ్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 280 పరుగులు చేసింది. అనంతరం కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో 125 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇంగ్లాండ్ కు 155 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఆ తరువాత రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లాండ్ రెండో రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్ల నష్టానికి 378 పరుగులు చేసింది. జోరూట్ (73), బెన్‌స్టోక్స్ (35) లు క్రీజులో ఉన్నారు. బెన్ డకెట్ (92), జాకబ్ బెథెల్ (96) తృటిలో సెంచరీలను చేజార్చుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 533 పరుగుల ఆధిక్యంలో ఉంది.

## జాతీయ సబ్ జూనియర్ మహిళల హాకీలో ఛాంపియన్‌గా జార్ఖండ్



**న్యూఢిల్లీ:** జాతీయ సబ్ జనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌లో జార్ఖండ్ టైటిల్‌ను సాధించింది. గత ఏడాది రన్నరప్ ట్రోఫీతో సరిపెట్టు కున్న జార్ఖండ్ జట్టు ఈసారి మాత్రం విన్నర్స్ ట్రోఫీని సొంతం చేసుకుని రికార్డు సృష్టించింది. హోరాహోరీగా సాగిన తుది సమరంలో పుష్పా డాంగ్ సారథ్యంలోని జార్ఖండ్‌జట్టు 1-0 గోల్ తేడాతో కృష్ణ శర్మ నేతృత్వం లోని మధ్యప్రదేశ్ జట్టును ఓడించింది. ఆట 15వ నిమిషంలో ఎడమ వైపునుంచి జమునాకుమారి బంతితో దూసుకెళ్లి హెమ్రోమ్ లియోనికిపాస్ అందించింది. హెమ్రోమ్‌ఎలాంటి తప్పిదం చేయకుండా బంతిని లక్ష్యానికి చేర్చింది. దాంతో జార్ఖం డ్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్ జట్టు స్కోరును సమం చేసేందుకు విఫలయత్నం చేసింది. అయితే జార్ఖండ్ డిఫెన్స్ అత్యంత పటిష్టంగా ఉండటంతో చివరకు మధ్యప్రదేశ్‌కు ఓటమి తప్పలేదు. కాగా గత ఏడాది ఫైనల్లో హరియాణా చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన జార్ఖండ్ ఈ సారి మాత్రం టోర్నీ మొత్తం పకడ్బందీ ఆట తీరుతో అదరగొట్టింది. టోర్నీ మొత్తంలో ఒక్క మ్యాచ్‌లోనూ ఓడని జార్ఖండ్ ప్రత్యర్థి జట్లకు ఒకే ఒక్క గోల్ సమర్పించుకోవడం విశేషం. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో మిజోరం జట్టు 4-3 గోల్స్ తేడాతో ఒడిశా జట్టుపై గెలిచింది.

## ప్రొకబడ్డీలో తమిళ్ తలైవాన్ 6వ విజయం

### చిత్తుగా ఓడిన గుజరాత్ జెయింట్స్



**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పీకేఎల్) 11వ సీజన్లో తమిళ్ తలైవాస్ జట్టు ఆరో విజయం నమోదు చేసింది. ఈ పోరులో సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన తలైవాస్ 40-27 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్పై విజయం సాధించింది. తలైవాస్ తరఫున మోయిన్ షఫాఘి 13 పాయింట్లతో సత్తా చాటగా, సౌరభ్, హిమాన్షు చెరో 7 పాయింట్లు సాధించారు. గుజరాత్ జెయింట్స్ తరఫున హిమాన్షు 11 పాయింట్లతో పోరాడినా ఫలితం లేకపోయింది. తాజా సీజన్లో 16 మ్యాచ్ ఆడిన తమిళ్ తలైవాస్ 6 విజయాలు, 9 పరాజయాలు, ఒక టైతో 38 పాయింట్లు సంపాదించింది. ప్రస్తుతం తలైవాస్ తొమ్మిదోస్థానంలో ఉంది. మరోవైపు గుజరాత్ 16 మ్యాచ్లో పదో పరాజయం మూటగట్టుకుంది. తదుపరి జరిగిన రెండో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 42-36 తేడాతో పట్నా పైరేట్స్‌ను చిత్తు చేసింది. హరియాణా జట్టు తరఫున శివమ్ 11 పాయింట్లు, మొహమ్మద్ రెజా 9 పాయింట్లు సాధించగా, సంజయ్ ధుల్, వినయ్ చెరో 5 పాయింట్లు ఖాతాలో వేసుకున్నారు. ఇక పట్నా తరఫున దేవాంక్ 13 పాయింట్లతో పోరాడాడు. ఓవరాల్గా ఇరు జట్లు రెయిడింగ్లో చెరో 19 పాయింట్లు సాధించగా, డిఫెన్స్‌లో సత్తా చాటిన స్టీలర్స్ విజయాన్ని ఖరారు చేసుకుంది. ఈ సీజన్లో 17 మ్యాచ్‌లు ఆడిన స్టీలర్స్ 13 విజయాలు, 4 పరాజయాలతో 67 పాయింట్లు సాధించింది. తమ అగ్రస్థానాన్ని పటిష్టం చేసుకుంది. పట్నా పైరేట్స్ 53 పాయింట్లతో మూడోస్థానంలో ఉంది.

# వాణిజ్యం

## బంగారంపై కేంద్ర బ్యాంకుల మోజు

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఈ యేడాదిలోనే సెంట్రల్ బ్యాంకులు 694 టన్నుల బంగారాన్ని కొన్నాయని డబ్ల్యూజీసీ నివేదిక చెబుతోంది. అందులో మన ఆర్బీఐ ఒక్కటే 77టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. ఆ తర్వాత టర్కీ 72 టన్నులు, పోలెండ్ 69 టన్నుల బంగారం కొన్నాయి. 2024లో అత్యధికంగా బంగారం కొనుగోలుచేసిన ప్రపంచ దేశాల కేంద్ర బ్యాంకుల్లో నేషనల్ బ్యాంక్ ఆఫ్ పోలాండ్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ టర్కీ, పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా టాప్‌లో ఉన్నాయి. గత సెప్టెంబర్ నెల చివరి నాటికి రిజర్వ్‌బ్యాంక్ వద్ద ఉన్న మొత్తం బంగారం నిల్వల్లో 60శాతం అంటే 510.46 టన్నుల బంగారం దేశీయంగా నిల్వ ఉంది. మార్చి నెలతో పోలిస్తే ఈ పరిమాణం ఏకంగా102 టన్నులు పెరిగింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద ఉన్న నిల్వలను ఇటీవలే మన దేశానికి తరలించింది ఆర్‌బీఐ. దీంతో దేశీయ నిల్వలు భారీగా పెరిగాయి. ఈ ఏడాది మార్చి నెలతో పోలిస్తే రిజర్వ్ బ్యాంక్ వద్ద బంగారం నిల్వలు ఏకంగా 38 శాతం మేర పెరిగాయి. ఇక విదేశాల్లో కూడా భారత్ గోల్డ్ నిల్వల్ని పెంచుతూ వస్తోంది. విదేశాల్లో కూడా ఉంచిన నిల్వలతో కలిపి మొత్తం 854.73 టన్నులుగా ఉన్నట్లు ఆర్బీఐ నివేదికలో వెల్లడించింది. పస్తుతం తులం బంగారం ధర 24 క్యారెట్లకు రూ. 80 వేలు పలుకుతోంది. కేజీ 80 లక్షలరూపాయలు. ఒక టన్ను బంగారం దాదాపు 6కోట్ల80లక్షల కోట్లకు పైనే ఉంటుంది. బంగారం నిల్వల్లో అమెరికాటాప్‌ప్లేస్‌లో ఉంది.అమెరికా తర్వాత జర్మనీ, ఇటలీ ఫ్రాన్స్ ఉండగా, మనదేశం 8వ స్థానంలో ఉంది. అమెరికా దగ్గర 8వేల133టన్నుల గోల్డ్ రిజర్వ్స్ ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా గోల్డ్ ఎక్కువగా ఉన్న దేశాల్లో మనదేశం టాప్10లో ఉంది. ఇది కేవలం ప్రభుత్వం దగ్గరున్న లెక్కల ప్రకారంగా చూస్తే. కానీ మన ఇండియాలో ఉన్నంత బంగారం ప్రపంచ దేశాల్లో ఎక్కడాలేదు. బంగారమంటే అత్యంత క్రేజున్న దేశం మన దేశమే. మనకు పండగొచ్చినా, పెళ్లిళ్ల చేసినా, పార్టీలు జరిగినా అందులో బంగారం తప్పనిసరిగా ఉండాలి.



## భారీగా పెరిగిన బిట్‌కాయిన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** ఇటీవల బిట్ కాయిన్ పెరుగుదల ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులను విస్మయానికి గురి చేసింది. భార తీయ పెట్టుబడిదారులు ఇటీవల కాలంలో బిట్ కాయిన్స్‌లో పెట్టు బడికి ఆసక్తి చూపుతున్నారు. నవంబర్ 5, 2024న బిట్ కాయిన్ ధర 67,800 డాలర్లు అంటే సుమారు రూ.58 లక్షలు ఉంటే డిసెంబర్5 నాటికి బిట్ కాయిన్ ధర 1,02,639 డాలర్లకు సుమారు రూ. 88 లక్షలకు చేరు కుంది. బిట్ కాయిన్ ధర ముని పెన్నడూ లేని విధంగా కేవలం ఒక నెలలో 51 శాతం జంప్ చేయడం ఆశ్చర్యపరిచిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అమెరికా లో రాజకీయ, ఆర్థిక పరిణా మాల నేపథ్యంలో బిట్ కాయిన్ ధర భారీగా పెరి గిందని పేర్కొంటున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఇటీవలి విజయం సాధించడంతో బిట్ కాయిన్స్‌లో పెట్టు బడికి ఇన్వెస్టర్లు ఎగబడ్డారు. ఎన్నికల సమ యంలో ట్రంప్ ప్రో క్రిప్టోగా విస్తృతం ప్రచారం చేయడంతో ట్రంప్‌విజయంతో క్రిప్టోకరెన్సీ మార్కెట్ లో కొత్త విశ్వాసాన్ని రేకెత్తించిందని వివరిస్తున్నారు. ఓ పెట్టుబడిదారుడు నవంబర్ 5న బిట్‌కాయిన్‌లో రూ. 1 లక్ష ఇన్వెస్ట్‌చేసిఉంటే ప్రస్తుతపెరుగుదలతో రూ.1,51,712 చేరుకుంది. అంటే ఒక నెలలో లాభం రూ. 51,712గా ఉంది. అంటే నెలలోనే 51.7శాతం రాబడి వచ్చింది. అలాగే రూ. 10 లక్షల పెట్టుబడిపై రూ. 5,17,120, రూ.50లక్షల పెట్టుబడిపైలాభం రూ.25,85,600. బిట్ కాయిన్ పెరుగుదల అనేది ట్రంప్ ఎన్నికల విజయంతో ఆధారపడిం ఉందని నిపుణులు చెబుతున్నారు. ట్రంప్ ఎన్నికతో బిట్ కాయిన్ అధిక లాభాలను అందించింది. క్రిప్టోకరెన్సీల కోసం అనుకూలమైన రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను ట్రంప్ గతంలో సూచించాడు. అందువల్ల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆయన విజయం క్రిప్టోకరెన్సీ మార్కెట్‌ను పెంచింది.డిజిటల్ ఆస్తులలో సంస్థాగత పెట్టుబడిని ప్రోత్సహిస్తూ ట్రంప్ పరిపాలన వ్యాపార స్నేహ పూర్వకంగా ఉంటుందని భావిస్తున్నారు. క్రిప్టో అనుకూల ప్రభుత్వం కఠినమైన నిబంధనలకు సంబంధించిన ఆందోళనలను తగ్గించి, మార్కెట్ సెంటిమెంట్‌ను పెంచుతుంది.



## ఇన్‌యాక్టివేట్ అకౌంట్లపై బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశాలు

**ముంబై, డిసెంబరు 7:** బ్యాంకుల విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటి కప్పుడు కీలక అప్‌డేట్స్ అందిస్తూనే ఉంటుంది. బ్యాంకుల విషయంలో కొత్త కొత్త నియమ నిబంధనలు తీసుకువస్తుంటుంది. చాలా మంది బ్యాంకు ఖాతాలను సరిగ్గా నిర్వహించకుంటే బ్యాంకులు అలాంటి ఖాతాలను డీయాక్టివేట్ చేస్తుంటుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్బీఐ బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల డీయాక్టివ్ ఖాతాలను మళ్లీ యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. కేవైసీ పూర్తికాకపోవడం వల్ల కొంతమంది ఖాతాదారుల ఖాతాలు, ప్రాథమిక లోపాల కారణంగా కొందరి ఖాతాలు మూతపడ్డాయని ఆర్బీఐ డిసెంబర్ 2న నోటిఫికేషన్ జారీ చేసింది. వీలైనంత త్వరగా వాటన్నింటినీ యాక్టివేట్ చేయాలని ఆర్బీఐ బ్యాంకులకు సూచించింది. విశేషమేమిటంటే.. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలానికి ఇదే చివరి సమావేశం కావడం. ఆ తర్వాత ఫిబ్రవరిలో జరిగే సమావేశంలో కొత్త గవర్నర్ వస్తారు. ప్రస్తుతం ఆర్‌బీఐ రెపో రేటు 6.5శాతంగా ఉంది. మే 2022 నుండి ఫిబ్రవరి 2023 వరకు, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి రిజర్వ్ బ్యాంక్ ఎంపీసీ రెపో రేటును మొత్తం 2.50 శాతం పెంచింది. ఈసారి ఎంపీసీ వడ్డీరేట్ల తగ్గింపు తమకు ఊరట నిస్తుందని సామాన్య ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఖాతాలను ఎలా యాక్టివేట్ చేయాలి. బ్యాంక్ ప్రకారం.. కస్టమర్‌లు ఈ దశలను అనుసరించడం ద్వారా వారి డార్మిటరీ ఖాతాలను తెరవవచ్చు. ముందుగా మీరు బ్యాంకు శాఖకు వెళ్లి మీ సంతకంతో దరఖాస్తును సమర్పించాలి. ఆ తర్వాత గుర్తింపు, చిరునామా స్వీయధృవీకృత రుజువునుసమర్పించండి. ఇలాచేయడం ద్వారా మీ ఖాతా యాక్టివేట్ చేస్తారు. ఆ తర్వాత మీ లావాదేవీలు యధావిధిగా నిర్వహించుకోవచ్చు. మీరు మీ కేవైసీ సంబంధిత పత్రాలను సమర్పించాలి. ఆ తర్వాత మీ ఖాతా యాక్టివేట్ అవుతుంది. దాని కోసం మీరు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ఖాతా యాక్టివేషన్ కోసం ఏ బ్యాంకు కూడా ఛార్జీ విధించదు.





## విదేశీ కరెన్సీ కళకళ

**ముంబై, డిసెంబరు 7:** ఎట్టకేలకు భారత విదేశీ మారక ద్రవ్య నిల్వలు మళ్లీ పెరిగాయి. వరుసగా గత 8 వారాలుగా విదేశీ నిల్వలు తగ్గుతుండగా, నవంబర్ 29తో ముగిసిన వారానికి విదేశీ మారకపు నిల్వలు పెరిగాయి. ఆ వారంలో 1.51 బిలియన్ డాలర్లు (రూ.12,500 లక్షల కోట్లు) పెరిగిన విదేశీ నిల్వలు 658.091 బిలియన్ డాలర్లు (రూ.55.27 లక్షల కోట్లు)కు చేరాయి. ఆ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విదేశీ మారకపు నిల్వలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది. అంతకు ముందు నవంబర్ 22తో ముగిసిన వారం భారత విదేశీ నిల్వలు 1.31 బిలియన్ డాలర్లు తగ్గి 656.582 బిలియన్ డాలర్లుగా ఉంది. సెప్టెంబర్ చివర్లో ఫారెక్స్ 704.885 బిలియన్ డాలర్ల ఆల్ టైమ్ హై స్థాయికి చేరింది. ఆ తర్వాత క్రమంగా విదేశీ మారకపు నిల్వలు తగ్గుతూ వచ్చాయి. నవంబర్ 22తో ముగిసిన వారానికి వరుసగా 8వ వారం కూడా ఫారెక్స్ నిల్వలు క్షీణించాయి. రూపాయి విలువ పతనాన్ని నిరోధించే దిశగా ఆర్బీఐ తీసుకున్న కీలక నిర్ణయాలు ఫలించడంతో ఎట్టకేలకు నవంబర్ 29తో ముగిసిన వారంలో విదేశీ నిల్వలు పెరిగాయి. కాగా నవంబర్ 29తో ముగిసిన వారంలో విదేశీ నిల్వల్లో సింహ భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 2.06 బిలియన్ డాలర్లు పెరిగి568.85 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది భారత విదేశీ మారకపు నిల్వలు పెరిగేందుకు దోహదపడింది. అలాగే పసిడి నిల్వలు 595 మిలియన్ డాలర్లు తగ్గి 66.979 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఆర్బీఐ తెలిపింది.



## ఎంఎస్‌ఎంఇలకు సులభంగా రుణ వితరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 7:** బ్యాంకులు పొందడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎస్ఎంఈలు) అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎంఎస్ఎంఈలకు ప్రత్యామ్నాయ రుణ వితరణ నమూనాలను పరిశీలించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు ప్రకటించింది. ప్రతిపాదిత పారిశ్రామిక పట్టణాల్లో ఎంఎస్ఎంఈలకు స్థలాలు కేటాయిస్తామన్నారు.బ్యాంకు రుణాల విషయంలో ఉన్న ఏంటో చెప్పండి. అధిక తనఖాలు కోరుతున్నాయా? ఎగుమతుల రుణ హామీ కార్పొరేషన్ (ఈసీజీసీ) రుణం, బ్యాంక్‌లు తనఖా కోసం అడుగుతున్నాయా? స్పష్టమైన సమాచారం పంచుకుంటే దాన్ని బ్యాంకుల దృష్టికి తీసుకెళ్లడం, ఇప్పటికీ బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకునేందుకు అధిక శాతం ఆసక్తి చూపిస్తున్నారు. అయినప్పటికీ ప్రత్యామ్నాయ రుణ నమూనాల పట్ల అనుకూలంగా ఉంటాం అని గోయల్ ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో చెప్పారు. ఎంఎస్ఈలు లేకుండా పెద్ద పరిశ్రమలు మనుగడ సాగించలేవని వాణిజ్య మంత్రి గోయల్ పేర్కొన్నారు. కనుక వాటి కంటూ ప్రత్యేకంగా స్థలాలు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో పెంద్రాబిడ్కిన్ పారిశ్రామిక టౌన్‌షిప్‌లో టయోటా రూ.20,000కోట్లు పెట్టుబడులు పెడుతోంది. ఈప్రాజెక్ట్‌ను అనుబంధంగా సుమారు 100 ఎంఎస్ఎంఇల అవసరం ఉంటుంది వివరించారు.




## జపాన్ కంపెనీల హవా

**టోక్యో, డిసెంబరు 7:** కొరియన్, చైనా బ్రాండ్ల దెబ్బకు భారత్‌లో జపాన్‌కంపెనీ ఉత్పత్తుల విక్రయాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇటీవల కాలంలో జపాన్ లో నడుస్తున్నవిధానాలవల్ల తిరిగి ఇండియా వాటి ఉత్పత్తుల అమ్మకాలు పుంజుకుంటున్నట్లు కంపెనీలను భర్తీ చేశాయి. సోనీ, పానాసోనిక్, హిటాచీ వంటి జపాన్‌ఎలక్ట్రానిక్ బ్రాండ్‌లకు భారత్ లో మంచి ఆదరణ ఉంది. గానీ కొరియన్, చైనా బ్రాండ్ల దెబ్బకు వాటి అమ్మకాలు స్థానికంగా తగ్గిపోయాయి. దానితో జపాన్ కంపెనీలు కొత్త విధానాలను అమలు చేస్తూ తిరిగి వాటి ఉత్పత్తుల అమ్మకాలను పునరుద్ధరిస్తున్నాయి. ఎక్కువ మార్జిన్‌లు ఉండే ఉత్పత్తులు, బిగ్‌స్క్రీన్ టీవీలను విక్రయించడం, తక్కువ మార్జిన్‌లు ఉంటే వాటిని నిలిపేయడం వంటి విధానాలను పాటిస్తున్నారు. ప్రధానంగా జపాన్ కంపెనీలు ఇండియాలో టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, ఇతర గృహోపకరణాలను విక్రయిస్తున్నాయి. పానాసోనిక్ కంపెనీ ఉత్పత్తి అమ్మకాలు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి భాగంలో పెరిగాయి. దాదాపు ఆరేళ్లపాటు వృద్ధి, అమ్మకాల విషయంలో తిరోగమన పథంలో ఉన్న కంపెనీ ఉత్పత్తులు ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో 30పైగా పుంజుకున్నాయి.సోనీఇండియా గత ఎనిమిదేళ్లలో ఈసారి అత్యుత్తమ నికరలాభాన్ని నమోదు చేసింది. సోనీబ్రావియా టెలివిజన్ల అమ్మకాల్లో 20కంటేఎక్కువ వృద్ధిని సాధించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో సోనీ అమ్మకాలు రూ.7,663కోట్లుగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14